RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ తల్లి

ఎడిటర్ : బూర్ల వెంకన్న   కరీంనగర్   సంపుటి : 17   సంచిక : 79   ఆదివారం , జూలై 06 , 2025 ,   పేజీలు -20   వెల : 5/-

## ప్రతి రెవెన్యూ గ్రామానికి గ్రామ పరిపాలనా అధికారి

**హైదరాబాద్,జూలై5:** ప్రతి రెవెన్యూ గ్రామానికి గ్రామ పరిపాలనా అధికారి ఉంటారని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. రెవెన్యూ ఉద్యోగ సంఘాలతో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సమావేశమయ్యారు. రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేయడమే లక్ష్యంగా గ్రామ పరిపాలనా అధికారుల నియామకాన్ని చేపట్టినట్లు- పేర్కొన్నారు. వీఆర్‌వో, వీఆర్‌ఏలుగా పని చేసినవారికి జీపీవోలుగా అవకాశం ఇస్తున్నట్లు చెప్పారు. ప్రత్యేక పరీక్ష ద్వారా 3,454 మంది అర్హత సాధించారని వెల్లడించారు. రెవెన్యూ ఉద్యోగ సంఘాల విజ్ఞప్తి మేరకు వీఆర్‌వో, వీఆర్‌ఏలకు మరో అవకాశం ఇవ్వాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు. అర్హత పరీక్ష త్వరలోనే నిర్వహిస్తామని మంత్రి వెల్లడించారు.

## చిన్నారులపై లైంగిక దాడి కేసుల్లో
# కఠిన శిక్షలు

- సామాజిక మాధ్యమాల విషయంలో జాగ్రత్తలు
- లైంగిక వేధింపుల నుంచి పూర్తిస్థాయి రక్షణకు చర్యలు
- పిల్లలు, మహిళల రక్షణకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నాం
- లైంగిక దాడులపై సదస్సులో సిఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్,తెలంగాణ పత్రిక :** చిన్నారులు, మహిళల భద్రతకు తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. భరోసా కేంద్రాల ద్వారా బాధితులకు అండగా ఉంటున్నట్లు చెప్పారు. 'లైంగిక దాడుల బాధిత చిన్నారుల రక్షణ, భద్రత' అంశంపై హైదరాబాద్‌లో నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడారు. చిన్నారులపై లైంగిక హింసను అందరూ ఖండించాలన్నారు. ఇలాంటి కేసుల్లో నిందితులను కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు. సామాజిక మాధ్యమాల విషయంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. సదస్సులో సుప్రీంకోర్టు జడ్జి జస్టిస్ సూర్యకాంత్, హైకోర్టు న్యాయమూర్తులు, డీజీపీ జితేందర్, పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. స్టేట్ లెవెల్ స్టేక్ హోల్డర్స్ కన్సల్టేషన్ మీట్-2025 కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. వాయిస్ ఫర్ ది వాయిస్ లెస్ అనే థీమ్ తో.. తమ బాధను చెప్పుకోలేని వారికి రక్షణ కల్పించేందుకు ప్రస్తుత పరిస్థితుల్లో ఇలాంటి రాష్ట్రస్థాయి సమావేశం ఏర్పాటు చేయడం చాలా అవసరం అన్నారు. ఎంతో కీలకమైన అంశంపై సదస్సు నిర్వహిస్తున్న తెలంగాణ పోలీసు, ఇతర నిర్వాహకులను అభినందిస్తున్నా.. ఇలాంటి నేరాలను నియంత్రించడమే కాకుండా బాల బాధితులకు చట్టపరమైన అన్ని రకాల రక్షణ కల్పించాల్సి ఉంది. లైంగిక వేధింపుల నుంచి అన్ని రకాలుగా రక్షణ కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. మా ప్రభుత్వం పిల్లలు, మహిళల రక్షణకు

మిగతా 2లో...

## స్టాంప్ సవరణ చట్టం కోసం
# కసరత్తు



- అసెంబ్లీలో సవరణకు నిర్ణయం
- అధికారులతో సమీక్షలో మంత్రి పొంగులేటి

**హైదరాబాద్,తెలంగాణ పత్రిక :** రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ఇందిరమ్మ ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా సాధారణ ప్రజలకు నష్టం కలిగించకుండా వ్యాపార ఒప్పందాలపై పారదర్శకత ఉండేలా స్టాంప్ విధానాన్ని అమలు చేయాలనుకుంటున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. ఇందుకు అనుగుణంగా తెలంగాణ సవరణ బిల్లు-2025ను తీసుకురావాలని నిర్ణయించినట్లు పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో ఈ బిల్లును తీసుకువచ్చేలా కార్యాచరణ రూపొందిస్తున్నామని వెల్లడించారు. ఈ సవరణ బిల్లుపై శనివారం నాడు డాక్టర్ బి. ఆర్.అంబేద్కర్

మిగతా 2లో...



## మంత్రి సీతక్కకు వచ్చిన మావోల లేఖ
# ఫేక్

**వరంగల్,తెలంగాణ పత్రిక :** మంత్రి సీతక్కకు వార్నింగ్ ఇస్తూ వారం క్రితం మావోయిస్టులు విడుదల చేసిన లేఖ ఫేక్ అని తేలింది. ఇలాంటి లేఖ ఏదీ తాము రాయలేదని ఇప్పుడు మావో అధికార ప్రతినిధి పేరుతో ఓ లేఖ విడుదలయ్యింది. ఆ లేఖ మేం రాయలేదంటూ మరో లేఖ విడుదల చేయడంతో ఫేక లేఖ ఎవరిదన్నది ఇప్పుడు బయటపడాల్సి ఉంది.

మిగతా 2లో...

## భారీ వర్షాలు వరదలతో హిమాచల్
# అతలాకుతలం

- వరదలతో కొట్టుకుపోయిన రోడ్లు, భవనాలు, వంతెనలు
- ఇప్పటికే 72 మంది మృతి చెందారని వెల్లడి
- 700 కోట్లకు పైగానష్టం వాటిల్లిందన్న సిఎం సుఖ్వీందర్



**సిమ్లా,జూలై5:** హిమాచల్ ప్రదేశ్‌లో రుతుపవనాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. వీటి ప్రభావంతో కురుస్తున్న కుండపోత వర్షాలతో హిమాచల్ ప్రాంతంలో జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. నదులు పొంగి ప్రవహిస్తున్నాయి. కొండచరియలు విరిగి పడుతున్నారు. ఇప్పటి వరకూ 72 మంది మృతి చెందారు. 40 మంది గల్లంతయ్యారు. ఎడతెరిపి లేకుండా భారీగా కురుస్తున్న వర్షాల కారణంగా 500కి పైగా రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. రాష్ట్రంలో వరద సహాయక చర్యలు ముమ్మరం కొనసాగుతున్నాయి. 7 వరకు భారీ వర్షాలు కొనసాగుతాయని అంచనా నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉన్నారు. ఈ ఏడాది భారీ వర్షాలతో హిమాచల్ ప్రదేశ్ అతలాకుతలమవుతోంది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో రాష్ట్రవ్యాప్తంగా ఆకస్మిక వరదలు, భారీగా కొండచరియలు విరిగిపడ్డాయి. జూన్ 20న రుతుపవనాలు ప్రారంభమైనప్పటి నుండి కనీసం 72 మంది ప్రాణాలు కోల్పోయారని, 40 మంది గల్లంతయ్యారని, 100 మందికి పైగా గాయపడ్డారని ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సుఖు నివేదించారు. రాష్ట్రంలో 14 ప్రాంతాల్లో భారీ వర్షాలు సంభవించాయని, మౌలిక సదుపాయాలను తీవ్రంగా దెబ్బతీశాయని ముఖ్యమంత్రి సుఖు చెప్పారు. రాష్ట్ర అత్యవసర ఆపరేషన్ సెంటర్ ప్రాథమిక అంచనాల ప్రకారం, భారీ వర్షాల వల్ల కలిగిన నష్టం రూ.541 కోట్లుగా అంచనా వేయగా, వాస్తవ నష్టాలు రూ.700 కోట్లకు దగ్గరగా

మిగతా 2లో...

## అసెంబ్లీలోనే
# చర్చిద్దాం రండి

- ఏ అంశమైనా చర్చకు మేం సిద్ధం
- బనకచర్ల కావచ్చు..మరేదైనా కావచ్చు
- ప్రెస్‌క్లబ్ కాదు..అసెంబ్లీలో సరైన వేదిక
- కెటిఆర్ వ్యాఖ్యలపై మంత్రి పొన్నం స్పందన



**హైదరాబాద్,తెలంగాణ పత్రిక :** ఏ అంశమైనా చర్చకు అసెంబ్లీ దేవాలయం లాంటిదని, అక్కడే అన్ని విషయాలు చర్చించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ సవాల్ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. బనకచర్ల , రాష్ట్రంలో అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాలకు సంబంధించి ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్ శాసనసభ స్పీకర్‌కి లేఖ రాస్తే అసెంబ్లీలో చర్చకు సిద్ధమని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. విదేశాలకు వెళ్లడంతో ఈ విషయం కేటీఆర్‌కి తెలియకపోవచ్చని ఎద్దేవా చేశారు. తెలంగాణ ప్రజలకు వాస్తవాలు తెలియాలంటే దేవాలయం

మిగతా 2లో...

## భర్తలను పాట్టన పెట్టుకుంటున్న
# భార్యలు

- పరాయి మగాడి మోజులు హత్యలు
- బాచుపపల్లిలో మరో ఘటన వెలుగులోకి

**హైదరాబాద్,తెలంగాణ పత్రిక :** ఈ మధ్య ప్రియుడి కోసం భార్యలు కట్టుకున్న భర్తలను క్రూరంగా హతమారుస్తున్న ఘటనలు వెలుగు చూస్తేనే ఉన్నాయి. తాజాగా అలాంటి ఓ ఘటన నారాయణపేట జిల్లా పరిధిలో చోటు- చేసుకుంది. ప్రియుడితో మాట్లాడొద్దని చెప్పినందుకు కట్టుకున్న భర్తని దారుణంగా హత్య చేసింది ఓ భార్య. భర్తను హత్య చేసి ఆత్మహత్యగా క్రియేట్ చేసింది. తాగిన మత్తులో ఉన్న భర్త ఛాతిపై కూర్చొని గొంతు నులిమి కిరాతకంగా

మిగతా 2లో...

## వ్యవసాయంపై ఎక్కడ
# చర్చ పెట్టినా సిద్ధమే



- సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఈనెల 8న సిద్ధంగా ఉంటా
- ఎవరు రైతులకు మేలు చేశారో...చేయలేదో తేలుస్తాం
- ఈ చ్చకు కేసీఆర్ అవసరం లేదు...నేను చాలు
- మీడియా సమావేశంలో రేవంత్‌కు కెటిఆర్ ప్రతిసవాల్

**హైదరాబాద్,తెలంగాణ పత్రిక :** వ్యవసాయంపై ఎక్కడ చర్చ పెట్టినా రావడానికి సిద్ధమని బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పార్టీ నేతలతో కలిసి ఆయన మాట్లాడారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఈనెల 8న సిద్ధంగా ఉంటానని, సీఎం రేవంత్‌రెడ్డి చర్చకు రావాలన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పాలనపై కేటీఆర్ ధ్వజమెత్తారు. రైతుల బాగుపై కాంగ్రెస్ పార్టీ నేతల మాటలు.. దయ్యాలు వేదాలు వల్లించినట్టుగా ఉందని ఎద్దేవా చేశారు. ఇందిరమ్మ రాజ్యం అంటే ఎరువులు, విత్తనాల కోసం రైతులు క్యూలైన్లలో చెప్పులు పెట్టడమేనా అని ప్రశ్నించారు. కొత్త రాష్ట్రాన్ని కేంద్రం ఇబ్బందులు పెట్టినా కేసీఆర్ నిలబడ్డారని గుర్తు చేశారు. తెలంగాణను కోటి ఎకరాల మాగాణిగా మార్చిన ఘనత కేసీఆర్‌దేనని అన్నారు. నీటికి పల్లం ఎలా తెలుసో తెలంగాణకు నీరు ఎవరు తీసుకు వచ్చారో అందరికి తెలుసు.. తెలంగాణ లో ఏ రైతును, ఎద్దును అడిగినా వ్యవసాయం పండుగ ఎవరు చేశారో చెప్తారు.. సీఎం నిన్న రంకెలు వేశాడు.

మిగతా 2లో...

## అధ్యక్ష బాధ్యతలు స్వీకరించిన
# రామచంద్రరావు

- గజమాలతో సత్కరించిన బిజెపి అగ్రనేతలు
- బిజెపి విధానాలు నచ్చని వారు పార్టీని వీడినా నష్టం లేదు
- మీడియా సమావేశంలో కొత్త అధ్యక్షుడి స్పష్టీకరణ



**హైదరాబాద్,తెలంగాణ పత్రిక :** భాజపా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్.రామ చందర్‌రావు శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కాషాయ నేతలు ఆయన్ను గజమాలతో సత్కరించారు. హైదరాబాద్ నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలను రామచందర్ రావుకు కిషన్ రెడ్డి అప్పగించారు. ఈ సందర్భంగా కొత్త అధ్యక్షుడికి బీజేపీ శ్రేణులు అభినందనలు తెలిపారు. బాధ్యతల స్వీకరణ అనంతరం రామచందర్ రావు మీడియాతో మాట్లాడుతూ.. సామాన్య కార్యకర్త స్థాయి నుంచి అధ్యక్షుడి వరకు రావడం బీజేపీలోనే సాధ్యమని.. ఇందుకు తన ఎన్నికే నిదర్శనమన్నారు. రాష్ట్రంలో బీజేపీ బలోపేతానికి స్పష్టమైన కార్యాచరణతో ముందుకెళ్తామని చెప్పారు. రాష్ట్రంలో బీజేపీకి ఒక అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరుతామన్నారు. మోసపూరిత హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. కాంగ్రెస్ చేసిన రైతు

మిగతా 2లో...



## డెడ్ అయిన పార్టీ డెడ్‌లైన్లు పెట్టడమేంటి?

- కెటిఆర్ వ్యాఖ్యలపై మండిపడ్డ సీతక్క

**హైదరాబాద్,తెలంగాణ పత్రిక :** కేటీఆర్ గుర్తింపు సమస్యతో బాధపడుతున్నాడని, ఏం మాట్లాడుతున్నారో ఆయనకే అర్థం కావడం లేదని మంత్రి సీతక్క వ్యాఖ్యానించారు. అసెంబ్లీ లో చర్చిద్దాం రా అంటే...ప్రెస్ క్లబ్ కు రమ్మనడం ఏంటని మంత్రి సీతక్క సెటైర్ వేశారు. మంత్రి సీతక్క ప్రజా భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి విసిరిన సవాల్‌కు కేటీ-ఆర్ స్పందించిన తీరుపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి విసిరిన సవాల్ కు కేటీ-ఆర్ కు అర్థం కానట్లు- ఉందని, విదేశాలలో ఉన్న

మిగతా 2లో...



## ఆస్పత్రి నుంచి కెసిఆర్ డిశ్చార్జ్

మాజీ ముఖ్యమంత్రి, భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్ సోమాజిగూడ యశోద ఆసుపత్రి నుంచి డిశ్చార్జి అయ్యారు.

వివరాలు 2లో

## కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం

- అద్దె బస్సులు అందించిన మహిళా సంఘాలకు చెక్కులు
- ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో భట్టి

వివరాలు 2లో



అవకాశం ఉన్న ప్రతిచోట మహిళలకు ఆర్థిక భరోసా కల్పిస్తామని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. తమ ప్రభుత్వం మహిళా సంఘాలకు అండగా ఉంటుందని చెప్పారు.

## ఎన్‌డిఎకు జాతి ప్రయోజనాలే ముఖ్యం

- ఏదేశంతో అయినా ఒప్పందాల్లో ఇదే ప్రధానం
- కాంగ్రెస్ విమర్శలను తిప్పికొట్టిన కేంద్రమంత్రి పీయూష్




వివరాలు 2లో

RNI No. APTEL/2008/23088
తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్
Epaper.Telanganapatrika.in



(మొదటి పేజీ తరువాయి)

## చిన్నారులపై లైంగిక దాడి కేసుల్లో కఠిన శిక్షలు

అత్యంత ప్రాధాన్యత ఇస్తుంది. బాలికల సంరక్షణ కోసం తెలంగాణ భరోసా ప్రాజెక్టును తీసుకొచ్చిందన్నారు. అనుసంధానంగా 29 కేంద్రాలు పనిచేస్తున్నాయి. ఈ కేంద్రాల ద్వారా పోలీసు సహాయమే కాకుండా న్యాయ పరమైన సహాయం, వైద్య సహాయం, కౌన్సెలింగ్ వంటి సేవలను అందిస్తున్నాయి. హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న భరోసా కేంద్రం ద్వారా చైల్డ్ ఫ్రెండ్లీ కోర్టులను ప్రారంభించిన మొదటి రాష్ట్రంగా తెలంగాణ నిలిచింది. కేసులను వేగవంతంగా పరిష్కరించడమే కాకుండా పిల్లలకు సంపూర్ణ రక్షణ, వారిలో విశ్వాసం, అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవడం ఈ కేంద్రాల లక్ష్యం అని వివరించారు. పోక్సో చట్టం, జ్యువెనైల్ చట్టాలు మన ప్రగతిశీల సాధనాలుగా పనిచేస్తున్నాయి. అయితే ఆచరణలో కొన్ని సమస్యలు ఎదురవుతున్నాయి. ఆ చట్టాలు బాధితులకు ఎలాంటి హాని కలిగించకుండా, వారి భవిష్యత్తుకు రక్షణగా సంపూర్ణ సహాయకారిగా ఉండాలి. సోషల్ మీడియా ద్వారా పిల్లలపై జరిగే దురాగతాలు, దుర్వినియోగం చేస్తున్న వారి పట్ల ఎలాంటి కరుణ చూపకుండా దోషుల విషయంలో కఠినంగా వ్యవహరించాలి. ఇందుకు అవసరమైన చర్యలు తీసుకోవడానికి తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉంది. న్యాయం కేవలం కోర్టుల్లోనే కాకుండా ప్రతి దశలోనూ రక్షణ ఉండాలి. పోలీస్ స్టేషన్, బాలల సంక్షేమ కేంద్రాలతో అన్ని ప్రక్రియల ద్వారా పిల్లలకు న్యాయం దక్కాలి. రక్షణ కల్పించాలని సిఎం అన్నారు. గౌరవ న్యాయమూర్తులు, పోలీసు అధికారులు బాలల సంక్షేమ కమిటీ-లు, ఇతర అభివృద్ధి భాగస్వామ్య సభ్యులందరికీ... విజ్ఞప్తి చేస్తున్నాను. ఇలాంటి విషయాల్లో అందరం కలిసికట్టు-గా ముందుకు సాగుదాం. న్యాయమంటే కేవలం శిక్షలు విధించడం వరకే కాదు. బాధితుల జీవితానికి భరోసా కల్పించాలి. వారికి అవసరమైన రక్షణ, సమాజంలో తగిన గౌరవం కల్పించేలా చర్యలు తీసుకుని వారి బాల్యాన్ని తిరిగి పొందేలా చర్యలు ఉండాలని అన్నారు.

## స్టాంప్ సవరణ చట్టం కోసం కసరత్తు

సచివాలయంలో ముఖ్యమంత్రి కార్యాలయ ముఖ్య కార్యదర్శి వి.శేషాద్రి, రెవెన్యూ శాఖ కార్యదర్శి డి. ఎస్.లోకేష్ కుమార్, న్యాయ వ్యవహారాల కార్యదర్శి రెండ్ల తిరుపతి, స్టాంప్స్, రిజిస్ట్రేషన్ ప్రత్యేక కార్యదర్శి రాజీవ్ గాంధీ హనుమంతు, ముఖ్యమంత్రి కార్యాలయ ఓఎస్డి వేముల శ్రీనివాస్ తదితరులతో సమావేశం నిర్వహించారు. భారతీయ స్టాంపు చట్టం 1899 ప్రకారం, తెలంగాణ పరిధిలో నాలుగు సెక్షన్లను మరియు 26 ఆర్టికల్స్ ను సవరించుట కొరకు 2021 సంవత్సరంలో శాసనసభలో సవరణ బిల్లును ఆమోదించి కేంద్రప్రభుత్వం ఆమోదం కొరకు పంపడం జరిగిందని అయితే ఈ బిల్లుపై కేంద్రం వ్యక్తం చేసిన అభ్యంతరాలకు సమాధానం ఇచ్చినప్పటికీ 2023 జనవరిలో భారత ప్రభుత్వం ఈ సవరణ బిల్లును రాష్ట్ర ప్రభుత్వానికి తిరిగి పంపించడం జరిగిందని ఈ సందర్భంగా అధికారులు మంత్రి దృష్టికి తీసుకవచ్చారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 2021లో ప్రవేశపెట్టిన సవరణ బిల్లును ఉపసంహరించుకొని ప్రస్తుత కాలానికి అనుగుణంగా 2025 సవరణ బిల్లును తీసుకురావాలని నిర్ణయించినట్లు- వెల్లడించారు. సామాన్య ప్రజలను దృష్టిలో పెట్టుకుని, నిబంధనలు కట్టుదిట్టమైన రూపంలోకి తీసుకురావడం కొత్త ఒప్పందాలకు చట్టబద్దత కల్పించడం లక్ష్యంగా బిల్లును రూపొందించాలని అలాగే పాత చట్టంలో లేనివాటిని కొత్త చట్టం పరిధిలోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. వచ్చే శాసనసభ సమావేశాల్లో ఈ సవరణ బిల్లును ప్రవేశపెట్టాలని సూచించారు. సామాన్య మధ్యతరగతి ప్రజానీకంపై ఎలాంటి భారం పడకుండా ప్రస్తుత మార్కెట్ విలువలకు అనుగుణంగా భూముల ధరలను సవరించాలని ఇందుకు అవసరమైన ప్రతిపాదనలను సిద్దం చేయాలని అధికారులకు సూచించారు. ఎలాంటి విమర్శలకు తావులేకుండా శాస్త్రీయ పద్దతిలో భూముల ధరల సవరణ జరగాలన్నారు. ఏఏ ప్రాంతాల్లో ఎక్కువ వ్యత్యాసం ఉంది అక్కడ హేతబద్దంగా ఎంత శాతం పెంచేందుకు అవకాశం ఉంది తదితర అంశాలపై లోతైన అధ్యయనం చేయాలని సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం మహిళాభ్యదయం కోసం ఎన్నో చర్యలు చేపడుతోందని దీనిలో భాగంగా మహిళలకు స్టాంప్ డ్యూటీ- తగ్గించాలన్న ఆలోచన చేస్తున్నామని అలాగే కొత్త, పాత అపార్ట్‌మెంట్ లకు స్టాంప్ డ్యూటీ- ఒకే విధంగా ఉందని పాత అపార్ట్ మెంట్‌లకు రిజిస్ట్రేషన్ తేదీలను పరిగణనలోకి తీసుకొని స్టాంప్ డ్యూటీ- తగ్గించాలన్న ఆలోచన చేస్తున్నామని ఈ రెండు అంశాలపై గౌరవ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో చర్చించి విధివిధానాలపై తుది నిర్ణయం తీసుకుంటామన్నారు.

## మంత్రి సీతక్కకు వచ్చిన మావోల లేఖ ఫేక్

మంత్రి సీతక్కను హెచ్చరిస్తూ మావోయిస్టులు రిలీజ్ చేసిన లేఖపై మావోయిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి జగన్ క్లారిటీ- ఇచ్చారు. ఈ మేరకు ఒక అధికారిక పత్రికా ప్రకటన విడుదల చేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) తెలంగాణ రాష్ట్ర కమిటీ- పేరుతో 26.06.2025న మంత్రి సీతక్కపై వచ్చిన తాము రాయలేదని.. మా పార్టీకీ, ఆ లేఖకు ఎలాంటి సంబంధం లేదని తాజా లేఖలో స్పష్టం చేశారు. అలాగే మావోయిస్టు రాష్ట్ర కార్యదర్శి బడే చొక్కారావ్ అలియాస్ లొంగుబాటులో వాస్తవం లేదని తెలిపారు.

## భారీ వర్షాలు వరదలతో హిమాచల్ అతలాకుతలం

ఉండవచ్చని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. నష్టానికి సంబంధించి ఇంకా నివేదికలు వస్తున్నాయి. అనేక భవనాలు, రోడ్లు, వంతెనలు కొట్టుకుపోయాయి. కాంగ్రా, సిర్మౌర్, మండి జిల్లాల్లో ఆదివారం అతి భారీ నుండి అతి భారీ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని స్థానిక వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఇక ఇవాళ, సోమ, మంగళవారాల్లో ఉనా, బిలాస్‌పూర్, హమీర్‌పూర్, చంబా, సోలన్, సిమ్లా, కులు జిల్లాలకు కూడా ఆరంజ్ అలర్ట్స్ జారీ చేశారు. ఆరంజ్ అలర్ట్ తీవ్రమైన వాతావరణ ముప్పును సూచిస్తుంది. జిల్లాల వారీగా మృతుల సంఖ్య వివరాలు చూస్తే, మండిలో డజనుకు పైగా చనిపోగా, 40 మంది తప్పిపోయినట్లు- సమాచారం. కాంగ్రా జిల్లాలో 13 మంది మరణించారు. చంబా జిల్లాలో 6 గురు, సిమ్లా జిల్లాలో 5 మంది, బిలాస్‌పూర్, హమీర్‌పూర్, కిన్నౌర్, కులు, లాహౌల్ స్పితి, సిర్మౌర్, సోలన్, ఉనాలో కూడా మరణాలు సంభవించాయి.

## అసెంబ్లీలోనే చర్చిద్దాం రండి

లాంటి అసెంబ్లీలో చర్చ జరగాలని అన్నారు. ఎక్కడో ప్రెస్‌క్లబ్‌లో ఇలాంటి చర్చలు సహేతుకం కాదన్నారు. అసెంబ్లీలో చర్చకు సిద్ధమని సవాల్ చేయాల్సిన కేటీఆర్ ప్రెస్ క్లబ్‌లో చర్చ చేద్దాం అంటున్నారని ఎద్దేవా చేశారు. ప్రెస్ క్లబ్‌లో చర్చ చేయడం సరైన విధానం కాదు. తెలంగాణ ప్రజానీకానికి తెలియాలంటే అసెంబ్లీలోనే చర్చ జరగాలి. చర్చకు మేము సిద్ధమని స్పష్టం చేశారు. కేటీఆర్‌కు సవాల్ విసురుతున్నా.. చర్చ బషీర్ బాగ్‌లో కాదు శాసన సభలో చేద్దాం. ప్రత్యేక అసెంబ్లీ సమావేశం ఏర్పాటు చేయండని కేసీఆర్‌తో లేఖ రాయించండని సూచించారు. బనకచర్లకు పునాది వేసింది బీఆర్ఎస్.. బేసిన్లు, భేషజాలు లేవని ఏపీకి నీటిని కట్టబెట్టింది ఆ పార్టీనేనని ఆరోపించారు. గతంలో ఏపీ మాజీ సీఎం జగన్‌తో నీటి ఒప్పందాలు చేసుకుంది ఎవరని ప్రశ్నించారు. పోతిరెడ్డిపాడు, బనకచర్లపై అప్పుడు మౌనంగా ఉన్నది ఎవరని నిలదీశారు. తెలంగాణకు అన్యాయం చేసింది ముమ్మాటికీ బీఆర్ఎస్ పార్టీనేనని విమర్శించారు. ఇవన్నీ మరచి సవాళ్లు చేస్తే ప్రజలు నమ్మరని అన్నారు. అలాగే కేసీఆర్ను అసెంబ్లీకి వచ్చి చర్చలో పాల్గొనమని చెప్పండన్నారు. మేము చర్చకు భయపడే వాళ్లం కాదన్నారు. అసెంబ్లీకి రాకుండా బయట సవాళ్లు చేయడం ఏంటని ఫైర్ అయ్యారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిచి చూపిస్తామని కేటీఆర్ వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు.

## అధ్యక్ష బాధ్యతలు స్వీకరించిన రామచంద్రరావు

రుణమాఫీ పూర్తి స్థాయిలో జరగలేదని ఆరోపించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేదని తెలిసి ఇష్టమొచ్చినట్లు హామీలు ఎందుకు ఇచ్చారని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతులు ఉసురు తగులుతుందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల కోసమే రైతు భరోసా ఇచ్చారని ఆరోపించారు. రాష్ట్రంలో యూరియా కొరతపై దుష్ప్రచారం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. ఈ అంశంలో రాష్ట్ర ప్రభుత్వం రైతులను తప్పుదోవ పట్టిస్తుందని మండిపడ్డారు. కేంద్రం ఇచ్చిన యూరియాను రాష్ట్ర పాలకులు తినేశారా అని ఆరోపించారు. మోడీ, బీజేపీని తిట్టడమే కాంగ్రెస్ సామాజిన న్యాయ సభ ఉద్దేశమా అని ప్రశ్నించారు. కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, ఎంపీ డీకే అరుణ, పలువురు సీనియర్ నేతలు పాల్గొన్నారు. అంతకుముందు తన నివాసం నుంచి ర్యాలీగా వచ్చిన రామచందర్‌రావు ఉస్మానియా వర్సిటీలోని సరస్వతీ దేవాలయంలో, చార్మినార్ భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ బీజేపీ విధానాలు నచ్చనివారు పార్టీని వీడినా నష్టం లేదంటూ వ్యాఖ్యానించారు.

## డెడ్ అయిన పార్టీ డెడ్‌లైన్లు

కేటీఆర్ తెలంగాణకు వచ్చినట్లు- చెప్పేందుకే ప్రెస్ మీట్ పెట్టినట్టుగా ఉందన్నారు. ప్రజలు ఎమ్మెల్యేలుగా ఎన్నుకున్నది ప్రెస్‌క్లబ్ లో చర్చించడానికి కాదని, అసెంబ్లీలో చర్చించ మంటే.. ప్రెస్ క్లబ్ కు రావాలని కోరడం ఏంటని ఆమె అన్నారు. 72 గంటల డె÷-లడైన్ అంటూ అర్థం పర్థం లేని మాటలు మాట్లాడుతున్నాడని, డెడ్ అయిన పార్టీ డెడ్ లైన్ పెట్టడం విడ్డూరంగా ఉందని, నీ సొంత చెల్లే ..నిన్ను నాయకునిగా గుర్తించడం లేదని, ప్రతిపక్ష నాయకుడు అసెంబ్లీ కి రాడా... సమస్యల పై చర్చిందాం రా అంటే భయమెందుకు అని ఆమె ప్రశ్నించారు.

## భర్తలను పొట్టన పెట్టుకుంటున్న భార్యలు

చంపింది. కర్ణాటక సరిహద్దులోని నారాయణపేట జిల్లా(మండలం) కోటకొండ గ్రామానికి చెందిన అంజిల(32)కు ధన్వాడ మండలం రాంకిష్టయ్య పల్లి గ్రామానికి చెందిన
రాధతో పదేళ్ల కిందట వివాహం జరిగింది. వీరికి ఇద్దరు పిల్లలు. బతుకుదెరువు నిమిత్తం హైదరాబాద్‌లోని బాచుపల్లికి వచ్చారు. ఇక్కడే కూలీ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఇంతలో రాధ ధన్వాడకు చెందిన ఓ యువకుడితో వివాహేతర బంధం పెట్టుకుంది. ఈ విషయం కాస్త అంజిలప్పకు తెలిసింది. దీంతో ఆ యువకుడితో మాట్లాడొద్దని అంజిలప్ప రాధను మందలించాడు. దీంతో భర్తను అడ్డుతొలగించుకోవాలని భార్య ప్లాన్ వేసింది. గత నెల 23న తాగిన మత్తులో ఉన్న భర్త అంజిలప్ప పడుకుని ఉండగా.. గొంతు నులిమి హత్య చేసింది.తన భర్త అకస్మాత్తుగా చనిపోయాడని అందరినీ నమ్మించింది. అంత్యక్రియల కోసం భర్త మృతదేహాన్ని గ్రామానికి తీసుకెళ్లింది. మృతదేహం గొంతుపై ఉన్న గాయాలు గమనించిన కుటుంబీకులు పోలీసులకు సమాచారం అందించారు. కేసు నమోదు చేసిన పోలీసులు మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించారు. పోస్టుమార్టంలో గొంతుపై ఒత్తిడి వేయడం వల్ల అంజిలప్ప మరణించినట్లు- తేలింది. దీంతో భార్యను అనుమానించిన పోలీసులు.. తమదైన రీతిలో విచారించారు. భర్తను తానే చంపినట్లు భార్య రాధ ఒప్పుకుంది. తన ప్రియుడితో మాట్లాడ వద్దని మందలించడం వల్లనే చంపానని చెప్పింది. ఆమెను అరెస్ట్ చేసిన బాచుపల్లి పోలీసులు రిమాండ్ కు తరలించారు.

## ఆస్పత్రి నుంచి కెసిఆర్ డిశ్చార్జ్



**హైదరాబాద్,జూలై5:** మాజీ ముఖ్యమంత్రి, భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్ సోమాజిగూడ యశోద ఆసుపత్రి నుంచి డిశ్చార్జి అయ్యారు. సాధారణ ఆరోగ్య పరీక్షల్లో భాగంగా ఆయన గురువారం ఆసుపత్రిలో చేరారు. బ్లడ్ షుగర్, సోడియం స్థాయిలు మానిటర్ చేయడానికి ఆసుపత్రిలో చేరాల్సిందిగా వైద్యులు సూచించారు. దీంతో ఆయన రెండు రోజులు అక్కడే ఉండి చికిత్స పొందారు. ప్రస్తుతం కేసీఆర్ ఆరోగ్య పరిస్థితి మెరుగుపడటంతో శనివారం ఉదయం ఆసుపత్రి నుంచి డిశ్చార్జి అయి నందినగర్‌లోని నివాసానికి వెళ్లారు.

## వ్యవసాయంపై ఎక్కడ చర్చ పెట్టినా సిద్ధమే

. ఆయన సభ పెట్టాడంటే బూతులతోనే మాట్లాడతాడు.. మా పార్టీ తరుపున మీ సవాలు స్వీకరిస్తున్నాం.. ఎక్కడ చర్చ పెట్టినా వస్తాం.. మీకు కేసీఆర్ అవసరం లేదు.. మేము చాలు.. 72 గంటలు ఇస్తున్నాం.. మీరు ప్రిపేర్ అయి రండి.. సీఎంకు బేసిన్ లు తెలియదు బెండకాయలు తెలియదు.. సమైక్య రాష్ట్రంలో నీళ్లు ఇవ్వలేదు కాబట్టే తెలంగాణ ఉద్యమం పుట్టింది..సీఎం రేవంత్ రెడ్డి హయాంలో నీళ్లు ఆంధ్రకు, నిధులు ఢిల్లీకి, నియామకాలు ఆయన అనునాయులకు వచ్చాయని అంటూ విమర్శలు గుప్పించారు. ఇందిరమ్మ రాజ్యం గొప్పతనం తెలియాలి అంటే బట్టలు విప్పి కొడతాం అన్నారు.. బనకచర్ల ద్వారా మీ గురువు చంద్రబాబు తీసుకెళ్తుంటే మీ తీరు తెలంగాణ సమాజం చూస్తూనే ఉంది. బురద జల్లి తప్పించుకునే అలవాటు సీఎం కి ఉంది.. 8 వ తారీఖు 11 గంటలకు సోమజిగూడా ప్రెస్ క్లబ్ కు మేము వస్తాము.. మీరు రండి మీడియా ముందే చర్చిద్దాం.. కేసీఆర్ ప్రభుత్వం నాట్లు వచ్చినప్పుడు రైతు బంధు ఇచ్చేది... ఓట్లు వచ్చేముందు రైతు భరోసా ఇస్తుంది కాంగ్రెస్.. ఇప్పటి వరకు రైతులకు ఎకరానికి 19 వేలు ఎగ్గొట్టారు. అన్నదాతకు సున్నం పెట్టింది కాంగ్రెస్ ప్రభుత్వం.. మందికి పుట్టిన బిడ్డలు నా బిడ్డలు అనడానికి సిగ్గు లేదా.. మేము ఇచ్చిన ఉద్యోగాలు మీరు ఇచ్చినట్లు- చెప్పుకుంటున్నారు.. అశోక్ నగర్ లో చర్చకు వస్తావా.. ఈ మూడు రోజులు మీకు టైం ఇస్తున్నాం.. అప్పటివరకు మీరు చెప్పకుంటే.. 8వ తేదీన మేము సోమజిగూడా ప్రెస్‌క్లబ్ లో సిద్ధం గా ఉంటాం.. మీలాగా మందబలంతో కాకుండా 10,15 మందితో వస్తాం.. ఈయన ఇచ్చే డబ్బులతో ఢిల్లీ టకీ టకీ అని మోగుతున్నాయి.. కాంగ్రెస్ ఎమ్మెల్యే చెప్పినట్లు- చంద్రబాబు కోవర్ట్ రేవంత్ రెడ్డినే.. ఆ ఎమ్మెల్యే చాలా కరెక్టు గా చెప్పాడు.. అలా చెప్పిన ఎమ్మెల్యేను అభినందిస్తున్నాను అని కేటీఆర్ తెలిపారు.

## కోటింది మహిళలను
# కోటీశ్వరులను చేస్తాం

### అద్దె బస్సులు అందించిన మహిళా సంఘాలకు చెక్కులు
### - ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో భట్టి



**హైదరాబాద్,జూలై5:** అవకాశం ఉన్న ప్రతిచోట మహిళలకు ఆర్థిక భరోసా కల్పిస్తామని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. తమ ప్రభుత్వం మహిళా సంఘాలకు అండగా ఉంటుందని చెప్పారు. ప్రజాభవన్‌లో ఇందిరా మహిళా శక్తి సంబరాలు నిర్వహించారు. ఆర్టీసీకి అద్దె బస్సులు అందించిన మహిళా సంఘాలకు చెక్కులు పంపిణీ చేశారు. తొలి నెల అద్దె కింద రూ.1.49 కోట్లు- ఆయా సంఘాలకు.. మంత్రులు భట్టి విక్రమార్క, పొన్నం ప్రభాకర్, సీతక్క అందించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. మహిళలు వ్యాపారవేత్తలుగా రాణించేందుకు ప్రోత్సహిస్తున్నామన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నట్లు చెప్పారు. ఐదేళ్లలో వారికి రూ.లక్ష కోట్ల రుణాలు ఇవ్వాలనేది లక్ష్యమన్నారు. ఈ నెల 8న అన్ని మండలాల్లో ప్రభుత్వ కార్యక్రమాలపై చర్చించాలి. మహిళలకు ప్రభుత్వం కల్పిస్తున్న లబ్ధి గురించి చర్చించాలి. గ్రామాలు, మండలాల్లో మహిళా సమాఖ్య సమావేశాలు ఏర్పాటు- చేయాలి. ఈనెల 10 నుంచి 16 వరకు అసెంబ్లీ నియోజకవర్గాల్లో సమావేశాలు ఉంటాయి. వడ్డీ లేని రుణాల నగదును చెక్కుల రూపంలో అందిస్తాం. ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సాయంపై ప్రజలకు వివరించాలని భట్టి విక్రమార్క తెలిపారు.

# ఎన్‌డిఎకు జాతి ప్రయోజనాలే ముఖ్యం

### ఏదేశంతో అయినా ఒప్పందాల్లో ఇదే ప్రధానం
### కాంగ్రెస్ విమర్శలను తిప్పికొట్టిన కేందరమంత్రి పీయూష్

**న్యూఢిల్లీ,జూలై5:** ఎన్డీఏ ప్రభుత్వానికి జాతీయ ప్రయోజనాలే మొదటి ప్రాధాన్యత అని కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి పీయూష్ గోయల్ పేర్కొన్నారు. దేశ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని సుంకాల విషయంలో ప్రధాని ఓ నిర్ణయం తీసుకుంటారని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం దేశ ప్రజల గురించి పట్టించుకోక పోవడం వల్ల బలహీనంగా మారిన దేశాన్ని బలమైన, అభివృద్ధి చెందిన దేశంగా మార్చేందుకు ప్రధాని నరేంద్ర మోదీ కృషి చేస్తున్నారన్నని తెలిపారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీపై గోయల్ తీవ్ర విమర్శలు చేశారు. కాంగ్రెస్ హయాంలో ఆ పార్టీ నేతలు జాతీయ ప్రయోజనాలకు వ్యతిరేకమైన ఇతర దేశాలతో ఒప్పందాలు చేసుకున్నారని వ్యాఖ్యానించారు. భారత్‌కు




ప్రపంచంలోని ఏ దేశంతో అయినా పోటీ- పడగలిగే సామర్థం ఉందని తాము విశ్వాసిస్తున్నామన్నారు. ప్రజల ప్రయోజనాలకు అనుగుణంగా ఉంటే మాత్రమే ఏ దేశంతో అయినా వాణిజ్య ఒప్పందాలు చేసుకోవడానికి భారత్ సంసిద్ధతను వ్యక్తం చేస్తుందని గోయల్ అన్నారు. అలా కానీ పక్షంలో ఎట్టిపరిస్థితుల్లోనే ప్రపంచ దేశాలతో వాణిజ్య సంబంధాలను ఏర్పరుచుకోమని స్పష్టం చేశారు. మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత భారత్.. మారిషస్, యునైటె-డ్ అరబ్ ఎమిరేట్స్, ఆస్ట్రేలియా, స్విట్జర్లాండ్, నార్వే, యూకే వంటి దేశాలతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు చేసుకుందని గోయల్ వెల్లడించారు. ప్రస్తుతం ఈయూ దేశాల కూటమి, అమెరికా, ఒమన్, పెరూ, చిలీ సహా ఇతర అభివృద్ధి చెందిన దేశాలతోనూ వాణిజ్య సంబంధాలు కొనసాగిస్తోందని అన్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ భారత్‌పై 26 శాతం సుంకాలు విధిస్తానని ప్రకటించిన విషయం తెలిసిందే. యూఎస్ పరస్పర సుంకాల సస్పెన్షన్ జులై 9న ముగియనున్నందున, ఆ గడువుకు ముందే చర్చలు పూర్తి చేయాలని ఇరుదేశాలు భావిస్తున్నాయి. గడువు ఆధారంగా కీలకమైన వాణిజ్య ఒప్పందాలను ఖరారు చేసుకునేందుకు దేశం ఎప్పుడూ తొందరపడదని అన్నారు. రెండు వర్గాలకు లాభదాయకంగా ఉంటేనే అంగీకరిస్తుందన్నారు. అమెరికాతో కుదుర్చుకోనున్న ఒప్పందంలో భాగంగా భారత్ కొన్ని కీలక రంగాల్లో సుంకాల నుంచి అగ్రరాజ్యాన్ని సడలింపు కోరుతోంది. ఇందులో టెక్స్టైల్స్, రత్నాలు, ఆభరణాలు, దుస్తులు, ఎ÷-లాస్టిక్స్, రసాయనాలు, రొయ్యలు, నూనె గింజలు, ద్రాక్ష, అరటిపండ్లు వంటివి ఉన్నాయి. మరోవైపు అమెరికా కొన్ని పారిశ్రామిక వస్తువులు, ఆటోమొబైల్స్ (ముఖ్యంగా ఎలక్ట్రిక్ర్ వాహనాలు), వైన్స్, పెట్రో కెమికల్ ఉత్పత్తులు, పాడి ఉత్పత్తులు రంగాల్లో సుంకాల సడలింపు కోరుతోంది. అయితే ఈ సడలింపులను ఆమోదిస్తే, మన దేశంలో రైతుల ప్రయోజనాలు దెబ్బతింటాయనే ఆందోళన ఉంది. ఇది రాజకీయంగా సున్నిత అంశమైనందున, వ్యవసాయ ఉత్పత్తులపై సుంకం మినహాయింపులకు భారత్ ససేమిరా అంటోంది. వాణిజ్య చర్చల నిమిత్తం ఇటీవల అమెరికా వెళ్లిన భారత బృందం తిరిగివచ్చింది. దీంతో అమెరికా-భారత్ మధ్య ఈనెల 9లోగా మధ్యంతర వాణిజ్య ఒప్పందం కుదిరే అవకాశం ఉన్నట్లు- తెలుస్తోంది.

# ట్రంప్ సుంకాలకు తలొగ్గుతారు చూడండి

### పీయూష్ గోయల్ వ్యాఖ్యలకు రాహుల్ కౌంటర్

**న్యూఢిల్లీ,జూలై5:** ట్రంప్ సుంకాలకు ప్రధాని మోదీ తలొగ్గుతారని.. తన మాటలు నమ్మకపోతే రాసిపెట్టుకోవాలని విపక్షనేత రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. అమెరికాతో వాణిజ్య ఒప్పందంపై కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ గుండెలు బాదుకోవడం తప్ప చేసేదేమీ ఉండదని రాహుల్ పేర్కొన్నారు. మూడు నెలల క్రితం భారత్‌పై 26 శాతం సుంకాలు విధిస్తున్నట్లు- అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించిన విషయం తెలిసిందే. 90 రోజుల విరామం తర్వాత అది అమల్లోకి రాకుండా ఉండేందుకు వాణిజ్య ఒప్పందం చేసుకోవడానికి భారత్ ప్రయత్నిస్తోంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ అగ్రనేత కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికా పరస్పర సుంకాల సస్పెన్షన్ జులై 9న ముగియనున్నందున, ఆ గడువుకు ముందే చర్చలు పూర్తి చేయాలని ఇరుదేశాలు భావిస్తున్నాయి. ఈ నేపథ్యంలో శుక్రవారం కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి పీయూష్ గోయల్ మాట్లాడుతూ.. అంతర్జాతీయ వాణిజ్య ఒప్పందాల విషయంలో భారత్ పటిష్ఠ విధానాలను కలిగిఉందని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వంపై కాంగ్రెస్ విమర్శలు గుప్పించింది. సమయం దాటిపోతున్నా ప్రధాని మోదీ సుంకాల తగ్గింపునకు అగ్రరాజ్యంతో ఎటువంటి చర్చలు జరపట్లేదని ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆగ్రహం వ్యక్తం చేశారు. మోదీ ఇలాగే నిశ్శబ్దంగా ఉండి చివరికి ట్రంప్ విధించిన సుంకాలకు తలొగ్గడం తప్ప వేరే దారి ఉండదని వ్యాఖ్యానించారు.

## అమర్‌నాథ్ మార్గంలో ప్రమాదం

**శ్రీనగర్,జూలై5:** అమర్‌నాథ్ యాత్రికులు వెళ్తోన్న బస్సులకు ప్రమాదం జరిగింది. వరుసగా ఒకదానినొకటి ఐదు బస్సులు ఢీకొనడంతో 36 మంది యాత్రికులు గాయపడ్డారు. జమ్మూకశ్మీర్లోని రాంబన్ జిల్లా చందర్‌కోట్ వద్ద పహల్గాం బేస్ క్యాంప్‌నకు వెళ్తుండగా ఈ ఘటన చోటు-చేసుకుంది. క్షతగాత్రులను రాంబన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. యాత్రికులు అల్పాహారం చేయడం కోసం చందర్‌కోట్ వద్ద వాహనాలు నిలిపిఉంచారు. అప్పుడే ఒక బస్సు నియంత్రణ కోల్పోయి, ఆగిఉన్న వాటిని ఢీకొట్టింది. దాంతో వాహనాలు ఒకదానికొకటి ఢీకొనడంతో యాత్రికులు గాయపడ్డారు. ప్రమాదం జరిగి నప్పటికీ బాధితుల్లో ఎక్కువమంది యాత్రను కొనసాగించడానికే మొగ్గు చూపుతున్నారని రాంబన్ పోలీసు ఉన్నతాధికారి కుల్బీర్‌సింగ్ వెల్లడించారు. అయితే కొందరికి గాయాల తీవ్రత ఎక్కువగా ఉండటంతో వారు ఆగిపోవాల్సి వచ్చిందని చెప్పారు. ఇక దెబ్బతిన్న బస్సులను మార్చడంతో యాత్ర ప్రారంభమైనట్లు- చెప్పారు.

## మహారాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామం - ఒకేవేదికను పంచుకున్న ఠాక్రే సోదరులు

### దాదాపు 20 ఏళ్ల తరవాత ఒక్కటైన వేళ - ఇక కలిసే సాగుతామని ఇద్దరూ ప్రకటన

**ముంబై,జూలై5):** మహారాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. థాక్రే సోదరులు ఉద్ధవ్ థాక్రే, రాజ్ థాక్రే మళ్లీ కలిశారు. దాదాపు 20 ఏళ్ల తర్వాత ఒకే వేదిక పంచుకున్నారు. ఇకపై ఇద్దరం కలిసే ఉంటామని ఈ సందర్భంగా సోదరులు స్పష్టం చేశారు. దాదాపు 20 ఏళ్ల తర్వాత విడిపోయిన అన్నదమ్ములు ఉద్ధవ్ ఠాక్రే, రాజ్ ఠాక్రే శనివారంనాడు ఒకే వేదకను పంచుకోవడం మహారాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామంగా మారింది. కుటుంబ సమేతంగా ఈ ఇరువురు నేతలు పాల్గొన్నారు. తమను ఒకచోట చేర్చడం ఎవరికీ సాధ్యం కాలేదని, బాల్ ఠాక్రే సైతం చేయలేకపోయిన పనిని మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ రాష్ట్రానికి వ్యతిరేకంగా నిర్ణయం తీసుకోవడం ద్వారా చేశారని రాజ్ ఠాక్రే ఈ సందర్భంగా వ్యాఖ్యానించడం ఆసక్తిగా మారింది. త్రిభాషా విధానం అమలుకు సంబంధించిన ఉత్తర్వులను మహారాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే ఉపసంహరించు కున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఇవాళ ముంబైలో 'వాయిస్ ఆఫ్ మరాఠీ' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శివసేన చీఫ్ ఉద్ధవ్ థాక్రే, మహారాష్ట్ర నవ నిర్మాణ సేన చీఫ్ రాజ్ థాక్రే ఇద్దరూ కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇద్దరూ ఆప్యాయంగా మాట్లాడుకున్నారు. 2005లో విడిపోయిన ఈ ఇద్దరు అన్నదమ్ములు 20 ఏళ్ల తర్వాత ఇప్పుడు మళ్లీ కలుసుకోవడం మహా రాజకీయాల్లో ఆసక్తికరంగా మారింది. అన్నదమ్ముల కలయికపై ఇరు పార్టీల కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.మరోవైపు మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ వల్లే తాము కలిశామని రాజ్ థాక్రే వ్యాఖ్యానించారు. సీఎం రాష్ట్రానికి వ్యతిరేకంగా తీసుకున్న నిర్ణయమే తమని కలిపిందన్నారు. అనుకోకుండానే ఒకే వేదికపై చేర్చారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై థాక్రే సోదరులు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు.

# శవ పెటిక (ఫ్రిజర్ బాక్స్) ఉచితంగా అందజేత దాత బర్ల మధుకర్



**కోటగిరి తెలంగాణ పత్రిక జులై5 :**కోటగిరి గ్రామ ప్రజలకు మండలంలోని వివిధ గ్రామాల ప్రజల కొరకు శవ పెటికను (ఫ్రీజర్ బాక్స్) ను ఉచితంగా అంద జేయడం జరిగింది. మండల కేంద్రంలో వివిధ గ్రామాలలో ఎవరైనా కుటుం బంలో వ్యక్తులు మరణించినచో మృతదేహాలను శవపేటిక నందు భద్రపరచుటకు భవాని లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో అభయ హస్తం వ్యవస్థాపకులు కోటగిరి గ్రామానికి చెందిన దాత బర్ల మధుకర్ ఉచితంగా అంద జేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైన రీజియన్ లైయన్స్ చైర్మన్ పవులూరి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ... కుటుంబంలోని పిల్లలు ఇతర దేశాలలో, వేరే ప్రాంతాలలో పట్టణాలలో ఉండడంతో వారు రాటానికి రెండు మూడు రోజులు సమయం పడుతున్నదున్న మృతదేహాలను శవ పెటికలో భద్రపరచుటకు ప్రజలకు భారం తగ్గించుట కొరకు బర్ల మధుకర్ ఆయన వంతుగా శవ పెటికను (ఫ్రీజర్ బాక్స్) అంద చేయడం జరిగిందన్నారు. ఎవరైనా మరణించినచో లైన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్,
లైన్స్ క్లబ్ ఆఫ్ భవాని క్లబ్ సభ్యులకు సమాచారం అందించిన మరణించిన వారి అవయవాలను తీసుకెళ్లటానికి ముందుకు వస్తారని ఆయన అన్నారు. మరణించిన వ్యక్తి రెండు కండ్లను దానం చేస్తే తోటి వారి ప్రాణాలను కా పాడిన వారు అవుతారన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు లయన్స్ అశోక్ కార్యదర్శి ల య న్స్ సాయిబాబా ట్రెజరర్ లయన్స్ మధుకర్ నాయకులు రామ్మోహన్ రావు శివ చరణ్ యా దగార్ పూర్ హన్మంతు ఇందూర్ సాయిలు హస్గల్ విజయ్ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## డిసిసిబి ధర్మసాగర్ లో అంతర్జాతీయ సహకార వేడుకలు






**ధర్మసాగర్ జులై 5 (తెలంగాణ పత్రిక):**అంతర్జాతీయ సహకార వేడుకలు 2025 పురస్కరించుకొని వరంగల్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ బ్రాంచి ధర్మసాగర్ ఆవరణలో శనివారం ఉదయం బ్రాంచి సిబ్బంది అసిస్టెంట్ మేనేజర్ సుష్మ రెడ్డీ క్యాషియర్ శైలజ రెడ్డీ సూపర్ వైజర్ జమ్ముల శ్రీనివాస్ రెడ్డీ మేసింజర్ విశాల్ సెక్యూరిటీ సుధాకర్ పిఎసిఎస్ పాలకవర్గ సభ్యులు పిఎసిఎస్ సెక్రటరీ సిబ్బంది కలసి మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమం లో పిఎసిఎస్ వైస్ చైర్మన్ యాద కుమారస్వామి పిఎసిఎస్ పాలకవర్గం సభ్యులు బొడ్డు లెనిన్ పోలుమారి విజయ మడికంటి రాజయ్య జంగా వీరయ్య మరియు పిఎసిఎస్ సెక్రటరీ పింగిలి రాజిరెడ్డి సిబ్బంది ఆవుల కుమారస్వామి బొడ్డు ప్రభుదేవ్ కలకోటి మురళీకృష్ణ పోలుమారి ప్రవీణ్ కుమార్ మామిడాల రాజేందర్ వివేక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సై రమాకాంత్ కు ఆత్మీయ సత్కారం

- గంభీరావుపేట మండల మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు కూర సురేష్ ఆధ్వర్యంలో




**రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట :**మున్నూరు కాపు మండల అధ్యక్షులు కూర సురేష్ ఆధ్వర్యంలో ఇటీవల గంభీరావుపేట ఎస్సైగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన రమాకాంత్ నీ మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో చత్రపతి శివాజీ మున్నూరు కాపు సంగం అధ్యక్షులు జిల్లల పరశురాములు, ప్రధాన కార్యదర్శి, పల్లె శ్రీనివాస్, కోశాధికారి, వేషాల రాజు, ఉపాధ్యక్షుడు, చెల్లాపురం దేవయ్య,, సంయుక్త కార్యదర్శులు, ఆకుల ప్రశాంత్, నరానీ రాజు, సలహాదారులు, సిరిపురం శంకర్, వేషాల రమేష్, జిల్లాల రాజయ్య, దేశెట్టి శంకర్, పంతుల వారి రాజు తోపాటు సభ్యులు పాల్గొన్నారు

## వేములవాడ పట్టణంలోని వాగ్దేవి హైస్కూల్ లో బోనాల సంబురాలు




**వేములవాడ, జూలై,05, తెలంగాణ పత్రిక :**వేములవాడ పట్టణంలో వాగ్దేవి హైస్కూల్‌లో శనివారం విద్యార్థులు, ఉపాధ్యాయులు బద్ది పోచమ్మ బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా విద్యార్థినులు తెలంగాణ సంప్రదాయ దుస్తులు ధరించి బోనం ఎత్తుకుని పాఠశాలకు చేరుకున్నారు. విద్యార్థులు పోతరాజు వేషధారణతో విన్యాసాలను చేశారు. ఈ సందర్భంగా బద్ది పోచమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిఒచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ జి. పరశురాం .బి, శ్రీనివాస్ నాయక్, కె. శ్రీనివాసాచారి, సిహెచ్. రామకృష్ణ వాగ్దేవి కరస్పాండెంట్స్. తదితరులు పాల్గొన్నారు.

## బూత్ స్థాయి అధికారుల అవగాహన సదస్సు




**మల్లాపూర్ జూలై 05 (తెలంగాణ పత్రిక) :**మల్లాపూర్ మండల కేంద్రంలో జాతీయ బూత్ స్థాయి అధికారుల అవగాహన సదస్సు కార్యక్రమానికి విచ్చేసినా రిటర్నింగ్ అధికారి మరియు కోరుట్ల డివిజనల్ అధికారి జీవాకర్ బూత్ స్థాయి అధికారులకు రాబోవు ఎలక్షన్ దృష్ట్య ఎలా వ్యవహరించాలి తీసుకోవోవు జాగ్రత్తల గురించి పలు సూచనలు చేశారు. ఇ కార్యక్రమములో తహశీల్దార్, నాయబ్ తహశీల్దార్, మాస్టర్ ట్రైనర్స్, గిర్దవార్ మరియు బూత్ స్థాయి అధికారులు %శ్రీ%పాల్గొన్నారు

## పట్టణ సిఐ ని కలిసిన తెలంగాణ పత్రిక విలేఖరులు



**జగిత్యాల పట్టణం జులై 5 (తెలంగాణ పత్రిక) :**జగిత్యాల పట్టణ సిఐ కరుణాకర్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో ఘ ంనంగా న న్మా ని ం చా రు . తెలంగాణ పత్రిక స్టేట్ ఇంచార్జ్ కామని శ్రీనివాస్, స్టేట్ బ్యూరో పురాణం సురేష్ ,ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో గంగాధరి సురేష్ ,టౌన్ రిపోర్టర్ సంద రాజశేఖర్, రూరల్ రిపోర్టర్, సారంగాపూర్ మండల రిపోర్టర్ ఆరె మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# జీవుల మనుగడకు ప్రకృతియే ఆధారం

- మొక్కలు నాటుదాం భావితరాలకు స్ఫూర్తి అవుదాం





**పెద్దపల్లి, ప్రతినిధి జూలై 6 ( తెలంగాణ పత్రిక ) :**అమ్మ పేరుతో ఒక మొక్క నాటాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇచ్చిన పిలుపుమేరకు బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్ సూచన మేరకు పెద్దపల్లి రూరల్ మండల అధ్యక్షులు వేల్పుల రమేష్ ఆధ్వర్యంలో సబ్బితం గ్రామంలో అమ్మ పేరుతో ఒక మొక్క కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటడం జరిగిందన్నారు. అనంతరం బిజెపి నాయకులు మాట్లాడుతూ ప్రాణుల మనుగడకు ప్రకృతే ఆధారం, ఆ ప్రకృతిని కాపాడలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి ప్లాస్టిక్ భూతాన్ని , కాలుష్య రక్కసిని తరుమేయ్య లన్నారు. పర్యావరణంలోని జీవరాశులన్నింటి మనుగడకు మొక్కలు కీలకం. వానాకాల మొదలైందని మొక్కలు నాటడానికి అనువైన సమయంలో వన మహోత్సవం నిర్వహిస్తూ అమ్మ పేరుతో ఒక మొక్క నాటాలని పిలుపునిచ్చారు. ప్రతి గ్రామ గ్రామాన మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఉద్యమామంల పాల్గొని సామాజిక చైతన్యం చాటాల్సిన తరుణమిది అన్నారు. చెట్లను నరకడం వల్ల ప్రకృతిలో వైపరీత్యాలు నిత్యం ఎదుర్కొంటున్నాం. ఒక్కోసారి వరదలు బీభత్సం సృష్టిస్తుంటే,మరోసారి చుక్కనీరు రాని పరిస్థితి. నానాటికీ ఎండల తీవ్రత పెరుగుతోంది. చెట్లు ఇష్టారీతిన నరకడంతో వర్షాభావ పరిస్థితులు ఎదురవుతున్నాయిని. అందుకే మొక్కల ప్రాధాన్యం చాటేలా వివిధ రూపాల్లో చైతన్య నినాదాలు తీసుకురావాలన్నారు. సమాజంలో అందరికీ అమ్మ అంటే గౌరవం. అలాంటి అమ్మ పేరుతో నాటిన మొక్కను అంతే గౌరవంగా పెంచితే అది వృక్షమై కొన్ని తరాలకు నీడ, గాలిని అందిస్తుందని పండ్ల మొక్క అయితే పండ్లతో కడుపు నింపుతుందని. మనిషి జీవితంలో అమ్మ మాదిరిగానే ప్రతి అవసరాన్ని తీర్చే మొక్కకు అమ్మకిచ్చినంత గౌరవం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలోతంగేడ రాజేశ్వరరావు. కావేటి రాజగోపాల్. పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు పెంజర్ల రాకేష్. మేడగోలి శివయ్య. బూతు అధ్యక్షులు బర్ర సదానందం. సుద్దాల సతీష్. లక్ష్మి. ముంజ రాజేంద్రప్రసాద్. మామిడి ఉమేష్. రెండ్ల వేణు. నక్క శ్రీనివాస్. గంట నవీన్. రాజాం శ్రీనాథ్. మహేష్. గణేష్. పలువురు పాల్గొన్నారు.

# ప్రవచన చక్రవర్తి చాగంటి కోటేశ్వరరావు చర్మ

- ప్రియ శిష్యుడు ఇంటర్నేషనల్ వండర్ బుక్ రికార్డు భూపతి శ్రీనివాస్
- 126 రోజులు ఏకధాటిగా ప్రవచనాలు ఉచితంగా చెప్పిన గురువు
- తెలంగాణ పత్రిక లో వచ్చిన ఊరిని మార్చేస్తాడా 27 మార్చి వార్తకు ప్రజలు ఫిదా అయ్యారు
- సనాతన హిందూ ధర్మం సిద్ధాంతాలు ఆచరించడం
- ప్రతి ఇంటిలో ఇతిహాస గ్రంధాలు చదవడం
ఆదివారం రోజున మద్యం మాంసం విసర్జింపబడినది
- బ్రహ్మ ముహూర్తంలో ఇంటి యజమానులు స్నానమాచరించడం
- భార్య భర్తను పూజించడం భర్త భార్యను గౌరవించడం





**గంగాధర (తెలంగాణ పత్రిక జులై 5) :**గర్షకుర్తి గ్రామంలోపరమ పూజ్యులైన ప్రవచన చక్రవర్తి మణి రత్నం గురువు చాగంటి కోటేశ్వరరావు శర్మ వారిని అనుగమించే ప్రియ శిష్యుడు ఇంటర్నేషనలు వండర్ బుక్ రికార్డు పూజ్య శ్రీ శ్రీనివాస్ భూపతి గురువు గ్రామం లో మహాభారతం ప్రవచనాలు126 రోజులు దిగ్విజయంగా పూర్తి చేసినారు సందర్భంగా మా గ్రామ భగవత్ భక్తులందరు మాట్లాడుతూ ప్రవచన కర్త చాగంటి గురువుగారి పురాణ ఇతిహాసాలు ఐనటువంటి మహాభారతం ప్రవచనాలు చెప్పడం వలన వాటిని అక్షర సంకలనం చేసి గ్రంథం రూపంలోకి అనువధిస్తూ రూపొందించిన శ్రీ పురిఘళ్ల సత్యానంద శర్మ కూర్పు అందించిన శ్రీమతి పురిగాళ్ళ భాస్కరం దంపతులు వారికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. ఈ మహాభారతం గ్రంథంలోని ప్రతి అక్షరాన్ని ప్రతి వాక్యాన్ని ప్రతి అంశాన్ని విడమర్చి పిల్లలు పెద్దలు యువతీ యువకులు అందరు సాయంత్రం 6 గంటల వరకు పనులు ముగించుకొని వినయంతో భక్తితో శ్రద్ధతో ప్రవచనాలు వినడానికి ప్రవచన ప్రాంగణంలోకి చేరుకోని గురువు ప్రవచనాలు వింటున్నాము. ఇన్ని రోజులలో గురువు వద్ద నుండి వారు నేర్చుకున్నవి ఎన్నో ఉన్నాయి. అందులో ముఖ్యంగా సనాతన ధర్మం సంస్కారం తో పాటు గణపతి శ్లోకం, నారాయణ స్తోత్రం,కృష్ణాష్టకం, కర్కోటకాయ మహా మంత్రం,శాంతి మంత్రం, హరే కృష్ణ హరే రామ నామ మంత్రం, ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో శ్లోకాలు మరెన్నో దైవ నామ స్మరణ మంత్రాలు నేర్చుకోవడం జరిగింది.. పిల్లలైతే నోటికే కంఠస్తము చేసి అద్భుతంగా చెపుతున్నారు.. సనాతన ధర్మం తెలిపిన శిరస్సు వంచి నమస్కారం చేయడం తెలిపిన పద్ధతిని అనుసరిస్తున్నారుఆదివారం మద్యం మాంసానికి విసర్జించి దూరంగా ఉండటం జరుగుతుంది. బ్రహ్మ ముహూర్తంలో నిద్ర లేసి ఇంటి యజమాని దీపం వెలిగించటం జరుగుతుంది ,భార్య భర్తను పూజించడం భర్త భార్యను గౌరవించడం,మానవునికి అహంకారం, మోహాన్ని ఆకర్షణ కాకూడదు చెడుస్నేహాలు ఉండకూడదు పిల్లలు తల్లిదండ్రులకు పాదాలకు దండం పెట్టుకోవాలి ఎన్నో మంచి విషయాలను గురువు చెప్పిన విదంగా ఆచరిస్తున్నాము తద్వారా ప్రతి ఒక్కరూ సన్మార్గం, సత్ప్రవర్తన, సత్కర్మలు చేయడం సత్ఫలితాలు పొందడం సద్విజయాలు కలుగడం జరుగుతుంది అసాంఘికమైన పనులకు దూరంగా ఉన్నాం. ఈ మహాభారతం ప్రవచనాలు
ఇంకా చిన్నతనం నుండి వింటే బాగుండు ఇలాంటి గురువు మాకు ఇంతకంటే ముందు రోజులలో వస్తే బాగుండునేమో యని భక్తులు వారి అభిప్రాయాలూ తెలిపారు 126 రోజుల నుండి సమయానుసారముగా వచ్చి
ప్రవచనాలు చెపుతున్న గురువు కు మరొక్కసారి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు

## కోరుట్ల పట్టణంలో త్రిశక్తి మాత దేవాలయంలో వారాహి నవరాత్రి ఉత్సవాల భాగంగా అమ్మవారికి హెూమం





**కోరుట్ల తెలంగాణ పత్రిక, జూలై 5 :**జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో గణేశ నవదుర్గ మండలి ఆధ్వర్యంలో త్రిశక్తి మాత దేవాలయంలో వారాహి నవరాత్రి ఉత్సవాలు నిరహిస్తున్నారు. ఇందులో భాగంగా వారాహి మాత కు శుక్రవారం రాత్రి అమ్మవారి సన్నిధిలో లక్ష్మీ గణపతి, చండీ, వారాహి రుద్ర హెూమం నిర్వహించారు. వారాహి నవరాత్రులు ఆషాఢ మాసంలో 9 రోజుల పాటు జరుపుకునే ఒక ముఖ్యమైన పండుగ అని ఈ సమయంలో వారాహి దేవిని పూజించడం ద్వారా భక్తులు శత్రువుల నుండి రక్షణ పొందుతారని, కోరిన కోరికలు నెరవేరుతాయని నమ్ముతారు. ఈ నవరాత్రులు జూన్ 26 నుండి జూలై 4 వరకు నవరాత్రులు నిర్వహిస్తామని జూలై 5 నాడు వారాహి మాత నిమజ్జనం జరుగుతుంది. వారాహి నవరాత్రుల ప్రత్యేకత ఏంటంటే శత్రువుల నుండి రక్షణ వారాహి దేవిని పూజించడం ద్వారా శత్రువుల నుండి దుష్ట శక్తుల నుండి రక్షణ లభిస్తుందని భక్తులు నమ్ముతారు. వారాహి దేవి అనుగ్రహంతో భక్తుల కోరిన కోరికలు నెరవేరుతాయని విశ్వసిస్తారు. ఆషాఢ మాసంలో వచ్చే ఈ నవరాత్రులు గుప్త నవరాత్రులలో భాగంగా జరుపుకుంటారని తెలిపారు. గణేశ నవదుర్గ మండలి అధ్యక్షులు కటుకం గణేష్, ప్రధాన కార్యదర్శి గజ్జల శంకర్ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుండి వారాహి దేవి నవరాత్రులు జరుపుతున్నామని, కానీ ఈ సంవత్సరం నుండి ప్రత్యేకంగా అమ్మవారి విగ్రహం పెట్టి వారాహి పూజలు జరుగుతున్నాయని వారు తెలిపారు. వారాహి మాత నవరాత్రులు జరుపుకోవడం కోరుట్ల పట్టణంలో ఇదే మొదటి మొదటిసారి అని ప్రతిరోజు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుంటున్నారని వారు పేర్కొన్నారు. దసరా నవరాత్రులకు, వారాహి నవరాత్రులకు తేడా ఉంటుందని వారాహి నవరాత్రులను గుప్త నవరాత్రులు అంటారని, ఈ మాతకు రాత్రి వేళ పూజిస్తారని, వారాహి మాతకు రాత్రి వేళలో ధూపం, దీపం, నైవేద్యం అభిషేకం హెూమం ఉంటాయని, సూర్యాస్త సమయములో పూజ కార్యక్రమాలు జరుపుకుంటారని వారు తెలిపారు. అలాగే జులై 5న అమ్మవారిని ప్రజల, భక్తుల సమక్షంలో నిమజ్జనం చేయబ డునని ఈ కార్యక్రమానికి పట్టణ ప్రజలు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు తీసుకోగలరని మనస్ఫూర్తిగా కోరుతున్నాను. ఈ కార్యక్రమంలో గణేశ నవదుర్గ మండలి గౌరవ అధ్యక్షులు కట్ట నారాయణ, అధ్యక్షులు కటుకం గణేష్, ప్రధాన కార్యదర్శి గజ్జల శంకర్, కోశాధికారి అడువాల ప్రభాకర్ కార్యవర్గ సభ్యులు గాజుల రమే ష్, లక్కంపల్లి విజయ్, నవీన్ మండలి సభ్యులు సంకు అశోక్, కటుకం గంగారాం, చింతకింది సత్యనారాయణ, కార్తీక్, ప్రవీణ్, రాము, కళ్యాణ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 13,14న జరిగే ఆవాజ్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

- ఎంఏ ఇక్బాల్ ఆవాజ్ జిల్లా అధ్యక్షులు



**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జులై 05 (తెలంగాణ పత్రిక) :**ఆలేరు పట్టణంలో ఈ నెల 13,14న గద్వాల పట్టణంలో జరిగే ఆవాజ్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని శనివారం రోజున కరపత్రం విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆవాజ్ జిల్లా అధ్యక్షులు ఎంఏ ఇక్బాల్ మాట్లాడుతూ..రాష్ట్రంలో మైనార్టీల పేదరికం,నిరక్షరాస్యత, నిరుద్యోగం,వెనుకబాటుతనం వంటి సమస్యలతో పాటు లౌకిక,ప్రజాస్వామ్య,పరిరక్షణ, రాజ్యాంగ హక్కుల సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా విశాల ప్రాతిపదికన పనిచేస్తున్న ఏకైక సంఘం ఆవాజ్ అని అన్నారు బిజెపి పాలిత రాష్ట్రాల్లో బుల్డోజర్లతో మైనార్టీల ఇండ్లు కూల్చివేత చేస్తున్నారు. విద్వేష,విష బీజాలు ప్రజల మదిలో నాటుతున్నది. మరో వైపు రాజ్యాంగంపై దాడి చేస్తూ రాజ్యాంగ మౌలిక సూత్రాలను సవరణ చేయాలని ఆలోచనలు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది. ఈ నేపథ్యంలో మైనార్టీల వాస్తవ జీవితాలను,ఎదుర్కొంటున్న పరిస్థితులను తెలంగాణ ప్రజలకు వివరించి మతోన్మాద శక్తులు సృష్టించిన అపోహాలు,అపార్థాలని దూరం చేసి మైనార్టీలపై జరుగుతున్న అసత్య,విద్వేశ ప్రచారాలను ఎండగడుతూ ప్రజలలో చైతన్యం కలిగించి లౌకికవాదాన్ని,మత సామరస్య విధానాలను ముందుకు తీసుకెళ్లి దేశ ప్రజల మధ్య సోదర భావాన్ని పెంపొందించ వలసిన బాధ్యతను ఆవాజ్ గుర్తించింది. ఈ విషయాలకు సంబంధించిన సమస్యల గురించి తెలంగాణ రాష్ట్ర మూడో మహాసభలు గద్వాల పట్టణంలో జులై 13, 14వ తేదీల్లో నిర్వహించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆవాస్ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్కే లతీఫ్ ఆవాజ్ జిల్లా నాయకులు ఏం ఏ మతిన్ ఎండి అఖిల్ ఎండి బద్రుద్దీన్ ఎండి యూసుఫ్ ఎండి అఫ్రిది ఎండి ఇమ్రాన్ ఎండి షబ్బీర్ ఎండి అమీర్ ఎండి నయీమ్ ఎండి హర్షద్ ఎండి యూసుఫ్ హిందీ బాబా తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల డబుల్ బెడ్ రూమ్ అర్బన్ కాలనీలో ఉచిత మెగా వైద్య శిబిరం





**జగిత్యాల రూరల్, జూలై 05, (తెలంగాణ పత్రిక):** జగిత్యాల అర్బన్ కాలనీలో నివసిస్తున్న ప్రజలకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. కలెక్టర్ సత్య ప్రసాద్, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ఆదేశాలతో డీఎం హెచ్ఓ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. దీనికి సుమారు 300 పైగా మందికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. వారు మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్య సంబంధిత వ్యాధులకు ఉచిత వైద్య శిబిరం వినియోగించుకోవాలని కోరారు. జగిత్యాల అర్బన్ కాలనీ కమ్యూనిటీ సేవా కార్యక్రమాలు ముందుంచి నడిపించడం అభినందనీయమని, ఇలాగే కొనసాగాలని కొనియాడారు. కార్యక్రమంలో డిఎంఓ, వైద్యులు, ఏఎన్ఎం, ఆశావర్కర్లు, సంఘం అధ్యక్షులు రాజు, సి. చంద్రయ్య, బి.రాజు, నాగభూషణం, జగదీష్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# 9న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

■ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సమ్మె నోటీసులు





**నర్సంపేట జులై 05 తెలంగాణ పత్రిక :**ఈనెల తొమ్మిదో జరిగే సార్వత్రిక సంఘం జయప్రదం చేయాలని కోరుతూ బి ఆర్ టి యు, సిఐటియు, ఏ ఐ ఫ్ టి యు న్యూ, ఐఫ్ టి యు ల, ఆధ్వర్యంలో వ్యవసాయ మార్కెట్ అధికారికి మున్సిపల్ కమిషనర్ కి సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఏ ఐ ఎఫ్ టి యు న్యూ రాష్ట్ర అధ్యక్షుడు మూడెం మల్లేశం, బి ఆర్ టి యు రాష్ట్ర నాయకురాలు నల్ల భారతి జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, ఏ ఐ టి యు సి జిల్లా కార్యదర్శి %+%. మునీశ్వర్, సి ఐ టి యు జిల్లా నాయకులు హన్మకొండ శ్రీధర్, ఐఫ్ టి యు జిల్లా కార్యదర్శి ఎలకంటి రాజేందర్, లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్పోరేట్ బహుళ జాతి కంపెనీలకు ఉపయోగపడే విధంగా కార్మిక చట్టాలను సవరణ చేసి నాలుగు లేబరు కోడ్లను తీసుకురావడానికి తీవ్రంగా వ్యతిరేకిస్తూ ఈ నెల 9న జరిగే సమ్మెలో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ సంస్థలను కారు చౌకగా ప్రైవేట్ కంపెనీలకు కట్టబెడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు పనిని ప్రాథమిక హక్కుగా గుర్తించి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కనీస వేతనం 26 వేలుగా నిర్ణయించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో హమాలి యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కొల్లూరి లక్ష్మీనారాయణ భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి పాలడుగుల రమేష్ హమాలి యూనియన్ డిజైనర్ అధ్యక్షుడు బొల్లం ప్రసాద్, అన్నం రాజు మున్సిపల్ యూనియన్ అధ్యక్షుడు సారయ్య రాష్ట్ర కమిటీ సభ్యులు గడ్డం సమ్మయ్య అల్వాల రాజు గజ్జల మహేందర్ హమాలి పెద్దమనుషులు జనార్ధన్ మంద మల్లయ్య గాండ్ల రాములు ఎడ్ల నాగులు తదితరులు పాల్గొన్నారు

# చిట్టాపూర్ గ్రామంలో ఎరువుల దుకాణాలలో ఆకస్మిక తనిఖీ

■ వ్యవసాయ అధికారి లావణ్య



**మల్లాపూర్ జూలై 5 (తెలంగాణ పత్రిక) :** మల్లాపూర్ మండలంలోని చిట్టాపూర్ గ్రామంలో ఎరువుల దుకాణాలను ఆకస్మికంగా వ్యవసాయ అధికారిని తనిఖీ చేశారు.పిఎసిఎస్ చిట్టాపూర్ ఆశ్రిత ఫర్టిలైజర్స్ లింగారెడ్డి ఫర్టిలైజర్స్ ఈశ్వర ఫర్టిలైజర్ లో స్టాక్ రిజిస్టర్లు బిల్ బుక్ లు పరిశీలించడం జరిగింది. పిఎసిఎస్ చిట్టాపూర్ నందు ఒకే రైతుకు ఎక్కువ మొత్తంలో యూరియా ఇచ్చినారని గుర్తించడం జరిగింది. సదరు డీలర్ కు ఎందుకు ఎక్కువ మొత్తంలో యూరియా ఇవ్వవలసి వచ్చిందో సంజయి కోరుతూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. వ్యవసాయ అధికారి లావణ్య మాట్లాడుతూ డీలర్స్ తప్పనిసరిగా ఎరువులు ఈ పాస్ మిషన్ ద్వారానే అమ్మాలని తెలిపారు. రైతులు ఎరువుల కొనుగోలుకు వచ్చినప్పుడు పట్టాదారు పాస్ పుస్తకం ఆధార్ కార్డు తప్పనిసరిగా తీసుకుని రావాలని తెలిపారు. ఇప్పటివరకు మన మల్లాపూర్ మండలానికి 1130 మెట్రిక్ టన్నుల యూరియా వచ్చింది. జులై మాసానికి ఇంకా 700 మెట్రిక్ టన్నుల యూరియా అలాట్మెంట్ ఉన్నది. కావున రైతులు యూరియా విషయంలో ఆందోళన చెందవద్దని తెలిపారు. సోషల్ మీడియాలో వచ్చు నకిలీ వార్తలను నమ్మవద్దని ఈ నెలకు అవసరమైన యూరియా ను మాత్రమే రైతులు కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేశారు.

# ఆయిల్ ఫామ్ తోటలను సందర్శించిన

■ జిల్లా ఉద్యానవన అధికారి ఆర్ శ్రీనివాసరావు





**నర్సంపేట జులై 05 తెలంగాణ పత్రిక :**దుగ్గొండి మండలం లక్ష్మీపురం గ్రామంలో జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ శాఖ అధికారి ఆర్ . శ్రీనివాస రావు మాగంటి కిరణ్మయి భారతి , బూసా రీ బాబూరావు ఆయిల్ పామ్ తోటలను సందర్శించడం జరిగింది.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తోటలలో తీసుకోవలసినటువంటి పలు జాగ్రత్తలు నీటి యాజమాన్యం ఎరువుల యాజమాన్యం, గెలల యొక్క ఎదుగుదల అదే విధంగా కోత సమయంతో తీసుకోవలసినటువంటి జాగ్రత్తలు అదేవిధంగా ఆయిల్ పామ్ తోటల యొక్క సబ్సిడీ వివరాలు గురించి వివరించడం జరిగింది. పో రెడ్డి కమలాకర్ రెడ్డి క్షేత్రం లో ఆయిల్ పాము మొక్కలను నాటడం జరిగింది..

# శ్రీ లక్ష్మీనరసింహస్వామి దర్శించుకున్న పీఠాధిపతులు



**జగిత్యాల జిల్లా జూలై 5(తెలంగాణ ప్రతిక):** జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో శ్రీ శ్రీ శ్రీ మాధవానంద సరస్వతి (తొగుటస్వామి) స్వాములవారు మరియు శ్రీ శ్రీ శ్రీ మదుసూదానంద స్వాములవారు ( తొగుట ఆశ్రమం ) ఉత్తర పీఠం వార్లు స్వామి వారి దర్శనానికిరాగా దేవస్థానం పక్షాన పూర్ణకుంభంతో, మేల తాళాలతో , పూర్ణకుంభంతో స్వాగతం పలికి అనంతరం స్వామి వారి దర్శించుకున్న తర్వాత దేవస్థానం కార్య నిర్వహణ అధికారి సంకటాల శ్రీనివాస్ మరియు ధర్మకర్తల మండలి అధ్యక్షులు జక్కు రవీందర్ వేద పండితులతో కలిసి స్వామివారి శేష వస్త్రం ప్రసాదం చిత్రపట అందించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు గుడ్ల రవీందర్ నేదునూరి శ్రీధర్ రాపర్తి సాయికిరణ్ స్తంభం కాడి గణేష్ , ఒజ్జల సౌజన్య నరేందర్ దేవస్థానం సూపరింటెండెంట్ కిరణ్ వేద పండితులు బొజ్జ రమేష్ శర్మ ఉప ప్రధాన అర్చకులు నేరెళ్ల శ్రీనివాసచార్య ముఖ్య అర్చకులు నంబి శ్రీనివాసచారి దేవస్థానం అర్చకులు సిబ్బంది అలాగే పెద్ద ఎత్తున స్వామి వారి శిష్య బృందం తదితరులు పాల్గొన్నారు.

# బూత్ స్థాయి అధికారులతో ఎమ్మార్వో సమీక్ష సమావేశం





**నిర్మల్ జిల్లా లోకేశ్వరం జులై 5 (తెలంగాణ పత్రిక):** ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ కోసం కసరత్తు మొదలు పెట్టిన నేపథ్యంలో శనివారం లోకేశ్వరం తహసిల్దార్ సర్ఫరాజ్ నవాజ్ మండల కేంద్రంలోని రైతు వేదికలో బూత్ స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బూత్ స్థాయి అధికారులకు ఎన్నికల ఏర్పాట్లు, విధులు, పోలింగ్ కేంద్రాల నిర్వహణ తదితర సంబంధిత అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో డిప్యూటీ తహసీల్దార్ రవీందర్ నాయక్, రెవిన్యూ ఇన్స్పెక్టర్లు ప్రమోద్ కుమార్, లలిత, జూనియర్ అసిస్టెంట్ శాంతన్,మాస్టర్ ట్రైనర్, బిఎల్ఓ సూపర్ వైజర్లు, ఆయా గ్రామాల బిఎల్ఓ లు పాల్గొన్నారు.

# ఇండ్ల స్థలాల సమస్యలను పరిష్కరించాలి : షానూర్ బాబా



**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జులై 05 (తెలంగాణ పత్రిక) :**జిల్లా వ్యాప్తంగా నెలకొన్న జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ జర్నలిస్టు యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మహమ్మద్ షానూర్ బాబా ప్రభుత్వాన్ని కోరారు.శనివారము ఆలేరు పట్టణంలో రహదారి బంగ్లాలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం పాల్గొని ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో జర్నలిస్టులకు అందించిన ఇండ్ల స్థలాల పట్టాలను ఇచ్చినప్పకిని ప్లాట్ లను చూపించకపోవడం బాధాకరమని అన్నారు.ఈ ప్రభుత్వమైనా జర్నలిస్టుల ఇండ్ల సమస్యలను వెంటనే పరిష్కరించి జర్నలిస్ట్ లకు ఇచ్చి ఆదుకోవాలని అన్నారు.జర్నలిస్టులకు సొంత ఇండ్లు లేక అద్దె ఇండల్లో ఉంటూ జీవనం సాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇందిరమ్మ గృహ పథకంలో జర్నలిస్టులకు ప్రాధాన్యత కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కుళ్ళ సిద్దులు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బోడ నరేష్,జిల్లా కార్యవర్గ సభ్యులు మొహమ్మద్.నబి తదితరులు పాల్గొన్నారు.

# వెల్గటూర్ రైతు వేదికలో కంది విత్తనాల పంపిణి



**వెల్గటూర్ జులై 05(తెలంగాణ పత్రిక) :**వెల్గటూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో ఎఓ సాయికుమార్ ఆధ్వర్యంలో రైతులకు కంది విత్తనాల పంపిణి కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గొల్ల తిరుపతి చేతులమీదగా రైతులకు కంది విత్తనాలు అందజేశారు. కంది విత్తనాలు కావాల్సిన రైతులు వారి యొక్క పట్టాదారు పాసుబుక్ మరియు ఆధార్ కార్డు వెంట తీస్కొని రావాలని ఎఇఓ మౌనిక తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ జూపాక ప్రవీణ్, మండల కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు అనుమాలా మంజుల, రైతులు పాల్గొన్నారు.

# వీధి వ్యాపారుల అభివృద్ధి కొరకు బ్యాంకు రుణాలు



**హుస్నాబాద్, జులై 5 (తెలంగాణ పత్రిక) :** హుస్నాబాద్ పట్టణంలో వీధి వ్యాపారాలు చేసుకునేటువంటి చిన్నచిన్న వ్యాపారస్తులకు బ్యాంకు రుణాలు కల్పిస్తుందని అదేవిధంగా వారికి ఇన్సూరెన్స్ కూడా వర్తింప చేయనున్నట్లు యూనియన్ బ్యాంక్ మేనేజర్ రవికుమార్ తెలిపారు.శనివారంహుస్నాబాద్ మున్సిపాలిటీ మెప్మా ఆధ్వర్యంలో నిర్వహించిన 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక లో భాగంగా వీధి వ్యాపారస్తులు సంఘాలుగా ఏర్పాటు చేస్తూ అవగాహన కార్యక్రమం చేపట్టడం జరిగిందని ఈ కార్యక్రమంలో వీధి వ్యాపారులు సంఘాలుగా ఏర్పాటు చేసుకొని ప్రతి నెల పొదుపులు మరియు సమావేశాలు పెట్టుకోవాలని సూచించారు. అందరూ చేస్తున్నటువంటి వ్యాపారం అభివృద్ధి కొరకై బ్యాంకు నుంచి రుణాలు, ఇన్సూరెన్స్ లు వర్తింపజేసేటట్టు చేసుకోవాలని వారు తెలియజేశారు.ఎప్పటికప్పుడు రుణాలు తీసుకొని క్రమం తప్పకుండా రుణాలను చెల్లించుకుంటే వారి అభివృద్ధికి బ్యాంకులు ఎప్పుడు సహాయం చేస్తూ ఉంటాయని అందుకు వీధి వ్యాపారులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ సంపత్, యూకో బ్యాంక్ మేనేజర్ రవికు మార్, , ఎడిఎంసి సంతోషి మాత, ఆర్పీలు మరియు వీధి వ్యాపారులు పాల్గొనడం జరిగింది.

# అధిక మోతాదులో యూరియా వాడవద్దు





**జిల్లా వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్:** సోన్ మండల రిపోర్టర్ జూలై 5 ( తెలంగాణ పత్రిక).మండలంలోని న్యూ వెల్మల్ గ్రామంలో యూరియా వాడకంపై రైతులకు అవగాహన కల్పించారు రైతుల నానో యూరియా, నానో డీఏపీ వాడటం మంచిదని భూసార పరీక్షలు చేయించుకొని తగిన మోతాదులో యూరియాని వాడాలని జిల్లా వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్ తెలిపారు. రైతులందరూ తప్పనిసరిగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ఇది ముమ్మందు కేంద్ర ప్రభుత్వ పథకాలకు తప్పనిసరి అవుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ రాజమల్లు, మండల వ్యవసాయ అధికారి గొల్లపల్లి వినోద్ కుమార్, ఏ ఈ ఓ ఉమా, పంచాయతీ కార్యదర్శి భూపాల్ నాయకులు గంగన్న, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీనరసింహస్వామి దర్శించుకున్న పీఠాధిపతులు





**జగిత్యాల జిల్లా జూలై 5(తెలంగాణ ప్రతిక):** జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో శ్రీ శ్రీ శ్రీ మాధవానంద సరస్వతి (తొగుటస్వామి) స్వాములవారు మరియు శ్రీ శ్రీ శ్రీ మదుసూదానంద స్వాములవారు ( తొగుట ఆశ్రమం ) ఉత్తర పీఠం వార్లు స్వామి వారి దర్శనా నికిరాగా దేవస్థానం పక్షాన పూర్ణకుంభంతో, మేల తాళాలతో , పూర్ణకుంభంతో స్వాగతం పలికి అనంతరం స్వామి వారి దర్శించుకున్న తర్వాత దేవస్థానం కార్య నిర్వహణ అధికారి సంకటాల శ్రీనివాస్ మరియు ధర్మకర్తల మండలి అధ్యక్షులు జక్కు రవీందర్ వేద పండితులతో కలిసి స్వామివారి శేష వస్త్రం ప్రసాదం చిత్రపట అందించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు గుడ్ల రవీందర్ నేదునూరి శ్రీధర్ రాపర్తి సాయికిరణ్ స్తంభం కాడి గణేష్ , ఒజ్జల సౌజన్య నరేందర్ దేవస్థానం సూపరింటెండెంట్ కిరణ్ వేద పండితులు బొజ్జ రమేష్ శర్మ ఉప ప్రధాన అర్చకులు నేరెళ్ల శ్రీనివాసచార్య ముఖ్య అర్చకులు నంబి శ్రీనివాసచారి దేవస్థానం అర్చకులు సిబ్బంది అలాగే పెద్ద ఎత్తున స్వామి వారి శిష్య బృందం తదితరులు పాల్గొన్నారు.

# సాహితీ హాస్పిటల్ లో రక్తదాన శిబిరం





**సంగారెడ్డి జూలై 5 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :**సంగారెడ్డి పట్టణంలోని సాహితీ హాస్పిటల్ ఆవరణలో సాహితీ హాస్పిటల్ డైరెక్టర్ రాము ఆధ్వర్యంలో శనివారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. రక్తదాన శిబిరాన్ని టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తో పాజి అనంత కిషన్ తో కలసి, టీజీ ఐ ఐ సి చైర్పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి ప్రారంభించారు. ప్రారంభించిన తర్వాత పూజ కార్యక్రమాలు చేసుకుని 75 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేసినట్లు సాహితీ హాస్పిటల్ అధినేత రాము పేర్కొన్నారు. రక్తదానం చేసిన వారికి పండ్లు అందజేయడం జరిగినది కాబట్టి అందరూ సంతోషంగా ఉండాలని సంగారెడ్డి పట్టణంలో ప్రతిసారి ఏర్పాటు చేసే ఈ రక్తదాన శిబిరాన్ని అందరూ అవగాహన చేసుకుని మరి ఇకముందు వచ్చే సంవత్సరం ఇంకా ఎక్కువ శాతం పెరగాలని ఆయన తెలపడం జరిగినది. ఇలాంటి అప్పుడు అన్ని హాస్పిటల్లలో ఇలాంటి కార్యక్రమాలు చేపట్టాలని ప్రతి ఒక్క హాస్పిటల్ నుంచి ఒక 50 నుంచి 60 మంది రక్తదానం చేసినట్లయితే చాలామందికి మేలు జరుగుతుందని చైర్పర్సన్ నిర్మల జగ్గారెడ్డి తెల్పడం జరిగినది.

# ఇంటింటి సర్వే నిర్వహించి హెల్త్ పై ప్రజలకు అవగాహన

■ మండల ప్రాథమిక ఆరోగ్య వైద్యురాలు కె వి సంఘమిత్ర





**తెలంగాణ పత్రిక(న్యూస్) జూలై 5:**ఆళ్లపల్లి మండలం: మండల పరిధిలోని మర్కోడు సబ్ సెంటర్ నడిమిగూడెం గ్రామంలో జ్వరాలు బారిన పడకుండా ఇంటింటి సర్వే కార్యక్రమం.ఈ కార్యక్రమంలో ఆళ్లపల్లి మండల ప్రాథమిక వైద్యురాలు డాక్టర్ కె.వి సంఘమిత్ర మాట్లాడుతూ నడిమిగూడెం గ్రామంలో జ్వరాల తీవ్రత ఎక్కువ ఉండటం వల్ల ఇంటింటి సర్వే నిర్వహించి ఇంటి చుట్టూ నీటి నిల్వలు ఉండకుండా కుండలు ఫ్రిజ్జులు డ్రమ్ములు వీటిలో నీటిని వాడకం చేయకుండా నిల్వ ఉంచడం వల్ల నీరు కలుషితమై దోమలు తయారై మనకు అనారోగ్య సమస్యలు సృష్టిస్తాయని ప్రజలకు అవగాహన కల్పించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు ప్రతి ఇంటిని డి వాటరింగ్ చేయించడం జరిగిందని మనం తీసుకునే ఫుడ్ వల్ల ఇంటి చుట్టూ పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల అనారోగ్య సమస్యల నుంచి విముక్తి పొందవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో హెచ్ ఈ ఇ రమాదేవి, హెల్త్ అసిస్టెంట్ శ్రీధర్ బాబు,ఆశా వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

# హుస్నాబాద్ లో ఎఫ్ఎం రేడియో ప్రసార సేవలు ఏర్పాటు చేయండి



■ హుస్నాబాద్ పట్టణ సమస్యలపై కేంద్ర

■ హోంశాఖ సహాయ మంత్రికి వినతి

**హుస్నాబాద్, జూలై 5 (తెలంగాణ పత్రిక) :** హుస్నాబాద్ పట్టణంలోని వివిధ సమస్యలపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ను కలిసి వినతిపత్రం అందించారు. బిజెపి మాజీ పట్టణ అధ్యక్షులు దొడ్డి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నాయకులు మంత్రిని కలిసి హుస్నాబాద్ ప్రాంతంలో ఎఫ్ఎం రేడియో ప్రసార సేవలు సరిగ్గా రావడంలేదని దీంతో ప్రసార మాధ్యమాలకు ఆటంకం ఏర్పడుతుందని వరంగల్లులో ఉన్నటువంటి ఎఫ్ఎం రేడియో ట్రాన్స్మిటర్ ను హుస్నాబాద్ లో ఏర్పాటు చేసి ప్రసార మాధ్యమాన్ని మరింత అభివృద్ధి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. హుస్నాబాద్ ప్రాంతం సమీపంలో ఎత్తైన కొండ ప్రాంతాలు ఉండడం వల్ల ప్రసార మాధ్యమాలకు ఆటంకం ఏర్పడడం వల్ల ఎఫ్ఎం సేవలో ఇబ్బందులు ఏర్పడుతున్నాయని అందువలన వెంటనే హుస్నాబాద్ లో ఎఫ్ఎం రేడియో ట్రాన్స్ మీటర్
ఏర్పాటుచేసి ఎఫ్ఎం సేవలు కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ ద్వారా ఈ సదుపాయాన్ని కల్పించుటకు కృషి చేయాలని కోరారు.
అంతేకాకుండా పట్టణంలో నెలకొన్న వివిధ సమస్యలపై కూడా మంత్రికి వివరించగా వాటిపై కూడా సానుకూలంగా స్పందించినట్లు మాజీ కౌన్సిలర్ దొడ్డి శ్రీనివాస్ తెలిపారు.

# పట్టణ సిఐ ని కలిసిన తెలంగాణ పత్రిక విలేఖరులు



**జగిత్యాల పట్టణం జులై 5 (తెలంగాణ పత్రిక) :**జగిత్యాల పట్టణ సిఐగా బాధ్యతలు స్వీకరించిన కరుణాకర్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో ఘనంగా సన్మానించారు. తెలంగాణ పత్రిక స్టేట్ ఇంచార్జ్ కామని శ్రీనివాస్, స్టేట్ బ్యూరో పురాణం సురేష్ ,ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో గంగాధరి సురేష్ , జగిత్యాల్ డివిజనల్ ఆర్ సి బోగ భూషణ్, టౌన్ రిపోర్టర్ సంద రాజశేఖర్, రూరల్ రిపోర్టర్ పిండేరు శ్రావణ్ , సారంగాపూర్ మండల రిపోర్టర్ ఆరె మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

# సహకార దినోత్సవ సందర్భంగా జండా ఆవిష్కరణ పిఎసిఎస్ చైర్మన్ రాజు యాదవ్



**( తెలంగాణ పత్రిక రేగోడు జులై 5) :**అంతర్జాతీయ సహకార దినోత్సవ సందర్భంగా రేగోడు సహకార కార్యాలయం వద్ద పిఎసిఎస్ చైర్మన్ రాజు యాదవ్ సహకార దినోత్సవ సందర్భంగా జెండాను ఆవిష్కరించారు . అనంతరం సహకార కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటి నీళ్ళు పోశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ సీఈవో ఆఫీసద్దీన్, హనుమంతు, డైరెక్టర్ సంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఇటీవలే మృతి చెందిన కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే





**పెద్దపల్లి, ప్రతినిధి జూలై 5 ( తెలంగాణ పత్రిక ) :**ఓదెల మండలం రూపునారాయణపేట గ్రామానికి చెందిన రాపర్తి రాజు యాదవ్ ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మరణించడంతో శనివారం రోజున స్థానిక పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు వారి నివాసానికి వెళ్లి రాజు ప్రార్థివా దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పిం చారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు
తదుపరి కనగర్తి గ్రామంలో మరణించిన తుడి ఆశాలు నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గురు పౌర్ణమి సందర్భంగా ఆర్టీసీ వారి బంపర్ ఆఫర్

**తెలంగాణ పత్రిక (ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి):**తెలంగాణ గవర్నమెంట్ ఆర్టీసీ వారు జులై 10న గురు పౌర్ణమి సందర్భంగా ఆసిఫాబాద్ నుండి బాసరకు స్పెషల్ గా సూపర్ లగ్జరీ బస్సు ఎక్స్ప్రెస్ బస్సును నడుపుతున్నారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని గురు పౌర్ణమి పర్వదినం నాడు సరస్వతి దేవి అమ్మవారి దర్శనం చేసుకుని పిల్లలకు అక్షరాభ్యాసం చేయించుకోవాలని ఆర్టీసీ సంస్థ మేనేజర్ అన్నారు ఈ యొక్క అవకాశం సద్విని యోగం చేసుకొని ఇంతటి పర్వ దినం నాడు సరస్వతి దేవి అమ్మ వారి దర్శనం చేసుకుని పిల్లలకు అక్షరాభ్యాసం చేయించుకుని తరించ గలరు. ఈ బస్సు వదిన ఉదయం ఏడు గంటలకు ఆసిఫాబాద్ నుండి బయలుదేరి సాయంత్రం ఏడు గంటలకు ఆసిఫాబాద్కు చేరుకొలను ఒక్కొక్కరికి రాను పోను ఎక్స్ప్రెస్ చార్జీలు 800 రూపాయలు అలాగే సూపర్ లగ్జరీ ఒక్కొక్కరికి రానుపోను ఒకవేళ 40 రూపాయలు టికెట్టు ఉంటుందని తెలిపారు

## మున్సిపాలిటీలో ముఖ హాజరు పట్టికలు





**సంగారెడ్డి జూలై 5 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :**సంగారెడ్డి జిల్లా మున్సిపాలిటీ పరిధిలో పారదర్శక హాజరును పెద్దపేట వేస్తూ ముఖ హాజరు విధానాన్ని ప్రారంభించారు. కార్యాలయంలో రెండు యంత్రాలను బిగించారు. మున్సిపల్ కార్యాలయంలో పనిచేసే ఉద్యోగులు అందరూ ఉదయం సాయంత్రం ముగ హాజరు వేస్తున్నారని పారదర్శకత కోసమే ఈ విధానాన్ని అమలు చేసినట్లు మున్సి పల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. హాజరు పట్టికలు లేకుండా ముఖ విధానాన్ని అమలుపరచినందుకు ఉద్యోగులు అందరూ హాజరై నమోదు అవుతుందని ఆయన తెలిపారు. సిగ్నేచర్ హాజరు పట్టిక లేకుండా మనిషి వస్తేనే హాజరు వేస్తున్నట్లు ముఖద్వారం హాజరు పట్టికను నమోదు చేసినట్లు తెలిపారు. పొద్దున సాయంత్రం హాజరు ముఖద్వారం అయితేనే వారికి డ్యూటీ చేసినట్లు అని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

## పండగ వాతవరణంలో ఇందిరమ్మ ఇండ్ల భూమిపూజ

- కాంగ్రెస్ ప్రభుత్వనీకి సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు



**సిద్దిపేట/చిన్నకోడూరు, జూలై 05 (తెలంగాణ పత్రిక):** సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జీ పూజల హరికృష్ణ ఆదేశాల మేరకు చిన్నకోడూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్ ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండల పరిధిలోని ఎల్లాయిపల్లీ గ్రామంలో శనివారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి మార్కౌట్ చేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు కార్యక్రమం నిజమైన లబ్ధిదారులకు, నిరుపేదలకు రావడం పట్ల ఒక పండగ వాతావరణంలో ముగ్గులు పోసి కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు కాంగ్రెస్ ప్రభుత్వనికి, సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షులు ఉడుతా జయంత్, ఎస్సీ సెల్ మాజీ మాజీ మండల అధ్యక్షులు నముండ్ల వినోద్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, యూత్ కాంగ్రెస్ మండల ఉప అధ్యక్షులు ఉడుతా ప్రశాంత్, మాసం శేషు, పలుమారు రాంచంద్రం గ్రామస్తులు నిమ్మల నరేష్, బద్దం సురేందర్ రెడ్డి, నాగపూరి ప్రభాకర్, సిద్దుల మల్లయ్య, ఉడుతా కుంటయ్య తదితరులు పాల్గొన్నారు

## టు యు సి ఎ ఆధ్వర్యంలో గోడ పత్రిక ఆవిష్కరణ



**నేరేడుచర్ల :బిజులై 5 (తెలంగాణ పత్రిక) :**నేరేడుచర్ల మండలం నేరేడుచర్ల గ్రామంలో టి యు సి ఏ ఆధ్వర్యంలో 9వ తారీఖున జరగబోయే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని గోడ పత్రిక ఆవిష్కరించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో టియుసిఐ జిల్లా కార్యదర్శి సయ్యద్ హుస్సేన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న నాలుగు నెలల చట్టాలను రద్దు చేయాలని పనికి తగ్గ వేతనం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తా అన్న అన్ని పథకాలను వెంటనే అమలు చేయాలని అన్ని కార్మిక సంఘాలతో కలిసి 9వ తారీఖున ఇట్టి బహిరంగ సమ్మెను విజయవంతం చేయాలని కోరుతూ గోడపత్రికను ఆవిష్కరించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో టి యు సి ఐ జిల్లా నాయకులు షేక్ రజాక్ ,హుజూర్నగర్ ఆటో యూనియన్ నాయకుడు బైరం ఆనంద్, దేవయ్య, తాలూరి లక్ష్మయ్య ,నాశయ్య కట్ట దేవయ్య, తాళ్లూరి రంగయ్య, గడ్డి శాంతయ్య, మాతాంగి విజయ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ప్రతాప రామకృష్ణ జన్మదిన వేడుకలు





**వేములవాడ, జూలై, 05, తెలంగాణ పత్రిక :**వేములవాడ బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా మాజీ అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ 65వ జన్మదినం సందర్భంగా ఉదయం రాజన్నకు 65 కొల్లగాలతో రాజన్నకు మొక్కు చెల్లించి 65 కిలోల కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్న బిజెపి కార్యకర్తలు నాయకులు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహం వద్ద 300మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది 20 మందితో రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున బిజెపి కార్యకర్తలు నాయకులు పాల్గొనడం జరిగింది.

# 6 ఏళ్లలో రూ.20 వేల కోట్లకుపైగా అభివృద్ధి పనులు చేసినా

- వీణవంక లో సిసి రోడ్లను ఎమ్మెల్యే తో కలిసి ప్రారంభించిన కేంద్రమంత్రి సంజయ్ కుమార్..
- అభివృద్ధిలో కరీంనగర్ పార్లమెంట్ ను నెంబర్ 1గా తీర్చిదిద్దడమే లక్ష్యం..
- ప్రజల అభ్యున్నతి కోసం స్థానిక ఎమ్మెల్యేలతో కలిసి పనిచేస్తున్నా...
- కేంద్ర మంత్రిగా మరిన్ని నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తా..
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్..



**వీణవంక ప్రతినిధి, జులై 5(తెలంగాణ పత్రిక).**వీణవంక మండల కేంద్రంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సీసీ రోడ్లు,బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డితో కలిసి అభివృద్ధి పనులను ప్రారంభించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రారంభించారు.గడిచిన 6 ఏళ్లలో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం రూ.20 వేల కోట్లకుపైగా నిధులను ఖర్చు చేసినట్లు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. కేంద్ర మంత్రిగా మరిన్ని నిధులు తీసుకొచ్చి కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా తీర్చిదిద్దడమే లక్ష్యం పనిచేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజల అభ్యున్నతి, సంక్షేమం కోసం రాజకీయ పార్టీలకు అతీతంగా స్థానిక ఎమ్మెల్యేలతో కలిసి పనిచేస్తున్నట్లు తెలిపారు. శనివారం ఉదయం హుజూరాబాద్ నియోజకవర్గంలో పర్యటించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కు స్థానిక బీఆర్స్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి స్వాగతం పలికారు. ఆయనతో కలిసి జాతీయ ఉపాధి పథకం కింద వీణవంకలో రూ.78 లక్షల వ్యయంతో నిర్మించిన 18 అంతర్గత సీసీ రోడ్లను, అట్లాగే జమ్మికుంట మండంలోని గంద్రపల్లి, ఇతర గ్రామాల్లో 78 లక్షల వ్యయంతో నిర్మించిన 13 అంతర్గత రోడ్లను ప్రారంభించారు. స్థానిక బీజేపీ నాయకుల నివాసాలకు వెళ్లి ముచ్చటించారు. అనంతరం బండి సంజయ్ మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. హుజూరాబాద్ నియోజకవర్గంలోని వీణవంక మండలంలో జాతీయ ఉపాధి హామీ నిధుల కింద 78 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన 18 అంతర్గత సీసీ రోడ్లున ప్రారంభించడం చాలా ఆనందంగా ఉందని, మోదీ ప్రభుత్వం రోడ్లకు అత్యధిక ప్రాధాన్యతనిస్తోంది. నేను ఎంపీగా, కేంద్ర మంత్రిగా ఉంటూ ఎక్కువ నిధులు కరీంనగర్ పార్లమెంట్ కు తీసుకొచ్చానంటే అవి రోడ్ల కోసమేనని,కరీంనగర్ పార్లమెంట్ అభివృద్ధి కోసం గత ఆరేళ్లలో మొత్తంగా 20 వేల కోట్ల రూపాయలకు పైగా నిధులు తీసుకొచ్చిన. అందులో సింహభాగం గ్రామీణ ఉపాధి హామీ, ప్రధానమంత్రి సడక్ యోజన, సీఆర్ఐఎఫ్ కార్యక్రమాల నిధులతోపాటు జాతీయ రహదారుల విస్తరణ కోసమే ఎక్కువ నిధులు తీసుకొచ్చిన. ఎందుకంటే ఏ దేశమైనా, రాష్ట్రమైనా, జిల్లా, గ్రామమైనా రవాణా సౌకర్యాలు బాగుంటేనే అవి బాగుపడతాయి. నేను 5 ఏళ్లు ఎంపీగా ఉన్నప్పుడు రెండేళ్ల కాలాన్ని కరోనా మింగేసింది. అయినా ప్రజల కోసం మోదీ ని ఒప్పించి భారీ నిధులు తీసుకొచ్చా... ఇప్పుడు కేంద్ర మంత్రిగా ఇంకా నిధులు తీసుకొచ్చే అవకాశం వచ్చిందని,మొదటిసారి ఎంపీ అయినప్పుడు బీజేపీ రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు అప్పగించడంతో రాష్ట్రమంతా తిరిగాల్సి వచ్చింది. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. కరీంనగర్ పార్లమెంట్ ను అభివృద్ధిలో నెంబర్ 1గా తీర్చిదిద్దడమే లక్ష్యంతో పనిచేస్తున్నానని, స్థానిక ఎమ్మెల్యేలందరితో కలిసి అన్ని గ్రామాలు, మండలాలను అభివృద్ధి చేస్తున్నా...అందులో భాగంగా సి ఆర్ ఐ ఎఫ్ నిధుల కింద 291 కోట్ల రూపాయలను ఖర్చు చేసి 1341 కిలోమీటర్ల మేరకు కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో రోడ్లను నిర్మించినం. అట్లాగే జాతీయ ఉపాధి హామీ పథకం కింద గత ఆర్థిక సంవత్సరంలో పార్లమెంట్ నియోజకవర్గంలో 31 కోట్ల 13 లక్షల రూపాయలు ఖర్చు చేసి రోడ్లను నిర్మించినం. మొత్తంగా జాతీయ ఉపాధి హామీ పథకం కింద ఇప్పటి వరకు దాదాపు 650 కోట్ల రూపాయల నిధులను మన పార్లమెంట్ పరిధిలో ఖర్చు చేసినం.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆశీర్వాదంతో ఎంపీగా ఎన్నికైనప్పటి నుండి ఇప్పటి వరకు కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో జాతీయ రహదారుల నిర్మాణం కోసం దాదాపు 5 వేల కోట్లకుపైగా ఖర్చు చేసినం. కరీంనగర్ నుండి వరంగల్, సిద్దిపేట నుండి ఎల్కతుర్తి నేషనల్ హైవేలను ఏ విధంగా అభివృద్ధి చేస్తున్నామో మీ అందరికీ తెలిసిందే. మరికొద్ది రోజుల్లోనే కరీంనగర్- జగిత్యాల రోడ్డ నిర్మాణ పనులను చేపట్టబోతున్నమ ని,టెండర్ల ప్రక్రియ కూడా త్వరలోనే మొదలు కాబోతోందని, ఎన్నికల వరకే రాజకీయాలు. ఎన్నికల తరువాత అభివృద్ధే మా ధ్యేయం. అభివృద్ధి, ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించే విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి పూర్తిగా సహకరించేందుకు సిద్దంగా ఉన్నాం. ముఖ్యంగా కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో స్థానిక ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజా ప్రతినిధులతో కలిసి పనిచేస్తున్నా.
ఎందుకంటే అందరం కలిసి సమిష్టిగా పనిచేస్తే ప్రజలకు మరింత మేలు చేయొచ్చనే ఉద్దేశంతోనే పార్టీలకు అతీతంగా పనిచేస్తున్నా...అందరూ సహకరించాలని, అంతిమంగా ఓట్లేసి గెలిపించిన ప్రజల అభు వ్యున్నతే ధ్యేయంగా పనిచేయాలని కోరారు.వీరి వెంట బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి,కరీంనగర్ పార్లమెంటు కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు, బిజెపి మండల అధ్యక్షుడు బత్తి నరేష్ గౌడ్, జిల్లా కార్యదర్శి నరసింహ రాజు, సమ్మీ రెడ్డి, ఆదిరెడ్డి, భాస్కరు,వినోద్, రవీందర్, మల్లారెడ్డి, శ్రీనివాస్ యాదవ్, కొమురయ్య, వెంకటేష్, సంపత్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పేరెంట్స్ ఓరియంటేషన్ డే

- తల్లిదండ్రుల సహకారం వల్లే విద్యార్థుల ప్రగతి వేగవంతం
- భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు కలిసి నడవాలి






**జమ్మికుంట జూలై 05 (తెలంగాణ పత్రిక) :**న్యూమిల్లీనియం ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ ఆధ్వర్యంలో పేరెంట్స్ ఓరియంటేషన్ డే ను శనివారం విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరై, పాఠశాల విద్యా విధానం, పిల్లల అభివృద్ధి మార్గదర్శకాలు తదితర విషయాలపై అవగాహన పొందారు. వారి ఉత్సాహం, భాగస్వామ్యం పాఠశాల అభివృద్ధిలో ముఖ్యపాత్ర పోషిస్తోందని నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్స్ వరుణ్ రెడ్డి,విశ్వనాథ్ రెడ్డి మాట్లాడుతూ..తల్లిదండ్రుల సహకారం వల్లే విద్యార్థుల ప్రగతి వేగవంతం అవుతుంది.మన పిల్లల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు కలిసి నడవాలి. ఇది మంచి మౌలిక స్థంభం అని తెలిపారు.ఈ కార్యక్రమానికి వారు పెద్దఎత్తున హాజరైనందుకు హర్షం వ్యక్తం చేశారు.చైర్మన్ తిరుపతి రెడ్డి మాట్లాడుతూ.ఓరియంటేషన్ కార్యక్రమాల ద్వారా తల్లిదండ్రులకు స్పష్టత పెరుగుతుంది. ఇది పిల్లలపై వారి దృష్టిని మరింత మెరుగుపరుస్తుంది అన్నారు.తల్లిదండ్రులు కార్యక్రమం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యా ప్రమాణాలు, పాఠశాల నిబద్ధతపై విశ్వాసం కలిగి ఉన్నామని వారు పేర్కొన్నారు.
ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో భాగస్వామ్యం అయిన టీచర్లు, సిబ్బంది, తల్లిదండ్రులకు న్యూమిల్లీనియం సంస్థ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.

## ఓటర్ లిస్టు నుండి మాజీ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబు పేరు తొలగింపు

- ఓటర్ లిస్టు నుండి పేరు తొలగిస్తూ
- గృహానికి నోటీసులు అతికించిన అధికారులు



**వేములవాడ, జూలై,05, తెలంగాణ పత్రిక :** మాజీ ఎమ్మెల్యే రమేష్ బాబు ఓటర్ లిస్టు నుండి ఓటు హక్కును తొలగిస్తూ స్వగృహానికి ఎలక్షన్ రిటర్నింగ్ అధికారి సిబ్బంది నోటీసులు అతికించారు.గత కొన్నీ రోజుల క్రితం పౌరసత్వ వివాదం కేసులో ఉన్నత న్యాయస్థానం భారతదేశ పౌరుడు కాదు అని జర్మనీ పౌరుడు అని నిర్ధారిస్తూ న్యాయస్థానం తీర్పు ఇచ్చిన విషయం విధితమే.2009 లో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చెన్నమనేని రమేష్ బాబు భారతీయుడు కాదని అతను అక్రమ మార్గాల ద్వారా ఓటర్ జాబితాలో పేరు నమోదు చేసుకుని ఓటు హక్కు పొందాడని దానిపై న్యాయస్థానాన్ని ఆశ్రయించగా విచారణ చేపట్టి రమేష్ బాబు భారతీయ పౌరుడు కాదని జర్మనీ పౌరుడు అని న్యాయస్థానం తీర్పు ఇవ్వడం జరిగింది.
గతంలో 2013 లో హై కోర్టు రమేష్ బాబు ఓటర్ జాబితాలో అక్రమంగా తన పేరును నమోదు చేసుకున్నట్లుగా తీర్పు ఇవ్వడం జరిగింది.రాష్ట్ర హైకోర్టు చెన్నమనేని రమేశ్ బాబు జర్మనీ పౌరుడైనని నిర్ధారించినందున ఎన్నికల ఓటర్ జాబితా నుండి ఫామ్ 7 ప్రకారం పేరును తొలగిస్తామని ఏమైనా అభ్యంతరాలు ఉంటే జూలై 02 తేదీ లోపు సమాధానం ఇవ్వాలని వేములవాడలోని నివాసానికి ఇటీవల నోటీస్ అంటించిన రెవెన్యూ అధికారులు.ఎలాంటి అభ్యంతరాలు తెలుపకపోగా శనివారం రమేష్ బాబు పేరును ఓటర్ జాబితా నుండి పేరు ను తొలగిస్తూ రమేష్ బాబు నివాసానికి నోటీస్ అధికారులు అంటించారు.

## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని కలిసిన మాజీ ఎంపీ సోయం బాపూరావు



**తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ - జులై 05 :-**తెలంగాణ రాష్ట్ర సమాచార, రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని మాజీ ఎంపీ సోయం బాపూరావు మంత్రి చాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి సత్కరించారు. అనంతరం బోథ్ నియోజవర్గానికి అదనంగా 500 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చెయ్యాలని మంత్రి కి మాజీ ఎంపీ సోయం బాపూరావు కోరగా మంత్రి సానుకూలంగా స్పందించారు. దింతో మంత్రి పొంగులేటి కి రాష్ట్ర ప్రభుత్వానికి బోథ్ నియోజవర్గ ప్రజల తరపున మాజీ ఎంపీ సోయం బాపూరావు కృతజ్ఞతలు తెలిపారు.మంత్రిని కలిసిన వారిలో మాజీ ఎంపీ సోయం బాపూరావు కుమారుడు సోయం వెంకటేష్ తదితరులు ఉన్నారు.

## తొలి ఏకాదశి శుభాకాంక్షలు మాజీ ఎంపీ నామ



**తెలంగాణ పత్రిక జులై 5 (ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో) :**తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా తెలుగు ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని బిఆర్ఎస్ మాజీ లోక్ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు శనివారం నాడు మీడియా కు ప్రకటన విడుదల చేసారు. ఇది తెలుగు సంప్రదాయాల్లో ముఖ్యమైన ఆధ్యాత్మిక పర్వదినమని, పవిత్రతకు ప్రతీకగా పరిగణించబడే ఈ రోజున ఉపవాస దీక్ష, ధ్యానాలు చేయడం ద్వారా మనస్సుకు ప్రశాంతతను కలుగుతుందన్నారు. ఈ రోజు "పేలాల పండుగ"గా కూడా ప్రసిద్ధి చెందిందని, మన ఆచారాలను పాటిస్తూ సత్యము, శాంతి, సేవా మార్గంలో ముందుకు సాగాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరిలో ధర్మబద్ధమైన ఆలోచనలు, సత్సంకల్పాలు కలిగించాలని, ఆధ్యాత్మిక చింతనతో పాటు సమాజంలో సేవా భావనను పెంపొందించుకోవాలన్నారు. కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేసి, సంస్కృతి, సంప్రదాయాల పట్ల యువతలో అవగాహన పెంపొందించాలన్నారు. భగవంతుడి అనుగ్రహంతో ప్రతి ఒక్కరికీ ఆరోగ్యాన్ని, ఐశ్వర్యాన్ని, ఆనందం లభించాలని ఆకాంక్షించారు.

## కూచిపూడిలో గిన్నిస్ బుక్ రికార్డు సాధించిన బాలికలను సత్కరించిన కేంద్ర మంత్రి సంజయ్ కుమార్..



**వీణవంక ప్రతినిధి, జులై 5(తెలంగాణ పత్రిక):** వీణవంక మండల కేంద్రానికి చెందిన బిజెపి మండల అధ్యక్షులు బత్తిని నరేష్ కుమార్తె బత్తిని సహశ్రీ, , వేముల సరివిక, కాసర్ల లాస్య, గత సంవత్సరం హైదరాబాద్ గచ్చిబౌలిలో నిర్వహించిన కూచిపూడి నృత్య ప్రదర్శనలో ముగ్గురు పిల్లలు ఒకే నృత్యంతో అందరినీ ఆశ్చర్యపరచడం జరిగింది.కూచిపూడి కి ఉన్నటువంటి ప్రత్యేకతను , ప్రదర్శించినందుకు ముగ్గురు పిల్లలు , గిన్నిస్ వరల్డ్ రికార్డులో స్థానం సంపాదించు కోవడం గమనార్వం అన్నారు.వీణవంక మండలానికి పేరు ప్రఖ్యాతలు తీసుకువచ్చారని కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు కేంద్ర హెూం సహాయ మంత్రి బండి సంజయ్ , స్థానిక ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చిన్నారులను శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా గిన్నిస్ బుక్ రికార్డు వారు ఇచ్చిన పత్రాన్ని మెడల్ ను అందించడం జరిగింది. ఈ కార్యక్ర మానికి బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి , పార్లమెంట్ కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు , నరసింహ రాజు, మాడుగురి సమ్మీ రెడ్డి, ఆదిరెడ్డి, భాస్కర్, వినోద్, ఎనగంటి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

RNI No. APTEL/2008/23088
తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్
Epaper.Telanganapatrika.in



## రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు పెండింగ్ లో ఉన్న బకాయిలు చెల్లించకపోవడం సిగ్గుచేటు

■ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కళ్యాణ్ కుమార్




**గంభీరావుపేట తెలంగాణ పత్రిక జులై 5 :** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కళ్యాణ్ కుమార్ భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న 8000వేల కోట్లపైగా స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం చేపట్టారు అనంతరం కళ్యాణ్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు గడిచి పోతున్న విద్యారంగ%శీ% లో మార్పు రాలేదన్నారు సీఎం రేవంత్ రెడ్డి స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేస్తామని పదే పదే మీడియా తో చెప్పి మీడియా వరకే పరిమితం చేసాడు కానీ... పెండింగ్లో ఉన్న బకాయిలు విడుదల చెయ్యకపోవడం సిగ్గు చేటు...పేద మధ్య తరగతి విద్యార్థులు స్కాలర్ షిప్స్ ఫీజు రీయింబర్స్మెంట్ పై ఆధారపడి చదువుకుంటే ఇప్పటివరకు విద్యార్థులకు సర్టిఫికెట్స్ ఇవ్వాలెనీ పరిస్థితిలో యాజమాన్యాలు ఉన్నారు....బకాయిలు విడుదల చెయ్యలేక రాష్ట్ర ప్రభుత్వ%శీ% నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తుంది స్కాలర్షిప్ ఫీజ రియంబర్స్మెంట్ త్వరగా విడుదల చేయాలి లేని పక్షంలో పెద్ద ఎత్తున విద్యార్థుల పక్షాన ఆందోళన కార్యక్రమాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు పై చదువుల కోసం కౌన్సెలింగ్ హాజరైయెందుకు సర్టిఫికెట్స్ ఇబ్బందుల గురి చేసే కళాశాలలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారుఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కన్వీనర్ సాయిచరణ్. రాజు. భారత్. తేజ రంగం కళశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## సిస్టమేటిక్ సర్వేలో బిఎల్వోల పాత్ర కీలకం హుజురాబాద్ ఆర్డీఓ రమేష్ బాబు





**వీణవంక ప్రతినిధి, జులై 5( తెలంగాణ పత్రిక) :** వీణవంక మండలంలోని 26 గ్రామాలకు సంబంధించిన పోలింగ్ బూత్ లెవెల్ అధికారులకు, సూపర్వైజర్లకు సిస్టమేటిక్ సర్వేలో భాగంగా శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హుజురాబాద్ ఆర్ డి ఓ రమేష్ బాబు హాజరై, ఎల్ఈడి స్క్రీన్ పై ఎన్నికల నియమావళిని, సిస్టమాటిక్ సర్వేను వరించారు.అనంతరంవారుమాట్లాడుతూ..ప్రతి గ్రామంలోని పోలింగ్ బూత్ పరిధిలో బిఎల్వోల పాత్ర కీలకమని, ఫామ్ 6, 6ఏ, 7,8 పై వివరిస్తూ,ప్రతి పోలింగ్ బూత్ పరిధిలో నిష్పక్షపాతంగా, సిస్టమాటిక్ సర్వేను తప్పులు దొరలకుండా, ప్రతి ఇంటిలోని కుటుంబ సభ్యులు ఒకే పోలింగ్ లో వచ్చే విధంగా, జెండర్, ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని గణనీయంగా చేపట్టి, మార్పు,చెరుపులతో పటిష్టమైన ఓటర్ లిస్టును తయారుచేసి, రాబోయే ఎన్నికలకు బిఎల్వోలుగా సంసిద్ధంగా ఉండాలని, భారత ఎన్నికల సంఘం సూచించిననియమాలకాధారంగా, సూచనలు, సలహాలు పాటించాలని బిఎల్ఓ లకు, సూపర్వైజర్లకు దిశా నిర్దేశం చేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో డీటీ నిజాముద్దీన్,ఎలక్షన్ డిటి సాయి కృష్ణ, సీనియర్ అసిస్టెంట్ లక్ష్మారెడ్డి,రెవెన్యూ ఇన్స్పెక్టర్లు రవి, నరసయ్య,కంప్యూటర్ ఆపరేటర్ ఖాసిం సూపర్వైజర్లు, బిఎల్వోలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములు అక్రమ తవ్వకాలు

- సమాచారం ఇచ్చిన పట్టుకొని రెవిన్యూ గిరిధవార్
- మట్టి మాఫియా రెవెన్యూ అధికారులు మొలకత్
- దమ్మపేట రెవెన్యూ కార్యాలయంలో తవ్వకాలపై ఒప్పందాలు
- అక్రమాలపై నిఘా పెట్టాలంటున్న ప్రజలు








**అశ్వారావుపేట జులై 5 (తెలంగాణ పత్రిక) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం లోని దమ్మపేట మండలంలోని అర్ధరాత్రి నుండి దర్జాగా అక్రమ ఎర్రమట్టి తవ్వకాలు భారిస్థాయిలో కొనసాగుతున్నాయి. ఇట్టి సమాచారాన్ని రెవెన్యూ శాఖకు ఇవ్వటం తదుపరి వారి మరల మట్టి మాఫియా కి అందించటం వారు సంఘటన ప్రదేశము నుండి యంత్రాలను తరలించటం సర్వసాధారణమైంది. అంతేకాకుండా మండలంలోని మట్టి తోలకాలు స్థానిక రెవెన్యూ కార్యాలయంలోని కొందరు అధికారులతో ఒప్పందాలు కుదుర్చుకోవడంతో మట్టి దొంగలను అరికట్టలేకపోతున్నారని తెలుస్తుంది. అంతేకాకుండా మందలపల్లి దమ్మపేట వంటి ప్రాంతాలకు చెందిన మట్టి మాఫియాతో రెవెన్యూ అధికారులు ముందుగానే మలాకత్ కావడంతో ఇటువంటి పరిస్థితి దాపరిస్తుందని తేటతెల్లమవుతుంది. కాకుండా ఎర్ర మట్టి నర్సరీలకు తరలించి కోట్ల రూపాయల వ్యాపారాలను కొందరు చేస్తున్నారని దీనికోసం ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పేరుతో అర్ధరాత్రి నుండి అక్రమంగా ప్రభుత్వ భూములలో జెసిపిల యంత్రాలతో ఎర్రమట్టి తవ్వకాలు కొనసాగించటం ఎవరన్నా ప్రశ్నిస్తే ఇందిరమ్మ ఇళ్ల కని సమాధానం చెప్పటం దినచర్యగా మారుతున్నట్లు తెలుస్తుంది. నర్సరీలోని మొక్కలకు ఎర్రమట్టి ప్రధానం రావటంతో ఇటువంటి దందాను కొనసాగించడంతో అధికారులు కూడా చూసి చూడనట్లుగా వ్యవహరించటం దీనిపై ప్రజలు అధికారులు తీరును తప్పుపడుతున్నారు. ప్రభుత్వం మారిన అధికారులు తీరు మాత్రం మారడం లేదని కోట్ల రూపాయల ఎర్ర మట్టి ఇతర ప్రాంతాలకు ఎగుమతి పేరుతో తరలించి కొందరు గిరిజనేతరులు కోట్లు గడిస్తున్నారని దీనిని అరికట్టాల్సిన శాఖ పట్టీ పట్టనట్లుగా వ్యవహరించటం పై సర్వత్ర విమర్శలు చోటు చేసుకుంటున్నాయి. విషయాన్ని కొందరు మీడియా మిత్రులు అక్రమ మట్టి తవ్వకాల సమాచారాన్ని రెవెన్యూ అధికారులకు చేరవేయడంతో ముందుగా సిబ్బంది మట్టి మాఫియా కి చరవాణి ద్వారా సమాచారం ఇవ్వటం వారు అక్కడి నుంచి తొలగిపోవడం నిత్యం జరుగుతున్న సంఘటనలే! రెవెన్యూ కార్యాలయంలోని కొందరు అధికారులు సంవత్సరాల కొద్ది బదిలీలు లేకపోవడం కార్యాలయంలోని దిష్ఠవేసి ఉండటంతో మట్టి మాఫియా తో సత్య సంబంధాలు భారీ స్థాయిలో ఏర్పాటు చేసుకోవటం వల్ల ఏ అధికారి వచ్చిన మాఫియా తమ పనులను యదేచ్చగా కొనసాగిస్తున్నారని మండలంలో ప్రజలలో గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ఉన్నత స్థాయి అధికారులు స్పందించి ఇటువంటి అధికారులను తక్షణమే బదిలీ చేస్తే మట్టి మాఫియా ఆగడాలు కొంతమేరకు నిషేధించబడతాయని అలాగే సమాచారం ఇచ్చిన వెంటనే స్పందిస్తే జెసిపిలు మరియు ట్రాక్టర్లు పట్టుబడే అవకాశం ఉన్నప్పటికీ స్థానిక రెవెన్యూ గిరిధవార్ పై స్థాయి అధికారికి పారిపోయారని చెప్పటం ప్రశ్నార్థకంగా ఉన్నట్లు తెలుస్తుంది.

ఇట్టి విషయంపై స్థానిక రెవెన్యూ తాసిల్దార్ భగవాన్ రెడ్డి ని చరవాణి ద్వారా సమాచారం అడగగా ఎర్రమట్టి తోలకాల సంఘటన స్థలానికి మా అధికారి అయిన గిరిధావార్ చేరుకోగా జెసిపిలు ట్రాక్టర్లు మారిపోవటం జరిగిందని మా అధికారితో పాటు స్థానిక పోలీస్ కానిస్టేబుల్ సైతం వెళ్లారని దీనిపై స్టేషన్ నందు అక్రమ మట్టి తవ్వకాలపై ఫిర్యాదు చేయడం జరిగిందని రాబోయే కాలంలో ఇలాంటి అక్రమాల తవ్వకాలపై పూర్తిగా నిషేధం జరిపిస్తామని తెలపడం జరిగింది.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

■ రాయికల్ మున్సిపల్ మాజీ చైర్మన్ ,చార్టెడ్ ప్రెసిడెంట్ లయన్ మోర హనుమాండ్లు







**రాయికల్ జూలై 5 (తెలంగాణ ప్రతిక):** జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలో లయన్ డిస్టిక్ 320జి ఏర్పాటు అయి పది సంవత్సరాలు అవుతున్నందున డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ సింహారాజు కోదండ రాములు పిలుపు మేరకు దశాబ్ది ఉత్సవాలు పురస్కరించుకొని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు లయన్ కొత్తపెల్లి రంజిత్ కుమార్ న్యాయవాది ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటారు. ప్లాస్టిక్ నియంత్రణలో భాగంగా జూట్ బ్యాగులు పంపిణీ అనంతరం రైతు దినోత్సవం సందర్భంగా రైతులకు సన్మానించారు. యాచకులకు అల్పాహార పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బొడుగం అంజిరెడ్డి, ట్రెజరర్ బెక్కం తిరు పతి, ఉపాధ్యక్షులు వాసం స్వామి, డిసీలు బత్తిని భూమయ్య, మ్యాకల రమేష్ ,కాటిపల్లి రాంరెడ్డి మరియు లయన్స్ క్లబ్ సభ్యులు దాసరి గంగాధర్, వాసం ప్రసాద్, నిమ్మల వెంకట్ రెడ్డి, కటకం కళ్యాణ్, కొమ్ముల ఆదిరెడ్డి ,సుదవేణి మురళి, బొమ్మ కంటి నవీన్ ,సాంబారు శ్రీను, మోర రామ్మూర్తి, మోసారపు శ్రీకాంత్, ల్యాబ్ టెక్నీషియన్ మోసారపు సంతోష్ పాల్గొన్నారు.

# వాంకిడిలో "పార్కింగ్ పరేషాన్"

■ చేతులు ఎత్తేసిన సంబంధిత అధికారులు

■ ఇబ్బంది పడుతున్నా మండల వాహనదారులు



**వాంకిడి జూలై 05 (తెలంగాణ పత్రిక):-** మండల కేంద్రము లోవాహనదారుల పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. పార్కింగ్ కు సరైన స్థలం లేక వాహనదారులు తీవ్ర ఇబ్బంది కి గురి అవుతున్నారు.రోడ్డు ను నిర్మించిన సంస్థ డి.బి.ఎల్ వాళ్ళు సంఖ్య 363 విశాలమైన జాతీయ రహదారి మరియు ఇరువైపులా సర్వీస్ రోడ్ల నునిర్మిం చారు కాని వాహనాల పార్కింగ్ కు సరైన స్థలాన్ని కేటా యించడం లో మాత్రం విఫలం అయ్యారు . రోడ్డు కోసం స్థలాన్ని సేకరిండం లో డి. బి.ఎల్. సివిల్ ఇంజనీయర్లు విఫలం అయ్యారు.సర్వీస్ రోడ్డుకు సరిపడ స్థలాన్ని సేకరించారు కాని పార్కింగ్ కు మాత్రం తగినంత స్థలాన్ని సేకరించ లేదని అందుకే, వాహనాల పార్కింగ్ కు ఇన్ని సమస్యలు వస్తున్నాయి అని మండల వాసులు వాపోతున్నారు.మండల కేంద్రంలోని బస్సులు ఆగే స్థలం నుంచి ఇరువైపులా సర్వీస్ రోడ్డు కు ఇందిరానగర్ వరకు వాహనాలు పార్కింగ్ చేయడానికి ఎక్కడ అవకాశం లేదు.కావున వాహనదారులు కిరణ దుకాణాల, బేకరీల ,పండ్లు కూరగాయల,పాన్ టేలాల వద్ద రోడ్డుపైన తమ వాహనాలను పార్కింగ్ చేస్తున్నారు. వాహనాలను నిలిపి వేసి దుకాణం లో ఏవైనా వస్తువులు , కిరణ దుకాణం లో సరకులు కొనుగోలు చేయడానికి వెళ్ళి వచ్చే వరకు పోలీస్ అధికారులు తమకు తెలియకుండానే వాహనాలకు చలాన్లు విధిస్తు న్నారని ,మా గోడు ఎవరికి చెప్పేటట్టు లేదని ,రోడ్డు నిర్మించిన డి.బి.ఎల్ సంస్థ వాళ్ళు చేసిన తప్పుకు మేము శిక్షను అనుభ విస్తున్నాం అని మండల వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నా రు.ఇదే కాకుండా సర్వీస్ రోడ్డు పక్కన చిరు వ్యాపారస్తులు తోపుడు బండ్ల మీద కూరగాయలు,పండ్లు , మిర్చి బజ్జిలనుపువ్వులను, పాన్ టేల లను ఏర్పాటు చేసుకొని ఖర్రాలు ,గుట్కాలు ఇతర వస్తువులను విక్రయిస్తున్నారు. దాని తో రోడ్డు ఇంకా ఇరుకుగా మారింది. రోడ్డు పై ట్రాఫిక్ జామ్ అయ్యి వాహన దారులకు ,పాదచారులకు మరింత ఇబ్బందిగా అవుతున్నది. గురువారం వార సంత రోజున పరిస్థితి మరి దారుణం గా ఉంటుంది.ఆ రోజు సంతకు మండలం లోని గ్రామస్తులు వేల సంఖ్యలో మండల కేంద్రానికి సంతకు వస్తారు.ఇంకా వేరువేరు మండలం, రాష్ట్రాల నుంచి కూడా చిన్న, చిన్న వ్యాపారస్తులు వచ్చి సర్వీస్ రోడ్డు పక్కనే కూర గాయాల,పండ్ల దుకాణాల మధ్యలో తమ దుకాణాలను ఏర్పాటు చేసి వాహన దారులకు వాహనాలు నిలపడానికి మరియు కనీసం పాదచారులకు నడవడానికి కూడా స్థలం లేకుండా చేస్తున్నారు.తద్వారా ఆ రోజు ట్రాఫిక్ సమస్య మరింత జటిలం అవుతున్నది. బస్సులు,లారీలు,ఆటోలు ఇంకా ఏవైనా పెద్ద వాహనాలు వస్తె ఆ వాహనాలకు అక్కడినుండి వెళ్ళడానికి నరక యాతన అనుభవించాల్సి వస్తుంది.కావున ఇకనైనా మండల కేంద్రం లో పార్కింగ్ సమస్యకు ప్రత్యామ్నాయ మార్గాన్ని చూపాలని,చిరు వ్యాపారస్తులకు ఇక్కడ కాకుండా ఇంకో దగ్గర వ్యాపారం చేయడానికి స్థలాన్ని కేటాయించాలని రోడ్డు పక్కనే వాహనాలు నిలపివేయకుండ,రోడ్డుపై ట్రాఫిక్ నిలప కుండా చర్యలు తీసుకోవాలని, వాహనదారులు సంబంధిత మండల అధికారులను మరియు డి బి ఎల్ పరిశ్రమ అధికారులను కోరుకుంటున్నారు.

## ఇండియా టీం కి ఆడాలి

■ చైతన్య శ్రీ ని సన్మానించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు గారు



**సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జూలై 05 (తెలంగాణ పత్రిక):** జాతీయ స్థాయి అండర్ 17 ఫుట్బాల్ టీం ప్రాబబుల్స్ కు ఎంపిక అయిన సిద్దిపేట ఫుట్ బాల్ క్లబ్ క్రీడాకారిణి చైతన్యశ్రీ ని శనివారం మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు ఘనంగా సన్మానించారు. ఈ సందర్బంగా జాతీయ మహిళా ఫుట్ బాల్ టీం లో ఎంపికయి సిద్దిపేట పేరు నిలబెట్టాలని ఆకాంక్షించారు. ఈ సందర్బంగా ఆమెకు అల్ ది బెస్ట్ చెప్పారు. కార్యక్రమంలో సిద్దిపేట ఫుట్ బాల్ కోచ్ అక్బర్ నవాబ్, సిద్దిపేట ఫుట్ బాల్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ సాజిద్, చైతన్య శ్రీ తండ్రి రాము తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలి

■ ఎస్ఎఫ్ఐ జమ్మికుంట మండల కమిటీ




**జమ్మికుంట జూలై 05 (తెలంగాణ పత్రిక) :** ఎస్ఎఫ్ఐ జమ్మికుంట మండల కమిటీ ఆధ్వర్యంలో మండల తాసిల్దార్ కార్యాలయంలో ఎవరు అందుబాటులో లేకపోవడం వలన నోటీసు బోర్డ్ వినతిపత్రాన్ని ఉంచి నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు సిద్ధిక్, జిల్లా కమిటీ సభ్యులు సందేశ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మూడు సంవత్సరాల నుండి విద్యార్థులకు రావలసిన స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ రాక విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారు అని అన్నారు. రియంబర్స్మెంట్ బకాయిలు రాకపోవడం వల్ల కళాశాల యజమాన్యాలు విద్యార్థులకు రావలసిన సర్టిఫికెట్స్ ను ఇవ్వకుండా ఇబ్బందులు గురిచేస్తున్న పరిస్థితి ఉంది. కావున ఎలాంటి ఆంక్షలు లేకుండా విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వాలని ఎస్ఎఫ్ఐగా డిమాండ్ చేయడం జరుగుతుంది.అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పెండింగ్ స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని జరిగింది. ఈ కార్యక్రమంలో మహేష్, సందీప్, రక్షక్,నవదీప్,తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో యూరియా కొరత కేంద్ర ప్రభుత్వ వివక్షనే

■ జిల్లా కాంగ్రెస్ నేత సాయిలి ప్రభాకర్



**వరంగల్ జిల్లా జులై 05 తెలంగాణ పత్రిక వరంగల్ జిల్లా. గీసుగొండ మండలం :** కేంద్ర ప్రభుత్వం నుంచి యూరియా మన రాష్ట్రానికి రావలసిన యూరియా ఏప్రిల్ మే. జూన్. నెలలకు గాను కేంద్రం 5 లక్షల టన్నుల యూరియా కేటాయించగా అందులో కేవలం 3 లక్షల టన్నులు మాత్రమే ఇవ్వగా తెలంగాణ రాష్ట్రంలో రైతులకు యూరియా కొరత ఏర్పడిందని జిల్లా కాంగ్రెస్ నాయకుడు బీసీ నేత. సాయిలి.ప్రభాకర్ అన్నారు యూరియా ఎరువులు కేంద్ర ప్రభుత్వ పరిధిలోవి కాబట్టి ఇప్పటికైనా బిజెపి కేంద్ర మంత్రులుగా ఉన్న బండి సంజయ్ కిషన్ రెడ్డి రాష్ట్రంలో బిజెపి ఎంపీలు కేంద్రంతో మాట్లాడి రాష్ట్రంపై వివక్ష వేడి రైతులకు సరిపడా యూరియా అందించాలని లేనిపక్షంలో ప్రజా రైతు ఆగ్రహానికి గురికవలసిన పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు ఎరువుల కొరత కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ఏర్పడింది దీన్ని రాష్ట్ర ప్రభుత్వం పై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు కానీ ప్రజలు ఎవరు నమ్మరనిదీనిపై ఇప్పటికే రాష్ట్ర సంబంధిత వ్యవసాయ శాఖ మంత్రి పలుసార్లు కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్రంలో ఉండబడిన కేంద్ర మంత్రులు బండి. సంజయ్ కిషన్ రెడ్డి బిజెపి ఎంపీలకు పలుసార్లు రాతపూర్వకంగా విజ్ఞప్తి చేయడం జరిగింద ఇది మనం పత్రికలలో చూస్తూనే ఉన్నాం బిజెపి ఎంపీ డీకే అరుణ కాంగ్రెస్ నిర్లక్ష్యంతోనే యూరియా కొరత ఏర్పడిందని అనడం సరైనది కాదని మీ ప్రభుత్వ తప్పిదాన్ని ఇతర పార్టీల మీద రుద్దడం సరైనది కాదన్నారు ఇప్పటికైనా రాష్ట్రంలో ఉండబడే కేంద్ర మంత్రులు బిజెపికి సంబంధించిన ఎంపీలు అందరూ కేంద్రంతో మాట్లాడి రైతులకు సరిపడా ఎరువులను అందించాలని ప్రభాకర్ డిమాండ్ చేశారు

## ఆయిల్ ఫామ్ మొక్కలపై రైతులకు అవగాహన




**గంభీరావుపేట తెలంగాణ పత్రిక జులై 5 :** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామంలో ఆయిల్ ఫామ్ మెగా ప్లాంటేషన్ డ్రైవ్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించి ఆయిల్ ఫామ్ మొక్కలు నాటారు జిల్లా ఉద్యానవని అధికారి లత మాట్లాడుతూ జిల్లాలో 2102 ఎకరాల పైగా ఆయిల్ ఫామ్స్ సాగు అవుతుంది గంభీరావుపేట మండలంలో ఇప్పటివరకు 128 ఎకరాల్లో సాగు అవుతుంది ఈ సంవత్సరం 2000 ఎకరాలతో లక్ష్యంతో ముందుకు వెళుతున్నాము పంటకు మద్దతుగా ప్రభుత్వం సహాయం ప్రకటించాలని కోరారు నర్సరీలో ఒక్కో ఆయిల్ మొక్క ధర 193 రూపాయలు ఉండగా కేవలం 20 రూపాయలకు మాత్రమే ప్రభుత్వం అందిస్తుంది పంట నిర్వాహణ ఖర్చులకోసం ఎకరాకు 4200 చొప్పున నాలుగేళ్ల పాటు ప్రోత్సాహకంగా అందించబడుతుంది నమ్మకమైన హామీ ప్రభుత్వం బైబ్యాక్ అగ్రిద్వారా రైతుల ఉత్పత్తిని నేరుగా కొనుగోలు చేస్తుంది. ప్రతినెల పారదర్శకంగా ధరను ప్రభుత్వమే నిర్ణయిస్తుందనీ అధికారి లత పేర్కొన్నారు,ఈ కార్యక్రమంలో వేములవాడ డివిజన్ అధికారి లోకేష్, వ్యవసాయ అధికారులు సాయి తేజ, ప్రవీణ్, ప్రీయూనిక్ మేనేజర్ ప్రేమ్ సాయి రెడ్డి, ఆఫీసర్ హరీష్, రైతులు కమలాకర్ రెడ్డి, రంగారావు తదితర రైతులు పాల్గొన్నారు

## మిత్రుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



**తెలంగాణ పత్రిక,చిట్యాల, :** మండలంలోని కైలాపూర్ గ్రామానికి చెందిన సకినాల కుమారస్వామి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. కాగా మృతుని సోదరుడు రాకేష్ మిత్రులంతా కలిసి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అంతేకాకుండా మిత్రులంత కలిసి జమ చేసిన నగదు రూ.40వేలను మృతుని దశదినకర్మ రోజు బాధిత కుటుంబ సభ్యులకు అందజేసి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసానిచ్చారు. జీవితంలో ఎంతో మంది మీకు మేమున్నాం అని చెప్తుంటారు.. కానీ ఆచరణలో నిలిచేది ఎంతమంది? అలా నిలిచేవారే నిజమైన స్నేహితులనీ పలువురు మిత్రులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మిత్ర బృందం పాల్గొన్నారు.

# జులై 9న కామ్రేడ్ లింగంపల్లి బిక్షపతి గారి సంస్మరణ సభను జయప్రదం చేయండి

- సిపిఎం మండల కార్యదర్శి గుండ గాని మధుసూదన్ పిలుపు



**డోర్నకల్ జులై 05(తెలంగాణ పత్రిక)** :మరిపెడ మండలంలోని ఎల్లంపేట గ్రామంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు ప్రజా ఆయుర్వేద వైద్యుడు అభ్యుదయవాది పార్టీ మాజీ మండల కమిటీ సభ్యులు కామ్రేడ్ లింగంపల్లి బిక్షపతి 29/06/2025 రోజున మరణించిన విషయం అందరికీ విధితమే, వారి సంస్మరణ సభను జూలై 9న ఎల్లంపేట గ్రామంలో నిర్వహించడం జరుగుతుంది, ఈ కార్యక్రమానికి పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కామ్రేడ్ జి నాగయ్య , పార్టీ జిల్లా కామ్రేడ్ సాదుల శ్రీనివాస్ , ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారు కామ్రేడ్ లింగంపల్లి ఎల్లంపేట గ్రామానికి పార్టీ తరఫున చేసిన అనేక త్యాగాలను ఆయన చేసినటువంటి కృషిని ఈ మండల గ్రామ నాయకులకు అదే విధంగా వారి బంధుమిత్రులకు కుటుంబీకులకు వివరించనున్నారు, కాబట్టి పార్టీ నాయకులు సభ్యులు వారి అభిమానులు కుటుంబీకులు బంధుమిత్రులు ఉదయం 9 గంటల వరకి ఎల్లంపేట గ్రామానికి సభా ప్రాంగణానికి రాగలరని తెలియజేస్తున్నాము.ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు బాణాల రాజన్న ఎల్లంపేట పార్టీ శాఖ కార్యదర్శి వీరింకులు బిక్షపతి కుమారుడు లింగంపల్లి దయానంద ,విక్రమ్, పురుషోత్తం యాకన్న, చెన్నబోయిన లాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# డ్రమ్స్ సీడర్ ద్వారా వరి విత్తనాలు వేసే పద్ధతిని రైతులకు అవగాహన కల్పించారు

- రైతులు యాంత్రికరణ వ్యవసాయం వైపు దృష్టి సారించాలని
- వెల్దుర్తి మండల వ్యవసాయ అధికారి ఝాన్సీ



**వెల్దుర్తిమండల ప్రతినిధి,జులై,05 (తెలంగాణ పత్రిక):**డ్రం సీడర్ ద్వారా రైతులకు సమయం డబ్బు ఆదా అవుతుందని వెల్దుర్తి మండల వ్యవసాయ అధికారి ఝాన్సీ సూచించారు. మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం ఎల్కపల్లి గ్రామంలో శనివారం డ్రమ్స్ లీడర్ ద్వారా వరి విత్తనాలు వేసే పద్ధతిని అవగాహన కల్పించారు. రైతులు యాంత్రికరణ వ్యవసాయం వైపు దృష్టి సారించాలని, తద్వారా సమయం, డబ్బు ఆదా అవుతుందని, కూలీల కొరత తీరుతుందని తెలిపారు. తోట నరసింహులు అనే రైతు వ్యవసాయ క్షేత్రంలో ఐదు ఎకరాల విస్తీర్ణంలో వరి విత్తనాలు వేశారు. ఎకరాకు 12 కిలోల నుంచి 16 కిలోల దాన్యం మాత్రమే ఉపయోగించవచ్చని, రెండు రోజులు వరి విత్తనాలు నానబెట్టిన తర్వాత చిన్నగా మొలకలు రావడం మొదలుపెట్టడంతో డ్రమ్స్ లీడర్ ద్వారా విత్తనాలు వేసుకోవాలని సూచించారు. ఎకరాకు పదివేల వరకు ఆదా చేసుకోవచ్చు అని రైతుకు సమయం కూడా ఆదా అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు మజీద్ అలీ, వందన, ఉత్తంకుమార్, సాయి కిరణ్, రైతులు తోట నరసింహులు, సంజీవరెడ్డి పాల్గొన్నారు

# అమాయకులను ఇబ్బందులు పెడితే సహించబోము

- స్వయంగా రోడ్డుపై బైఠాయించి అటవీ అధికారులను వెనక్కి పంపిన ఎమ్మెల్యే అనిల్ జాధవ్
- కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి మానుకోవాలి
- అధికారులు మాట్లాడే పద్ధతి మార్చుకోవాలి
- బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్





**తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ - జూలై 05** :-ఇచ్చోడ మండలంలోని కేశవ్ పట్నం, బాబ్జి పెట్ పోడు రైతులను అటవీ అధికారులు గత కొన్ని రోజులుగా ఇబ్బందులు పెడుతున్న విషయం రైతులు ఎమ్మెల్యే అనిల్ జాధవ్ దృష్టికి తీసుకెళ్లారు. శనివారం రోజు బాబ్జి పెట్ వద్ద ఎమ్మెల్యే అనిల్ జాధవ్ స్వయంగా రైతులతో రోడ్డుపై బైఠాయించారు. రైతుల రోధనను విని వచ్చేది మన కేసీఆర్ ప్రభుత్వమే అందరికి పోడు పట్టాలు అందిస్తామని అన్నారు. అటవీ అధికారులకు మాట్లాడుతూ పోడు రైతులను ఇబ్బందులు పెడితే సహించబోమని అవసరం అయితే రైతుల కోసం ఎంతకైనా తెగిస్తామని అన్నారు. వెంటనే రైతులను ఇబ్బందులు పెట్టడం మానేసి వెనక్కి వెళ్లిపోవాలని మండలించారు. అటవీ అధికారులు వినని యెడల రోడ్డుపైనే ఎమ్మెల్యే బైఠాయించారు. అనంతరం అధికారులను వెనక్కి పంపారు. తమ కోసం రోడ్డుపై బైఠాయించిన ఎమ్మెల్యేపై పోడు రైతులు హర్షం వ్యక్తం చేశారు.

# గ్రామీణా ప్రాంత విద్యార్థులకి బాసటాగా దోసిలి ఫౌండేషన్



**మేడిపల్లి-భీమారం (తెలంగాణ పత్రిక) జూలై 5** : వేములవాడ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చొరవతో సాకారం అయినా మేడిపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలకి అవసరమైనా సంస్థగత నిధి(కార్పస్ ఫండ్) కోసందోసిలి ఫౌండేషన్ ద్వారా ₹50,000 మొత్తాన్ని శనివారం సింగిరెడ్డి దోసిలి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి కళాశాల అభివృద్ధి కమిటీ వారిని కలిసి అందచేశారు. ఈ సందర్భంగా నరేష్ రెడ్డి మాట్లాడుతూ'ఈ ప్రాంత చిరకాల వాంఛ నెరవేర్చిన ఆది శ్రీనివాస్ కి కృతజ్ఞతలు, గ్రామీణాభివృద్ధి కి విద్యానే ముఖ్యకారణం, ఈ ప్రాంతంలో ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ఏర్పాటు కావడం ద్వారా పేద,మధ్య తరగతి వర్గాల విద్యార్థులకి లాభం చేకూరుతుంది అన్నారు. భవిష్యత్తు లో మన కళాశాల అన్ని విధాలా అభివృద్ధికి సింగిరెడ్డి దోసిలి ఫౌండేషన్ అండగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ మార్గం సర్వారెడ్డి ,వైస్ చైర్మన్ పుల్లూరి దేవయ్య ,మేడిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పినుగు రమేష్ రెడ్డి, కాలేజ్ కమిటీ సభ్యులు అంగిడి ఆనందం, చేపూరి నాగరాజు, మేడిపల్లి మాజీ సర్పంచ్ బొంగని రాజాగౌడ్, ఎడమల రాజేందర్ రెడ్డి మరియు కాలేజ్ సిబ్బంది, తదితరులు ఉన్నారు..

# మహిళా శక్తి భవన నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే



**తెలంగాణ పత్రిక/ఆసిఫాబాద్ ప్రతినిధి:**జిల్లాలో చేపట్టిన మహిళా శక్తి భవన్ నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో నిర్మిస్తున్న జిల్లా మహిళా శక్తి భవనం నిర్మాణ పనులను పంచాయతరాజ్ ఈ ఈ అజ్మీర కృష్ణ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత నిస్తుందని, ఈప్రత్యేక 5 కోట్ల రూపాయల ప్రత్యేక నిధులతో చేపడుతున్న పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. అక్టోబర్ నెల చివరివారం లోగా పనులు పూర్తిచేసి ప్రభుత్వానికి అప్పగించాలని సదరు కుత్తేదారును ఆదేశించారు. పనులలో నాణ్యత ఉండేలా ఇంజనీరింగ్ అధికారులు రోజు పర్యవేక్షించాలని తెలిపారు. అనంతరం జిల్లా కేంద్రంలో జనకాపూర్ లో గల ఆర్. ఆర్. కాలనీలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. అర్హులైన నిరుపేదలకు గూడు కల్పించే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అర్హత గల ప్రతి లబ్ధిదారుడికి ఇందిరమ్మ ఇల్లు అందించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పనులు వేగవంతం చేయాలని, బేస్ మెంట్ వరకు పూర్తి చేసుకున్న ఇండ్లకు సంబంధించి వివరాలు పోర్టల్ లో నమోదు చేయడం ద్వారా ప్రతి సోమవారం ఇందిరమ్మ లబ్ధిదారుల ఖాతాలో నిధులు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. లెంటల్ లెవెల్, స్లాబ్ లెవెల్, స్లాబ్ పూర్తయిన వారికి విడతల వారీగా నగదు జమ చేయడం జరుగుతుందని, లబ్ధిదారులు తమ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కొరకు ప్రభుత్వం ఇసుకను ఉచితంగా అందిస్తుందని, లబ్ధిదారులు మీ అవకాశాన్ని వినియోగించుకోవాలని, ఇంజనీరింగ్ అధికారులు ప్రతి లబ్ధిదారుడికి అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ మున్సిపల్ కమిషనర్ గజానంద్, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# శ్రీ ఉజ్జయినీ మహాకాళి ఆలయంలో బోనాల జాతర 268 చెక్కుల పంపిణీ

- డబ్బులు ఉందా చెయ్యొద్దు మనం ఆదరం ఆ అమ్మ బిడ్డలమే
- ఘనంగా బోనాల జాతర జరుపుదాం



**సికింద్రాబాద్/కంటోన్మెంట్ జూలై 05 తెలంగాణ పత్రిక** : మన సంస్కృతి,సాంప్రదాయాలను మరింత పెంపొందించే విధంగా బోనాల ఉత్సవాలను ఘనంగా జరుపుకుందామని సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శనివారం సికింద్రాబాద్ శ్రీ ఉజ్జయినీ మహాకాళి అమ్మవారి ఆలయ ప్రాంగణంలో సనత్ నగర్ నియోజకవర్గ పరిధిలోని 268 దేవాలయాలకు బోనాల ఉత్సవాల నిర్వహణ కోసం కోటి 62 లక్షల రూపాయల విలువైన ఆర్థిక సహాయం చెక్కులను ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్,డిప్యూటీ మేయర్ శ్రీలత,కార్పొరేటర్ లు,అధికారులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన సంస్కృతి, సాంప్రదాయాలను చాటిచెప్పే బోనాల ఉత్సవాలను రాష్ట్ర పండుగగా ప్రకటించాలని ఉమ్మడి రాష్ట్రంలో డిమాండ్ చేసినా అమలుకు నోచుకోలేదని,ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని ఆలయాల అలంకరణ, బోనాల ఉత్సవాల కోసం సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.13 వ తేదీన జరిగే మహంకాళి జాతర,14 న నిర్వహించే రంగం,అంబారీ పై అమ్మవారి ఊరేగింపు కార్యక్రమాలకు లక్షలాది మంది భక్తులు వస్తారని, అందుకు అనుగుణంగా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలు అందరిపై ఉండాలని ఆకాంక్షిస్తూ ప్రశాంత వాతావరణంలో బోనాల ఉత్సవాలు జరిగేలా అందరు సహకరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, సికింద్రాబాద్ తహసీల్దార్ పాండు నాయక్,దేవాదాయ శాఖ అధికారులు శ్రీనివాస్ శర్మ, శ్రీదేవి,మహంకాళి ఆలయ చైర్మన్ కామేష్, వివిధ దేవాలయాల కమిటీ సభ్యులు,పలువురు నాయకులు పాల్గొన్నారు..

# నేర ప్రవృత్తిని వీడండి, లేదంటే కఠిన చర్యలు తప్పవు



**మందమర్రి టౌన్ జూన్ 05( తెలంగాణ పత్రిక)** :బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ రౌడీషీటర్లకు తీవ్ర హెచ్చరికమందమర్రి సర్కిల్ పరిధిలోని రౌడీషీటర్లు తమ నేర ప్రవృత్తిని తక్షణమే విడనాడి, సమాజంలో మంచి పౌరులుగా జీవించాలని, లేనిపక్షంలో అత్యంత కఠినమైన చర్యలు ఎదుర్కోవలసి వస్తుందని బెల్లంపల్లి అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ శ్రీ రవికుమార్ తీవ్రంగా హెచ్చరించారు. రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా (ఐపీఎస్) మరియు మంచిర్యాల డీసీపీ ఎ. భాస్కర్ (ఐపీఎస్) ఆదేశాల మేరకు, మందమర్రి సర్కిల్ కార్యాలయంలో రౌడీషీటర్లకు ప్రత్యేక కౌన్సెలింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ, "గతంలో మీరు చేసిన నేరాలను పక్కనపెట్టి, మంచిగా బ్రతకడానికి ఇదొక అవకాశం. మీ ప్రవర్తనలో మార్పు రాకపోతే, పోలీసు శాఖ కఠినంగా వ్యవహరించాల్సి వస్తుంది. ప్రతి రౌడీషీటర్ యొక్క కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశాం. ఎలాంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినా, ఉపేక్షించే ప్రసక్తే లేదు," అని స్పష్టం చేశారు.నేరాల వల్ల కేవలం నేరస్తులే కాకుండా, వారి కుటుంబ సభ్యులు, ముఖ్యంగా పిల్లల భవిష్యత్తు అంధకారమవుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. "డాక్టర్ల పిల్లలు డాక్టర్లు, పోలీసుల పిల్లలు పోలీసులు అవుతున్నారు. మీ పిల్లలు కూడా మిమ్మల్ని అనుసరిస్తే వారూ నేరస్తులుగానే మారే ప్రమాదం ఉంది. మీ పిల్లల భవిష్యత్తును నాశనం చేయకండి," అని హితవు పలికారు.అయితే, పూర్తిగా మారి, మంచి నడవడికతో జీవించే వారికి పోలీసు శాఖ అండగా ఉంటుందని ఏసీపీ భరోసా ఇచ్చారు. "మీరు చేసే మంచి పనులను కూడా ఇకపై మీ రికార్డులలో నమోదు చేస్తాం. మీలో సంపూర్ణమైన మార్పు వస్తే, ఉన్నతాధికారుల సూచనల మేరకు మీపై ఉన్న రౌడీ షీట్‌ను తొలగించే విషయాన్ని కూడా పరిశీలిస్తాం. గతాన్ని మరిచి, కొత్త జీవితాన్ని ప్రారంభించండి," అని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ శశిధర్ రెడ్డి, మందమర్రి ఎస్ఐ శ్రీ రాజశేఖర్ మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఈనెల 9 వతేదిన జరుగుదేశవ్యాప్త సమ్మెనుజయప్రదం చేయండి

- కార్మిక సంఘాల జేఏసీ



**మందమర్రి టౌన్ జూన్ 05 (తెలంగాణ పత్రిక)** : మందమరి ఏరియా 5 గనిపై ఐఎఫ్‌టియూసీ వైస్ ప్రెసిడెంట్ భీమనాథుని సుదర్శన్ అధ్యక్షతన ద్వారా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో జేఏసీ నాయకులు పాల్గొని కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 9 వా తేదీ నాడు జేఏసీ ఆధ్వర్యంలో జరువ తలపెట్టిన సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే నాలుగు లేబర్ కోడ్ ల విధానాన్ని రద్దు చేయాలని 44 కార్మిక చట్టాలను యథావిధిగా ఉంచాలని అన్నారు ఇప్పుడున్న బిజెపి ప్రభుత్వం 44 చట్టాలను రద్దు చేస్తూ 4 కోడులుగా విభజించి కార్మిక చట్టాలు లేకుండా కార్మిక సంఘాలు లేకుండా చేసేవిధంగా కమిటీలు లేకుండా కార్మికులను కార్మిక సంఘాలను నిర్వీర్యం చేసే ప్రమాదం ఉందని దేశవ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాలు బిజెపి ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని బ్రిటిష్ కాలం నాటి చట్టాలను రద్దు చేసుకొని పోరాటాల ద్వారా 44 చట్టాలను సాధించుకోవడం జరిగిందని 44 కార్మిక చట్టాలను కాపాడుకోవాలని ఈనెల 9 వతేదినాడు జరుగు దేశ వ్యాప్త సమ్మెలో మన సింగరేణిలోఉన్న సంఘటిత అసంఘటిత కార్మికులు ఓపెన్ కాస్ట్ ఓబి కార్మికులు యావత్తు సింగరేణి కార్మిక వర్గం ఈ సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునివ్వడం జరిగినది. పాల్గొన్న జేఏసీ సంఘం నాయకులు, ఏఐటీయూసీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ముస్కె సమ్మయ్య, ఐ ఎన్ టి యుసి . చీఫ్ ఆర్గనైజర్ సెక్రటరీ.రామ్ శెట్టి నరేందర్ సీఐటీయూ జనరల్ సెక్రెటరీ,నాగరాజు గోపాల్ టిబి జీకే ఎస్ . సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్,బడికెల సంపత్ కుమార్,ఏఐటీయూసీ మందమరి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ బ్రాంచ్ జాయింట్ సెక్రెటరీ కంది శ్రీనివాస్ బ్రాంచ్ అసిస్టెంట్ సెక్రెటరీ సోమిశెట్టి రాజేశంఫిట్ సెక్రటరీ,గాండ్ల సంపత్, ఐ ఎన్ టి యు సి, ఏరియా నాయకులు మిట్ట,సూర్యనారాయణ, ఫిట్ సెక్రెటరీ, భీమారపు సదయ్య, సీఐటీయూఏరియా నాయ కులు, సాంబార్ వెంకటస్వామి ఆలి రాజేందర్,ఆదర్శ్‌టిబి జీకే ఎం ఫి ట్ సెక్రెటరీ ఎ. వీరారెడ్డి పోల్ సంపత్ మధుసూదన్ రెడ్డి.

# పెబ్బేరు మండల కేంద్రంలో షాప్ షాప్'కు విరాళాల సేకరణ



- సీఐటీయూ జిల్లా 4వ మహాసభలు జయప్రదం చేయండి

**తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా జూలై 05** :పెబ్బేరు పట్టణంలో సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో పెబ్బేరు పట్టణంలోని షాప్ టు షాప్ విరాళాలు సేకరణ చేయడం జరిగింది. ఈ నెల 14, 15న పెబ్బేర్ పట్టణంలో జరిగే సిఐటియు 4వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని పెబ్బేరు పట్టణ ప్రజలకు, కార్మిక లోకానికి ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పైన 29 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 14న పెబ్బేరు పట్టణంలో అంబేద్కర్ చౌక్ నుండి సుభాష్ సర్కిల్ వరకు భారీ ప్రదర్శన బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని ఇట్టి కార్యక్రమానికి సిఐటియు జాతీయ కోశాధికారి సాయిబాబా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వి జయలక్ష్మి పాల్గొంటారని, 15న ప్రతినిధుల సభ ఉంటుందని, వనపర్తి జిల్లా కార్మిక లోకం 4 వేయిల మంది కార్మికులతో భారీ ప్రదర్శన నిర్వహించి అనంతరం బహిరంగ సభ ఉంటుందని వనపర్తి జిల్లా కార్మిక లోకం అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి పెబ్బేరు పట్టణంలో జయప్రదం కోసం విరాళాలు ఇచ్చినటువంటి ప్రతి ఒక్కరికి పేరుపేరునా అభినందనలు తెలియజేస్తూ ఉన్నాము.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు మండ్ల రాజు సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఆర్ ఎన్ రమేష్, పెద్ద ఖాజా,సూర్యవంశం రాము, బాల గౌడ్, రంగస్వామి, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు హనీఫ్, లక్ష్మన్న, నారాయణ, రాముడు, ట్రాన్స్పోర్ట్ యూనియన్ జిల్లా నాయకులు ఉషన్న, మన్యం, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# ఆల్ఫోర్స్ పాఠశాలలో ఘనంగా బోనాల పండుగ ఉత్సవం

- పాల్గొన్న ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వి నరేందర్ రెడ్డి



**జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూలై 5**: తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా బోనాల పండుగ జరుపుకుంటారని ఈ పండుగను చాలా విశిష్టత ఉన్నదని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి అన్నారు.స్థానిక కృష్ణానగర్ మరియు శివవీధిలోని ఆల్ఫోర్స్ పాఠశాలలో ఆషాఢ మాసం సందర్భంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఆల్ఫోర్స్ బోనాల జాతర కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి నవదుర్గ చిత్రపటానికి పూలమాల వేసి ఉత్సవాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు బోనాల పండుగ అత్యంత ప్రీతికరమైనదని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎన్నో తరాల నుండి అవలంభిస్తున్న ఈ ఘనమైన సాంప్రదాయం ఎటువంటి లోటు పాటు లేకుండా కొనసాగించడం చాలా శుభ పరిణామం అని బోనాల ఉత్సవాలు కేవలం పల్లెల్లోనే కాకుండా నేటి కాలంలో ప్రపంచ వ్యాప్తంగా దేశ విదేశాల్లో సైతం ఉత్సాహంగా నిర్వహిస్తూ అమ్మవారికి బోనాలను సమర్పించి ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటూ తమ ప్రేమ ఆప్యాయతలను చూపిస్తున్నారు. మతాలకు అతీతంగా బోనాల పండుగ ఉత్సవాలు వైభవంగా జరుపుకోవడం అనాయితీగా వస్తున్నదని అదే సంప్రదాయాన్ని నేటి తరం కొనసాగించడం తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేకత అన్నారు.విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు అందర్నీ ఆకర్షింప చేశాయి సుమారు 50 మంది విద్యార్థులు వివిధ సాంప్రదాయ దుస్తుల్లో విచ్చేసి బోనాలను ఎత్తుకొని పండుగ వాతావరణం సృష్టించారు. ప్రత్యేకంగా పోతు రాజుల వేషధారణలో విచ్చేసిన చిన్నారులు చేసిన విన్యాసాలు చాలా అబ్బుర పరిచాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక



## అంబేద్కర్ భవనం కోసం కేంద్ర మంత్రి ని కోరిన నాయకులు



**వీణవంక ప్రతినిధి, జులై 5(తెలంగాణ పత్రిక) :**కేంద్ర హోం సహాయక శాఖ మంత్రి, కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ వీణవంక గ్రామానికి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన కోసం విచ్చేయగా, వీణవంక బీజేపీ నాయకులు మండల కేంద్రంలోని ఎస్సీ106బూత్ గల కాలనిలో అంబేద్కర్ భవనం నిర్మాణం కొరకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. దీనిని గ్రహించి బండి సంజయ్ అంబేద్కర్ భవనం తప్పకుండా మంజూరు చేస్తా అని హామీ ఇవ్వడం జరిగింది

## కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన ఎ ఎస్పీ చిత్తరంజన్ ఐపిఎస్



**రెబ్బెన తెలంగాణ పత్రిక జులై 05 :** రెబ్బెన మండలం గోలేటి గ్రామంలో మహిళలకు టైలరింగ్ ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించి వారిలో ఆర్థిక పరిపుష్టి కల్పించడమే వసుధ స్వచ్ఛంధ సేవా సంస్థ లక్ష్యమని సేవా సంస్థ మెంబర్ ఉమా తెలిపారు. .ఈ సందర్భంగా శనివారం రోజు కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ చిత్తరంజన్ చేతుల మీదుగా ఉచిత కుట్టు మిషన్ కేంద్రాణి ప్రారంభించారు. అనంతరం చిత్తరంజన్ మాట్లాడుతూ మహిళల్లో ఆత్మ గౌరవం ఆర్థిక స్వావలంబన సాధించే లక్ష్యంతో
ఈ ఉచిత కుట్టు మిషన్ శిక్షణా కార్య్ర కమాలు నిర్వహించడం ఆనందదాయకం అన్నారు ఈ కార్యక్రమంలో అచ్చేశ్వరావు ( ఎ ఎస్పీ వరంగల్ జోన్ ఎన్ఫార్మెంట్), సొల్లు లక్ష్మీ,ఎస్ ఐ చంద్రశేఖర్ ,శిక్షణపొందనున్న మహిళలు, గ్రామ ప్రజలూ పాల్గొన్నారు.

## డీజిల్ ఆధాజేసిన డ్రైవర్లను అభినంధించిన డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మ



**నర్సంపేట జులై 05 తెలంగాణ పత్రిక :**తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నర్సంపేట డిపో లో ఇందనం పొదుపు చేసి బెస్ట్ కె ఎం పి ఎల్ అవార్డు పొందిన డ్రైవర్లు అశోక్ రెడ్డి, పీవి రావ్ లను , బెస్ట్ ఈ పీకే తీసుకువచ్చిన కండక్టర్ యాదగిరి లను డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ శాలువాతో సన్మానం చేసి నగదు ప్రోత్సాహక బహుమతి అందజేసి ప్రశంశించారు. ఈ కార్యక్రమంలో డిపో ట్రాఫిక్ సూపర్ వైజర్ నారాయణ, ఆఫీస్ స్టాఫ్ శ్రీనివాస్, ఏ ఎం ఎఫ్ దత్తం, ఎస్ డి ఐ వెంకటేశ్వర్లు, రవీందర్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## " నూతన ఎస్సైకి ఘన సన్మానం"




**ఎల్లారెడ్డి, జులై5(తెలంగాణ పత్రిక):** సదాశివనగర్ మండలం బదిలీపై వచ్చిన ఎస్సై పుష్పరాజ్ ను ఉత్తునూర్ గ్రామస్తులు శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు .ఈ సందర్భంగా నాయకులు శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సన్మానం చేశారు.ఈ సందర్భంగా ఎస్సై పుష్పరాజ్ మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతీ ఒక్కరూ సహకరించాలని సూచించారు.ఈకార్యక్రమంలో సొసైటీ చైర్మన్ ప్రభాకర్ రావు,మాజీ ఎంపీటీసీ రామచందర్ రావు,పరమేష్,వెంకట్ రావు,శివుడు,లక్ష్మణరావు,బాలయ్య,రాజు తదితరులు ఉన్నారు.

## సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్



**ధర్మపురి మండలం (తెలంగాణ పత్రిక) జులై 5 :**జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ శనివారం ధర్మపురి మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రంలోని వైద్య సేవలు,శుభ్రత,భౌతిక సదుపాయాలను సమీక్షించారు. రోగులకు అందుతున్న వైద్య సౌకర్యాలపై సంబంధిత అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు.ఆరోగ్య కేంద్రం ఆవరణలో నిర్మాణంలో ఉన్న గదులను పరిశీలించిన కలెక్టర్,అవి త్వరితగతిన పూర్తి అయ్యేలా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.పనుల నాణ్యతపై ఎటువంటి రాజీ లేకుండా చూడాలని సూచించారు.కేంద్రంలోని శుభ్రతను కచ్చితంగా పాటించడంతో పాటు అత్యవసర వైద్య పరికరాలను సక్రమంగా అందుబాటులో ఉంచాలని అవసరమైతే కొత్త పరికరాలను తక్షణమే ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రాంత ప్రజలకు మెరుగైన ఆరోగ్య సౌకర్యాలు అందించేలా చర్యలు తీసుకోవాలని వైద్యాధికారులకు సూచనలు ఇచ్చారు.

## చిన్నశంకరంపేట తాసిల్దారుగా మాలతి



**చిన్నశంకరంపేట, జూలై 5 (తెలంగాణ పత్రిక) :**తహసిల్దారుగా మాలతి శనివారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ విధులు నిర్వహించిన తహసిల్దార్ అబ్దుల్ మన్నన్ పదవీ విరమణ చేసిన విషయం తెలిసిందే. నిజామాబాద్ జిల్లా ధరిపల్లి నుంచి మాలతి బదిలీపై ఇక్కడకు వచ్చారు. రైతులురెవెన్యూ సమస్యలు ఉంటే నేరుగా తన వద్దకు వచ్చి పరిష్కరించుకోవాలని ఆమె సూచించారు.

## గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జన్మదిన వేడుకలు ఘనంగా



**తెలంగాణ పత్రిక జూలై 05 రాయికోడ్ :**మండల పరిధిలోని కంజమల్ పూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీపాల్ రెడ్డి గారి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహి ంచారు ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు పార్టీలకు అతీతంగా నాయకులు వివిధ గ్రామాల మాజీ సర్పంచులు ఎంపిటిసిలు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు

# మొహర్రం పండుగ విశిష్టత ఉమాశేషారావు వైద్య

**కామారెడ్డి ,జూలై 5,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :** ముహర్రం ఉల్.హారామ్ అని పిలవబడేఈపండుగఇస్లామీయ క్యాలెండర్ లోని మొదటి నెల మొహర్రం మాస మారం రోజున ఇస్లాం నూతన సంవత్సరంప్రారంభించబడుతుంది ఇది అరబ్బీ క్యాలెండర్ యొక్క మొదటి నెల ప్రాచీన కాలంలో అసుర దినం అనగా ముహూర్తం యొక్క పదవ తేదీని సాంప్రదాయక గుర్తుల కనుగుణంగాపండుగజరుపుకునే వారు ఈ పేరు వినగానే పేర్లు నిప్పుల గుండాలు గుండెలు బాదుకుంటూమతంచదవటాలు గుర్తుకొస్తాయి మొహర్రం జరిగే పది రోజులు విషాద దినాలే కానీ ఎంత మాత్రం పర్వదినాలు కావు సా.శ. 632లో మహమ్మద్ ప్రవక్త పరమపదించారుప్రజాస్వామ్య రీతిలోకాలీఫాలనుఎన్నుకోవాలి హజరత్ అబూ బక్రి ద్ సిద్ధిక్ హజ్రత్ ఉమర్హజరత్ఉస్మాన్ హజరత్అలీవివరంగాఎన్నికైన వారే దైవ ప్రవక్త మనవలు హజ్రత్ అలీ తనయులు ఇమామ్ హుస్సేన్ ను ప్రతినిధిగా ఎన్నుకున్నారు సిరియా ప్రాంత గవర్నర్ లో అధికార



దాహం పెరిగి ఇమామ్ హుస్సేన్నగ ద్దెదించుకో వాలనుకున్నాడుయుద్ధంవలనఅమాయకుల ప్రాణాలు పోతాయని తన పదవిని త్యాసించాడు అయితే కొద్ది వ్యవధిలోనే విషప్ర యోగం గురై ఇస్తాడు ఇమామ్ కుటుంబ సభ్యులు స్త్రీలు పిల్లలు కలిసి మొత్తం 72 మంది ఇమామ్ హుస్సేన్ వెంట ఉన్నారు పది రోజులు యుద్ధం జరిగింది ఇమామ్ హుస్సేన్ప రివారంవిరోచితంగా పోరాడిహుస్సేన్ఒక్కరేమిగిలారు శుక్రవారం మధ్యాహ్నం నమాజ్ కోసం శత్రువును అడిగి కొన్ని నిమిషాలు అనుమతి పొందారు ప్రార్థనలో నిమగ్నమైన ఇమామ్ను వెన్నుపోటు పొడిచి సంహరించారు మొహర్రం పది రోజుల వి చార దినాలు అమరవీరుల నేలగా వర్ణిస్తూ పండుగల కాకుండా వర్థంతిలా జరుపుకుంటారు తెలంగాణలో హిందువులు ముస్లింల ు సోదర భావంతో త్యాగానికి ప్రతిరూపంగా ఈ పం డుగ జరుపుకుంటారు హిందువులు దూది పేరు కుడుకలు చెల్లి ంచి మొక్కులు తీర్చుకుంటారు అసైదుల ఆడుతూ జాతీయ సమైక్యతకు మారుపేరుగా సోదర భావాన్ని పెంపొందించే పండుగ

# అవయవ దానం పై ప్రజల్లో అవగాహన పెరగాలి

**: జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**వరంగల్ జిల్లా జూలై 05 తెలంగాణ పత్రిక :**అవయవ దానంపై ప్రజల్లో .అవగాహన పెరగాలని మరొక వ్యక్తికి పునర్జన్మను ఇవ్వడానికి జీవన్ దాన్ మహాదానమని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు.శనివారం తెలంగాణ నేత్ర అవయవ శరీర దాతల అసోసియేషన్ వరంగల్ శాఖ, టీ 9 ఛానల్ సంయుక్త ఆధ్వర్యంలో వరంగల్ పట్టణంలోని ఆబ్నూస్ ఫంక్షన్ హాల్ లో నేత్ర అవయవ శరీర దానం పై ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, ముఖ్య అతిధిగా పాల్గొని, అతిధులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ అవయవ దానం చేసేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలన్నారు. సమాజానికి మంచి చేయాలనే ఆలోచన కలగాలని, అవయవ దానంతో మరికొందరి జీవితాలలో వెలుగు నింపవచ్చునని, దీనిపై ప్రజల్లో ఇంకా అవగాహన కలగాలని చెప్పారు. అవయవదానం చేసిన వారు మహాత్ములని, చిరంజీవులుగా మిగిలిపోతారని సూచించారు .ప్రభుత్వం ప్రతి జిల్లాకు ఒక మెడికల్ కాలేజ్ ఏర్పాటు చేసిన నేపథ్యంలో వైద్య విద్యార్థులు మానవ శరీరం పై ఫిజియాలజీ, అనటమి పరీక్షలు ఆచారాత్మకంగా చేయుటకు మానవ మృత దేహాల అవసరం ఎంతో ఉందని, మానవ మృత దేహాలు దానం చేయడం వల్ల వీటిని వినియోగించి మంచి వైద్యులను తయారు చేయ వచ్చునని కలెక్టర్ తెలిపారు. మనిషి చనిపోతే ఇక తిరిగి రారు, ఇక లేరు అనుకుంటారని, కానీ ఒక బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తి నుండి 8 మందికి కొత్త జీవితాన్ని







ఇస్తుందన్నారు. వేల మంది రోగులు తమకు అవసరమైన అవయవాలు సరైన సమయంలో లభించకపోవడంతో మరణిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాబట్టి రక్తదానం చేసే విధంగానే ప్రతి ఒక్కరూ అవయవనానికి సైతం ముందుకు రావాలని కోరారు. జీతే జీతే రక్తదానం జాతే జాతే నేత్రదాన్, దేహ్ దాన్ చేయాలన్నారు.రోగిని బ్రతికించే వాళ్ళు డాక్టర్లు దేవతలైతే అవయవ దానం చేసిన వారు దైవదూతలన్నారు . అవయవ దానం పై అవగాహన కార్యక్రమాలను ఉధృతం చేయాలని కలెక్టర్ కోరారు. దాతలకు అవగాహన కల్పిస్తున్న వాలంటీర్లు, నిర్వాహకులు, అధికారులు వైద్య సిబ్బందికి కలెక్టర్ అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్లు, మాట్లాడుతూ అవయవ దానం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. తాము కూడా వైద్య విద్యార్థులుగా విద్యానభ్యసించిన సమయంలో మానవ మృతదేహాలపై ప్రాక్టికల్ గా పరీక్షలు నిర్వహించడం వల్ల ఈరోజు సమాజంలో రోగులకు పరిపూర్ణంగా శస్త్ర చికిత్సలు చేయగలుగుతున్నామన్నారు. నేటి వైద్య విద్యార్థులకు కూడా ప్రాక్టికల్ గా శస్త్ర చికిత్సలు నేర్పడానికి మానవ పార్థివ దేహాలు ఎంతో అవసరమని అన్నారు. అవయవ దానం చేయుటకు అంగీకరించడం, బ్రెయిన్డెడ్ అయిన వారి శరీరాలను ముందుకు వచ్చి మెడికల్ కాలేజీలకు ఇవ్వడం మంచి పరిణామం అని, దీని ద్వారా గొప్ప డాక్టర్లను తీర్చిదిద్దడం తో పాటు దైవం కూడా అనుగ్రహిస్తుందని తెలిపారు.ఈ సందర్భంగా అవయవ దానం చేయుటకు అంగీకరించిన వారికి శాలువాలతో కలెక్టర్ సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ సాంబశివరావుకేఎంసీ, ఎంజీఎం నర్సంపేట ప్రభుత్వ మెడికల్ కళాశాల సూపరింటెండెంట్ లు డాక్టర్ రామ్ కుమార్ రెడ్డి డాక్టర్ చిలుక మురళి డాక్టర్ మోహన్ దాస్, డాక్టర్ కూరపాటి రమేష్, ప్రభుత్వ సూపర్డెంట్ డాక్టర్ భరత్ కుమార్, మైదం రాజు తహసీల్దార్ ఇక్బాల్, నిర్వాహకులు, వాలంటీర్లు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఎం సిపిఐయు పార్టీ చేసి పోరాటకు ఆకర్షితులై పలువురి చేరిక

- ఎం సి పి ఐ యు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వనం సుధాకర్

**కామారెడ్డి ,జూలై 5,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని స్థానిక కార్యాలయంలో శనివారం రోజు వివిధ పార్టీలకు చెందిన పలువురు ఎం సి పి ఐ పార్టీ ప్రజా సంఘాలు చేసే కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీలో చేరారని పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రణం సుధాకర్ అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎం సిపిఐ యూ పార్టీ త్యాగాల పునాదుల మీద ఏర్పడ్డ పార్టీ అని అనేక ఆటుపోట్లు ఎదుర్కొని రాష్ట్రంలో దేశంలో అంచలంచెలుగా ఎదుగుతూ ప్రతి



ఒక్కళ్ళ మందనం పొందుతూ ముందుకు సాగుతుందని అన్నారు జిల్లా కేంద్రంలోని స్థానిక సమస్యల పైన ఇల్లు లేని పేదలకు ఇల్లు ఇవ్వాలని డబుల్ బెడ్ రూమ్ లో ఇవ్వాలని భూ సమస్యలు పరిష్కరించాలని బీడీ కార్మికుల సమస్యలు భవన నిర్మాణరంగా కార్మికుల సమస్యలు పరిష్కరించాలని అనేక ఉద్యమాలు చేసిందని ఆ పోరాట ఫలితంగానే ఈరోజు పార్టీకి ఆకర్షితులై అనేకమంది హింసిపిఐ పార్టీ వైపు మొగ్గు చూపుతున్నారని అన్నారు సామాజిక న్యాయం ప్రజల సంక్షేమ ధ్యేయంగా పనిచేస్తున్న పార్టీ ఎం సిపిఐ పార్టీ అని ఆయన అన్నారు అలాగే అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీతోపాటు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని వేణు పక్షంలో పెద్ద ఎత్తున భాషార్థం ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాలు విచారించారు అలాగే పార్టీలో చేరిన వారికి శుభాకాంక్షలు చేరిన వారిలో బాల్ సింగ్ నాయక్ గంగయ్య నర్సిoలు ప్రభాకర్ నితిన్ సుమన్ ఉన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి జబ్బర్ నాయక్ జిల్లా కమిటీ సభ్యులు నర్సింలు సత్తయ్య స్వామి ప్రసాద్ సునీత మంజుల తదితరులు పాల్గొన్నారు

# అట్రాసిటీ కేసులు సత్వరమే పరిష్కరించాలి

- రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య
- ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు వాటా మేరకు వెచ్చించాలి



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూలై 5:** ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన అట్రాసిటీ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)లోని సమావేశ మందిరంలో శనివారం ఆయన కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి, పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్యల ఆధ్వర్యంలో పోలీసు, రెవెన్యూ అధికారులు, ఎస్సీ, ఎస్టీ అభివృద్ధి, సంక్షేమ శాఖల అధికారులు, కుల సంఘాల నాయకులతో అట్రాసిటీ కేసులలో పురోగతి, ఎస్సీ, ఎస్టీలు ఎదుర్కొంటున్న సమస్యలపై సమీక్ష నిర్వహించారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్, వివిధ శాఖల ద్వారా షెడ్యూల్డ కులాలు, తెగల వారి కోసం వెచ్చిస్తున్న నిధుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయా సమస్యలపై బాధితుల నుండి విజ్ఞాపనలు స్వీకరించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు పక్కదారి పెట్టకుండా చూడాలన్నారు. నిధులు దుర్వినియోగం అయితే బాధ్యులపై చర్యలు తీసుకుంటామని అన్నారు. జనాభా ప్రాతిపదికన నిధులు ఖర్చు చేయాలని అధికారులకు హితవు పలికారు. దీర్ఘకాలికంగా పేరుకుపోయిన ఎస్సీ, ఎస్టీ భూముల సమస్యలను పరిష్కరించాలని ఆయన తెలిపారు.ఎస్సీ ఎస్టీల సమస్యల పట్ల మానవతా దృక్పథంతో పని చేయాలన్నారు. గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి జూలై మాసం నుండి కార్యాచరణ రూపొందించుకొని, ప్రతి నెల చివరి శనివారం పౌర హక్కుల దినాన్ని నిర్వహించి తహసిల్దార్, పోలీస్ అధికారి తప్పనిసరిగా హాజరు అయ్యేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నారు. జిల్లాలోని సమస్యలను తెలుసుకునేందుకు వీలుగా మూడు మాసాలకు ఒకసారి డివిఎంసి సమావేశాలు నిర్వహించి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొని సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. మూఢ నమ్మకాలు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీకి సంబంధించిన చట్టాలపై, అవి అందరికీ సమానమనే విషయాన్ని అవగాహన కలిగేలా కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీలకు సరైన న్యాయం జరిగేలా అంకిత భావంతో పని చేయాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీ కాలనీలలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు పక్కాగా జరిగేలా అధికారులు పర్యవేక్షణ చేయాలని సూచించారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా ఇందిరమ్మ ఇళ్లు, స్వయం ఉపాధి కార్యక్రమాలలో కూడా వాటాలకు అనుగుణంగా ఎస్సీ, ఎస్టీలకు లబ్ధి చేకూరేలా చూడాలన్నారు. కార్పొరేషన్ల ద్వారా వచ్చే పథకాలు అర్హులైన పేదలకు అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన సూచించారు. పదోన్నతుల్లో ఎస్సీ, ఎస్టీలకు సరైన న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని చైర్మన్ సూచించారు. ఎస్సీ, ఎస్టీలను వేధింపులకు గురి చేసే వారి పట్ల కమిషన్ కఠిన చర్యలు చేపడుతుందని అన్నారు. కాగా, అన్ని ప్రభుత్వ విద్యా సంస్థలలో ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు నోట్ బుక్కులు, టెక్స్ట్ బుక్కులు, ఏకరూప దుస్తులు అందేలా చూడాలన్నారు.అంతకుముందు ఐడీఓసీ కి చేరుకున్న కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యను కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య పూల మొక్కలు అందించి స్వాగతం పలికారు. కమిషన్ చైర్మన్, జిల్లా అధికారులు భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సమీక్షలో ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు నీలాదేవి, జిల్లా శంకర్, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అభివృద్ధి అధికారిణి రజిత, వివిధ శాఖల అధికారులు, కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# రక్తదాతలు ప్రాణదాతలే చిన్నారుల కోసం రక్తదానం శిబిరం అభినందనీయం





కామారెడ్డి ,జూలై 5,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఐవిఎఫ్ గ్రేటర్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో 12 వ వార్షికోత్సవం సందర్భంగా కార్యక్రమం శేరిలింగంపల్లి లోని చందానగర్ లో గల పిజేఆర్ స్టేడియంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు పబ్బా మల్లేష్ గుప్తా ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి పీఏసీ చైర్మన్,శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ తెలంగాణ రాష్ట్ర టూరిజం అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా చందానగర్ డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి మంజుల రఘునాథ్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు,రక్తదానం చేసిన రక్తదాతలకు రాష్ట్ర టూరిజం అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా ,పీఏసి చైర్మన్ శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ,చందానగర్ కార్పొరేటర్ శ్రీమతి మంజుల రఘునాథ్ రెడ్డి గారు సర్టిఫికెట్లు అందజేశారు.ఈ సందర్భంగా ఉప్పల శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ తలసేమియా వ్యాధిగ్రస్తులకు సహాయం చేయడానికి ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ చేస్తున్న కృషిని అభినందించారు.చందానగర్ రక్తదాన శిబిరం ఏర్పాటు చేసిన అధ్యక్షులు పబ్బా మల్లేష్ గుప్తా ను, సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు ను అభినందించారు.తలసేమియా సికిల్ సెల్ సొసైటీకి నాలుగు వేల యూనిట్ల రక్తాన్ని ఇప్పటివరకు డాక్టర్ బాలు ఆధ్వర్యంలో అందజేయడం జరిగిందని, రానున్న రోజుల్లో మరిన్ని రక్తదాన శిబిరాలను రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తామని అన్నారు.అనంతరం ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు పబ్బా మల్లేష్ గుప్తా మాట్లాడుతూ ఆర్యవైశ్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో పేద ప్రజల కోసం అనేక సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు వివరించారు.ఆర్థికంగా వెనుకబడిన వైశ్య సభ్యులకు ఉపాధి వరంగా,విద్యా పరంగా సహాయం అందిస్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గంప సత్యనారాయణ గుప్త దారం లక్ష్మయ్య గుప్త,చిన్నం సత్యనారాయణ,కంచర్ల వెంకటేష్, గుప్త,ఉట్కూరి శ్రీనివాస్ గుప్త,గౌరీ శంకర్ గుప్త,ముత్యాల శ్రీనివాస్ గుప్త,పబ్బ శ్రీనివాస్ గుప్త,సంపత్ గుప్త,మురళి గుప్త,జయకృష్ణ గుప్త ఐత భాస్కర్ గుప్త,కోటేశ్వర రావు గుప్త ,పద్మపులకను శ్రీనివాస్ గుప్త పృథ్వీ గుప్త,మల్లికార్జున్ గుప్త,కే వి గుప్త,నటరాజు గుప్త,సాయి బాబా గుప్త,మారం వెంకట్ గుప్త ప్రభాకర్ గుప్త,జయకిశోర్ గుప్త, శ్రీధర్ గుప్త రాచూరి కృష్ణ,వినీత గుప్త,గాయిత్రి ,లలిత,హెల్త్ క్యాంప్ కి సహకరించిన బాండారి హాస్పిటల్స్ డాక్టర్ సుశ్రుత్,డాక్టర్ రాహుల్,డాక్టర్ నీలిమ తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా జూలై 9 సమ్మెను జయప్రదం

- సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్వి రమ పిలుపు



కామారెడ్డి, జూలై 5,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) : కేంద్ర బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక నిరంకుశ విధానాలకు నిరసనగా జులై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను నిర్వహిస్తున్నట్లు సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్వి రమ అన్నారు. శనివారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో జరిగిన సిఐటియు అనుబంధ సంఘాల జిల్లా స్థాయి సమావేశంలో వారు మాట్లాడారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులు దశాబ్దాల తరబడి పోరాడి సాధించుకున్న కార్మిక వర్గ హక్కులను ఎటువంటి చర్చ లేకుండానే కేంద్రం నిరంకుశంగా రద్దు చేసింది అన్నారు. వేతనాల కోడ్ ను 2019లో పార్లమెంట్ లో ఆమోదించుకున్న కేంద్ర ప్రభుత్వం, పారిశ్రామిక వివాదాల కోడ్, సామాజిక భద్రత కోడ్,విధి నిర్వహణలో భద్రత ఆరోగ్యం పని పరిస్థితుల కోడ్ ను 2020 సెప్టెంబర్ లో కనీస చర్చకు అవకాశం ఇవ్వకుండా ఆమోదించుకుందన్నారు. పార్లమెంట్లో ప్రతిపక్ష పార్టీల ఎంపీలు లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా బాయ్ కాట్ చేసినప్పటికీ బిజెపి ప్రభుత్వం ఏకపక్షంగా నిరంకుశంగా లేబర్ కోడ్ లను ఆమోదించుకొని కార్మిక వర్గ హక్కులను కాలరాసిందని విమర్శించారు. 2019లో కరోన వంటి మహమ్మారితో దేశ కార్మిక వర్గం, ప్రజలు ఇబ్బంది పడుతున్న సందర్భంలో దొడ్డిదారిన ఎ టువంటి చర్చ లేకుండా నిరంకుశంగా కార్మిక చట్టాలను సవరించిందని విమర్శించారు.కేంద్రానికి కార్మికుల ఉపాధి భద్రత ఆరోగ్యం విషయంలో కనీస బాధ్యత లేకుండా ఇష్టా రీతిలో నాలుగు లేబర్ కోడ్ లను అమలులోకి తీసుకొచ్చిందని విమర్శించారు. కార్మిక వర్గం అనేక త్యాగాలు పోరాటాల ద్వారా రక్తం చిందించి సాధించుకున్న హక్కులను అప్రజాస్వామికంగా రద్దు చేసిందని విమర్శించారు. లేబర్ కోడ్ ల ద్వారా, పోరాడి సాధించుకున్న హక్కులు నిలబెట్టుకునేందుకు కార్మికులు సమిష్టిగా చేసే ఏ చర్యనైనా నేరం కిందికి మార్చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే కొన్ని రాష్ట్రాలలో కార్మిక నాయకులు కార్మిక సమస్యలను లేబర్ డిపార్టుమెంటు దృష్టికి తెచ్చినందుకు తప్పుడు కేసులు పెట్టి వారిని వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెట్టుబడుదారులకు కార్మికులను బానిసలుగా మార్చేందుకు మాత్రమే లేబర్ కోడ్ లను బలవంతంగా కార్మికులపై రుద్దుతున్నారని విమర్శించారు. కావున లేబర్ కోడ్ ల రద్దు, కనీస వేతనాల అమలు కొరకు జూలై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కామారెడ్డి జిల్లాలోని అన్ని రంగాల కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని పిలుపు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సీఐటీయు రాష్ట్ర నాయకులు పాలడుగు సుధాకర్ సిఐటియు జిల్లా కన్వీనర్ కందూరు చంద్రశేఖర్ నాయకులు అరుణ్ కుమార్ రాజనర్సు గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా అధ్యక్షుడు తిరుమనపల్లి బాలనర్సు కార్యదర్శి శ్యామ్ అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కల్పనా బాబాయ్ ఆశ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఇందిరా రాజశ్రీ మధ్యాహ్న భోజన జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వెంకటేష్ సరస్వతి బీడీ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సత్యం పురుషోత్తం టేకేదార్ సంగం నాయకులు శ్రీనివాస్ శంకర్ మహదేవ్ నాయకులు మున్సిపల్ నాయకులు మహబూబ్ సంతోష్ రాజు వెంకటేష్ మెప్మా ఆర్పి లో నాయకులు సాయిలు, వెంకటలక్ష్మి మిషన్ భగీరథ నాయకులు నర్సింలు శశి కుమార్ హమాలీ సంఘం నాయకులు నర్సింలు లక్ష్మణ్ పోచయ్య అంజయ్య బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు జగదీష్ సాయిబాబా ఆటో యూనియన్ నాయకులు ఫిరోజ్ అంజా గౌడ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# దోమకొండ దేశాయి బీడీ కంపెనీ మేనేజర్ కి సమ్మె నోటీసు



కామారెడ్డి జులై 5,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) : కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రం లో ఉన్న దేశాయి బీడీ సెంటర్ లో కంపనీ మేనేజర్ కుతెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం,బిఎల్ టీయూ, ఆధ్వర్యంలో కార్మిక సమక్షంలో సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది, అనంతరం రాష్ట్ర అధ్యక్షులు, యస్, సిద్దిరాములు, రాష్ట్ర ఉపాధ్యక్షులు, నగరపు యెల్లయ్య మాట్లాడుతూ ,బహుజన వామపక్ష కార్మిక సంఘాల భాగస్వామ్య కార్మిక సంఘాలు, ఎఐసిటీయు,బిఎల్ టీయూ, టీ యుసిఐ,ఎఐఎఫ్ టీయూ,ఐఎఫ్ టీయూ, టీయస్ పి యస్, కే హెచ్ పియస్,టీఎఫ్ టీయూ, బిఎఫ్ టీయూ,తదితర కార్మిక సంఘాల జెఎసి ఆధ్వర్యంలో జులై 9,న జరిగే జాతీయ సమ్మె జయప్రదం చేయాలని పిలుపునిచ్చారుజూలై 9,న జరిగే జాతీయ సమ్మె లో తెలంగాణ రాష్ట్రములోని అన్ని రంగాల కార్మికులు, అన్ని వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు,స్వతంత్రం పూర్వం నుండి కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను మెది ప్రభుత్వం రద్దుచేసి, పెట్టు బడి దారులకు అదాని,అంబనీ లకు ఉపయెగ పడే చట్టలను తిసుకరవడం, కార్మిక హక్కులను కాలరాసే 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలని,బీడీ పరిశ్రమ పై పెట్టిన ఆంక్షలు ఎత్తి వేయాలని, జి,యస్, టీ,కోఫ్టా చట్టం రద్దు చేయాలని, యావత్తు కార్మికలోకం ముక్తకంఠంతో నినదిస్తున్న కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ కార్పొరేట్ పెట్టుబడుదారుల ప్రయోజనాల కోసం దేశ ప్రజలు కార్మికుల పైన భారాలు వేస్తూ ధరలు పెంచుతూ కార్మికుల పనిగంటలు పెంచుతూ కనీస వేతనాలు ఇవ్వకుండా ప్రజల్ని కార్మికుల్ని హక్కులు లేకుండా కట్టు బానిసల్లాగా దిగజారుస్తూ ప్రజాస్వామ్య దేశంలో నియంత పరిపాలన లాగా మారుస్తూ రాజ్యాంగ పరంగా వచ్చిన హక్కుల్ని తొలగిస్తున్నారు యావత్తు కార్మిక లోకం ప్రజా హక్కుల కోసం జరుగుతున్న జాతీయ సమ్మెను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేసారు, జూలై 9,న జరిగే జాతీయ సమ్మె ను జయప్రదం చేయాలని పిలునిచ్చారుఈ కార్యక్రమం లో ,శంకర్,మరుతి,నర్సిములు, తదితరులు పాల్గొన్నారు,

# దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జయప్రదం చేయాలని సిఐటియు ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ



సదాశివపేట, జూలై 5, (తెలంగాణ పత్రిక) :సీఐటీయూ జిల్లా నాయకులు నీలం మల్లేశం భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కుల రక్షణ కై జరిగే జూలై 9 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయు జిల్లా నాయకులు నీలం మల్లేశం కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు.సమ్మె ను జయప్రదం చేయాలని ఈరోజు సిఐటియు ఆధ్వర్యంలో సదాశివపేట పారిశ్రామిక ప్రాంతంలో అన్ని బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా నీలం మల్లేశం మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులకు నేడు ముప్పు ఏర్పడిందని అన్నారు. కార్పొరేట్ల ప్రయోజనాల కోసం నాలుగు లేబర్ కోడ్ లను అమలులోకి తెచ్చారని, 8 గంటల పనిని రద్దు చేసి 12 గంటల పనిని చట్టబద్ధం చేస్తున్నారని విమర్శించారు. సామాజిక భద్రత పథకాలకు నిధులు తగ్గిస్తూ, చివరికి కార్మిక సంఘాలను సైతం రద్దు చేసేందుకు కూడా బరితెగించిందని విమర్శించారు. యాజమాన్యాలతో బేరసారాలు ఆడే అనే హక్కును తొలగించి భారత్ న్యాయ సంహిత చట్టం ద్వారా నాన్ బేయిలబుల్ కేసులుగా మార్చడం, పని స్థలాల వద్ద గేటు మీటింగ్లో కరపత్రాలు పంపిణీ వంటి వాటిని సైతం నిషేధించడం ద్వారా రాజ్యాంగం కల్పించిన హక్కులన్నిటిని తుంగలోకి తొక్కుతున్నారని విమర్శించారు. చట్టాలు అమలు చేయని యాజమాన్యాలకు శిక్షలు తగ్గించడం కార్మిక శాఖను పూర్తిగా ఫెసిలిటెట్ విభాగంగా మార్చడం కార్మికులకు వెట్టి చేసే విధంగా లేబర్ కోడ్ లను రూపొందించాలని విమర్శించారు. కార్మికులకు సమ్మె చేయలేని పరిస్థితులను కల్పించి నాలుగు లేబర్ కోడ్ ల ద్వారా కార్మికులను తిరిగి బానిసత్వంలోకి నెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. కార్మిక చట్టాలను రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి ప్రజలు కార్మికులు సిద్ధంగా ఉండాలని, జూలై 9న జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులు ప్రజల అధిక సంఖ్యలో పాల్గొని తమ నిరసనను తెలి యజే యాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో సీఐటీయూ నా యకులు శ్రీనివాస్ ప్రసాద్ మోహన్ చారి తదితరులు పాల్గొన్నారు

# స్పెషల్ డ్రైవ్ ద్వారా 130 పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ల రికవరీ

- మొబైల్ రికవరీలలో రాష్ట్రంలోని జిల్లాలలో కమిషనరేట్లను
- మినహాయిస్తే, కామారెడ్డి జిల్లా ప్రథమ స్థానం
- కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర




కామారెడ్డి, జులై5,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) : సెల్ ఫోన్ పోయిన, చోరీకి గురైన ఆందోళన చెందవద్దని సి ఈ ఐ ఆర్ ద్వారా తిరిగి పొందవచ్చని జిల్లా ఎస్పీ అన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో పోగొట్టుకున్న, చోరికి గురైన 130 మొబైల్ ఫోన్లను ( సుమారు 17 లక్షల విలువగల) స్వాధీనం చేసుకొని బాధితులకు అప్పగించడం జరుగుతుంది అని తెలియజేశారు. ఈ మొబైల్ రికవరీలలో రాష్ట్రంలోని జిల్లాలలో కమిషనరేట్లను మినహాయిస్తే, కామారెడ్డి జిల్లా ప్రథమ స్థానంలో నిలిచిందని అని అన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ గ మాట్లాడుతూపోయిన సెల్ ఫోన్ పట్ల అశ్రద్ధ చేస్తే ఇది వ్యక్తిగత, సామాజిక భద్రతకు భంగం కలుగుతుందన్నారు. మొబైల్ పోయిన లేదా చోరీకి గురైన వెంటనే సంబంధిత పోలీసు స్టేషన్ కు వెళ్ళి దరఖాస్తు ఇవ్వాలి సిమ్ కార్డు బ్లాక్ చేసి అదే నంబరు గల కొత్త సిమ్ తీసుకోవాలి. తద్వారా పోయిన మొబైల్ ఫోన్ ఐఎం ఈఐ చెయ్యి ఐ ఆర్ వెబ్సైట్ లో బ్లాక్ చేయడం వలన పోగొట్టుకున్న మొబైల్ సులబంగా దొరికే అవకాశం ఉన్నది.జిల్లా పోలీసు కార్యాలయములో పోయిన సెల్ ఫోన్ల రికవరీ కోసం ఇన్స్పెక్టర్ శ్రీధర్ ఆధ్వర్యంలో ఆర్ఎస్ఐ బాలరాజు, 10 మంది కానిస్టేబుల్స్ తో ప్రత్యేక టీం ఏర్పాటు చేయడం జరగిందని అన్నారు. గత (15) రోజులలో ఈ టీం అధికారులు 130 ఫోన్ లను రికవరీ చేయడం జరిగింది అన్నారు.ఈ సందర్భంగా 130 మొబైల్ ఫోన్ల రికవరీ చేయడంలో ప్రతిభ కనబరిచిన టీం సభ్యులు అందరినీ జిల్లా ఎస్పీ గారు అభినందించడం జరిగింది. ఇప్పటి వరకు రికవరీ చేసిన ఫోన్ల వివరాలను బాధితులకు తెలిజేయడం జరుగుతుంది. వారు జిల్లా పోలీసు కార్యాలయానికి వచ్చి శ్రీ. బాలరాజ్ గారిని సంప్రదించి (8712686114) ఫోన్ కు సంభంధించిన వివరాలు చూపించి తీసుకొనగలరు.

# బెస్ట్ అవైలబుల్ స్కూల్ స్కీమ్ పెండింగ్ బకాయిలను చెల్లించాలి పి డి ఎస్ యూ




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూలై 5:రాష్ట్ర వ్యాప్తంగా 210 కోట్లకు పైగా పేరుకుపోయిన బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ స్కీం పెండింగ్ బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చెల్లించాలని పి డి ఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా నిజామాబాద్ నగరంలో నీలం రామచంద్రయ్య భవన్ లో పి డి ఎస్ యూ ఆధ్వర్యంలో పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది.సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పేద ఎస్సీ విద్యార్థులు చదువుకునే బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ స్కీమ్ లో గత మూడు సంవత్సరాలుగా నిధులను కేటాయించడం లేదని, దీనివలన ఈ విద్యా సంవత్సరం విద్యార్థులే పుస్తకాలు యూనిఫామ్ లు కొనుక్కుంటున్నారని , బెస్ట్ అవైలబుల్ స్కూల్ స్కీమ్స్ పాఠశాలలు మేము నిర్వహించలేమని చేతులెత్తేస్తున్నారని అన్నారు.పేదల ప్రభుత్వం అని గొప్పలు చెప్పుకునే కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విద్యార్థులు చదువుకునే స్కీమ్ కి నిధులు కేటాయి ంచకపోవటం వారిపై ఆర్థిక భారమేనని అన్నారు. పెండింగ్ లో ఉన్న బెస్ట్ అవైలబుల్ స్కూల్ స్కీ మ్స్ బకాయిలను చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యూ నిజామాబాద్ నగర నాయకులు నిఖిల్,దేవిక,సాయికిరణ్,దుర్గాప్రసాద్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# బాసర ట్రిబుల్ ఐటీకి విద్యార్థిని ఎంపిక



పోతంగల్ తెలంగాణ పత్రిక జూలై 5: పోతంగల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి పూర్తి చేసిన గాయక్వాడ్ రితికకు రాజు గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ ( ట్రిబుల్ ఐటీ)బాసర కళాశాలకు ఎంపికైనాట్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాయిలు తెలిపారు. పాఠశాల యందు పదో తరగతిలో 546 మార్కులతో ఉత్తీర్ణత సాధించి మండల టాపర్ గా నిలిచి ట్రిబుల్ ఐటీ బాసర్ కళాశాలకు ఎంపికైందన్నారు. మండల కేంద్రానికి చెందిన రితీక ట్రిబుల్ ఐటీకి ఎంపిక కావడం పట్ల మండల విద్య అధికారి ( ఎంఈఓ) శంకర్, ప్రధానోపాధ్యాయులు సాయిలు హర్ష వ్యక్తం చేశారు.

## ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడిగా మేరుగు. మోహన్ రెండోసారి ఎన్నిక



నర్సంపేట జులై 05 తెలంగాణ పత్రిక :నర్సంపేట ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడిగా మేరుగు. మోహన్ రెండోసారి ఎన్నికయ్యారు. శనివారం ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడి పదవికి ఎన్నికలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో గతేడాది అధ్యక్షులుగా ఉన్న మేరుగు. మోహన్ మరోమారు అధ్యక్షులుగా ఎన్నికైనట్లు ఎన్నికల నిర్వహణ భాద్యులు తెలిపారు. కొత్త కమిటీ సభ్యులు.
1. మేరుగు. మోహన్ , అధ్యక్షులు2. ఆకారపు స్వామి , ఉపాధ్యక్షులు 3. సౌదారపు. మధు, ప్రధాన కార్యదర్శి4. సంగినేని. ప్రశాంత్ , సహాయ కార్యదర్శి5. ఎర్రబెల్లి. విద్యా సాగర్ , కోశాధికారి.... సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు సిపిఎం ధర్నా




సంగారెడ్డి జూలై 5 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి టీ .మాణిక్యం :శిగాచి పరిశ్రమ ప్రమాదంలో మరణించిన కార్మికుల కుటుంబాలకు న్యాయం చేయాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు శనివారం ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చుక్కా రాములు మాట్లాడుతూ, మరణించిన కుటుంబాలకు రూపాయలు కోటి. మరియు గాయపడిన వారికి 50 లక్షల పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇంకా ఎంతమంది మృతులు ఉన్నారో తెలియలేదు అంటూ ఆయన పరిశ్రమ దగ్గరకు వెళ్లి చూశారని తెలిపారు. అక్కడ ఇంకా డెడ్ బాడీలను గుర్తించడం కష్టంగా మారిందని ఇలాంటి అప్పుడు పరిశ్రమకు ఎలాంటి ఆప్షన్స్ లేకుండా యజమాన్యం ఎందుకు ముందడుగు వేసిందని ఆయన సూచించారు. పరిశ్రమలో ఎలాంటి సేఫ్టీ లేకుండా ఇలా నడుపుతున్నారు ఇన్ని రోజులని ప్రభుత్వాన్ని నిలదీశారు. ఏ పరిశ్రమలైన ప్రభుత్వ అనుమతితో ప్రభుత్వానికి అనుకూలంగా నడుచుకోవాలని లేని ఫ్యాక్టరీలను అలాంటి వాటికి చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

# వీరశైవ సమాజ సభ్యులు అందరూ హాజరుకావాలని జిల్లా అధ్యక్షులు ఇప్పపల్లి నర్సింలు పిలుపునిచ్చారు





సంగారెడ్డి కాంసెన్సీ : ( తెలంగాణ పత్రిక ) జులై 5 :జూలై 06 వ తేదీన ఆదివారం వీరశైవ లింగాయత్ భవన నిర్మాణ పూజ కార్యక్రమానికి ప్రతి ఒకరు హాజరుకావాలని సంగారెడ్డి జిల్లా వీరశైవ లింగాయత్ సమాజం అధ్యక్షులు ఇప్పపల్లి నర్సింలు అన్నారు. భవన నిర్మాణ పూజ మరియు మొక్కలు నాటే కార్యక్రమంలో ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా పాల్గొనాలని అన్నారు. అనంతరం యువత అధ్యక్షులు బుగ్గనగారి మల్లికార్జున్ మాట్లాడుతూ జిల్లా నలుమూలల నుండి ప్రతి ఒక్క యువత అధిక సంఖ్యలో పాల్గొనాలని పేర్కొన్నారు.. సమాజ పెద్దలు శివ ప్రసాద్, నాగరాజు, మహిళా అధ్యక్షురాలు పట్లొల్ల అరుణ, మహిళా ఉపాధ్యక్షురాలు వసంత, సెక్రటరీ అంతప్పాగూడెం శివకుమార్, యూత్ ప్రధాన కార్యదర్శి నవీన్ రామోజీ తదితరులు పాల్గొన్నారు.

## వైభవ గీతం పోస్టర్ ను ఆవిష్కరించిన కేంద్రమంత్రి బండి సంజయ్




**కరీంనగర్ టౌన్,జూలై5(తెలంగాణ పత్రిక) :** సినీ గేయ రచయిత గుండేటి రమేష్ రచన,గానం, దర్శకత్వం లో రూపుదిద్దుకోనున్న ఉమ్మడి కరీంనగర్ జిల్లా వైభవ గీతం పోస్టర్ ను కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కరీంనగర్లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దర్శకులు గుండేటి రమేష్ మాట్లాడుతూ ఈనెల 19 నుండి ఉమ్మడి కరీంనగర్ వైభవ షూటింగ్ ప్రారంభమవుతుందని, ఆగస్టు 2న గుండేటి మ్యూజిక్, మూవీస్ ద్వారా ఆల్బమ్ రిలీజ్ అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ యువజన సంఘాల సమితి బిజెపి రాష్ట్ర నాయకులు సొల్లు అజయ్ వర్మ, మాజీ కార్పొరేటర్ బండరమణ రెడ్డి , పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు తదితరులు పాల్గొన్నారు.

## వీరశైవ లింగాయత్ భవన్ నిర్మాణ కార్యక్రమానికి బీబీ పాటిల్ కు ఆహ్వానం

- సంగారెడ్డి వీరసేవ సమాజ అధ్యక్షులు ఇప్పపల్లి నర్సింలు



**సంగారెడ్డి కాంసెన్సీ ( తెలంగాణ పత్రిక) జులై5 :**తేది 06/07/2025 ఆదివారం జరగబోయే వీరశైవ లింగాయత్ భవన నిర్మాణ పూజ మరియు మొక్కల నాటే కార్యక్రమానికి జహీ రాబాద్ మాజీ పార్లమెంట్ సభ్యులు శివ శ్రీ బీబీ పాటిల్ సార్ గారిని ఆహ్వానించిన సంగారెడ్డి జిల్లా వీరశైవ లింగాయత్ సమాజం అధ్యక్షులు ఇప్పపల్లి నర్సింలు, కార్యనిర్వాహక అధ్యక్షులు పట్లోళ చంద్రశేఖర్, జాయింట్ సెక్రటరీ నాగ౯రాజు, అంతప్ప గూడెం శివకుమార్, పట్లోల అశోక్, యువజన అధ్యక్షులు బుగనగారి మల్లికా ర్జున్, నవీన్ రామోజీ,అధ్యక్షురాలు పట్లొల్ల అరుణ , కార్యదర్శి గొర్రెగట్టు శారద తదితరులు పాల్గొన్నారు

## మొహర్రం త్యాగానికి, స్ఫూర్తికి ప్రతీక మాజీ ఎంపీ నామ



**తెలంగాణ పత్రిక జులై 5 (ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో) :**మొహర్రం త్యాగానికి, స్ఫూర్తికి ప్రతీక అని బిఆర్ఎస్ మాజీ లోక్ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. విశ్వాసం, న్యాయం కోసం మహ్మద్ ప్రవక్త మనవడు హజ్రత్ ఇమామ్ హుస్సేన్ చేసిన బలిదానాన్ని గుర్తు చేసుకోవడమే మొహర్రం ప్రత్యేకత అని స్పష్టం చేశారు. మానవజాతిలో త్యాగం, శాంతి, న్యాయం వంటి ఆదర్శాలు మనలో ఎప్పటికీ స్ఫూర్తి నింపుతాయని తెలిపారు. మంచితనం, ధర్మబద్ధత, సేవా మార్గాన్ని గుర్తు చేసుకునే సందర్భమే మొహర్రం అని అభిప్రాయపడ్డారు. ఇమామ్ హుస్సేన్ లాంటి మహోన్నత వ్యక్తుల త్యాగాల నుంచి నేటి తరాలు నేర్చుకోవలసినవి ఎంతో ఉన్నాయని నామ పేర్కొన్నారు. ఈ రోజు త్యాగాన్ని మాత్రమే కాక, ఆ త్యాగం వెనుక ఉన్న విలువలను గుర్తు చేసుకుంటేనే నిజమైన అర్థం దక్కుతుందని అభిప్రాయపడ్డారు

### ఎదులాపురం మున్సిపల్ కమిషనర్ మరియు ఎం ఆర్ ఓ లను కలిసి మున్సిపాలిటీ ప్రజల సమస్యల గురించి వినతి పత్రం అందజేసిన భూక్యా.సురేష్ నాయక్




**తెలంగాణ పత్రిక జులై 5 (ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో) :**శనివారం ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని పలు ప్రజా సమస్యలు అయినటువంటి డంపింగ్ యార్డ్ కు ప్రత్యేక స్థలం కేటాయింపును (ప్రస్తుతం చెత్త డంప్ ను శ్మశాన వాటికలలో డంప్ చేస్తున్నందున వాటివల్ల వచ్చే దుర్వాసన మరియు వర్షాకాలం అయినందున ప్రజలు అంటువ్యాధులతో ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారు) పరిష్కరించాలని కోరుతూ అలాగే స్థానిక శ్రీరామ్ నగర్ లో కల్వర్ట్,రోడ్ లను వీధి దీపాలను,స్తంభాలను మరియు మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో దోమల నివారణకై ఫాగింగ్ చేయాలనే పలు ప్రజా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్ ఆళ్ళ.శ్రీనివాస్ రెడ్డి కి మరియు ఖమ్మం రూరల్ ఎం ఆర్ ఓ రామ్ ప్రసాద్ గార్లకు వినతి పత్రం అందజేసిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్.ఈ సందర్భంగా వారితో పాటు పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జునపు ప్రద్యుమ్న చారి, ఎదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు కళ్లెం శేష్ రెడ్డి,అజ్మీరా.అశోక్ నాయక్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

### ఎంపీ సురేష్ సురేష్ షెట్కర్ కు వీరశైవ సమాజం భవాని నిర్మాణం ఆహ్వానం అందించిన వీర శైవ సమాజం జిల్లా అధ్యక్షుడు ఇప్పపల్లి నర్సింహులు



**సంగారెడ్డి కాంసెన్సీ ( తెలంగాణ పత్రిక)జులై 5 :**తేది 06/07/2025 ఆదివారం జరగబోయే వీరశైవ లింగాయత్ భవన నిర్మాణ పూజ మరియు మొక్కల నాటే కార్యక్రమానికి జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షెట్కర్ సార్ గారిని ఆహ్వానించిన సంగారెడ్డి జిల్లా వీరశైవ లింగాయత్ సమాజం అధ్యక్షులు ఇప్పపల్లి నర్సింలు, కార్యనిర్వాహక అధ్యక్షులు పట్లోల చంద్రశేఖర్, జాయింట్ సెక్రటరీ నాగరాజు, అంతప్ప గూడెం శివకుమార్, నగేష్ పాటిల్, పట్లోల అశోక్, యువజన అధ్యక్షులు బుగనగారి మల్లికార్జున్, నవీన్ రామోజీ,అధ్యక్షురాలు పట్లొల్ల అరుణ , కార్యదర్శి గొర్రెగట్టు శారద తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టు రాధాకృష్ణ చారికి పరామర్శలి



**తెలంగాణ పత్రిక/అసిఫాబాద్ ప్రతినిధి:** ఆసిఫాబాద్ సీనియర్ జర్నలిస్టు రాధాకృష్ణ చారి ఇటీవల కంటి శస్త్ర చికిత్స జరిగిన సందర్భంగా శనివారం ఆయన నివాసానికి టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్ సంఘం నాయకులతో కలిసి ఆయనను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. జర్నలిస్టులకు టీయూడబ్ల్యూజే ( ఐజేయు )ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆత్మస్థైర్యంతో ముందుకెళ్లాలని టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్ ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా అక్రిడేషన్ కమిటీ మెంబర్ ప్రకాష్ గౌడ్ , టీయూడబ్ల్యూజే జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి దేవునూరి రమేష్ తదితరులు ఉన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేసిన సీనియర్ నాయకులు బత్తిని శ్రీనివాస్ గౌడ్



**మల్యాల తెలంగాణ పత్రిక 5 జులై) :**మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన 35 మంది లబ్ధిదారులకు రూ " 7 లక్షల 18 వేల రూపాయల విలువ గల చెక్కులను శనివారం ఎమ్మెల్యే ఆదేశాల మేరకు బత్తిని శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగ ఆనందరెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు శనిగారపు తిరుపతి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వెల్మ లక్ష్మారెడ్డి,ఎడిపల్లి మల్లయ్య, నక్క అనిల్, ఎండి ఇమామ్, ఇట్టిరెడ్డి అంజిరెడ్డి, బండి రవి గౌడ్, కోరే గంగయ్య , మరాఠీ బుచ్చి రెడ్డి ,ఎండి ఇమామ్, బీవీ రమణ పటేల్, శంకర్ గౌడ్, విజయ్ కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## యూరియా దొరకక రైతులు సొసైటీలు, డీలర్ల చుట్టూ పడిగాపులులి

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూలై 5:** నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా ఈ వానాకాలంలో సుమారు 4 లక్షల 15 వేల ఎకరాల్లో వరి పంట సాగు జరిగినట్లు వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేసారు, ఈ సాగుకు 75 వేల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం కాగా, ఇప్పటివరకు కేవలం 25 వేల 580 మెట్రిక్ టన్నుల యూరియానే రైతులకు సరఫరా చేయబడినది ఈ విషయమై నిజామాబాదు కలెక్టరుకు మెమోరాండం ఇచ్చినట్లు ఒక ప్రకటనలో బీజేపీ జిల్లా నాయకుడు దినేష్ కులాచారి తెలిపారు.ఇంకా సుమారు 50 వేల మెట్రిక్ టన్నుల యూరియా కొరత ఉండటంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు.యూరియా దొరకక రైతులు సొసైటీలు, డీలర్ల చుట్టూ తిరుగుతూ పడిగాపులు కాస్తున్నారు. కొన్ని సొసైటీలకు ఇంకా యూరియా కేటాయింపులు లేకపోవడంతో రైతులు ముందుగానే డబ్బులు కట్టి యూరియా



తెప్పించుకునే ప్రయత్నాలు చేస్తున్న యూరియా దొరకడం లేదు.ప్రైవేట్ డీలర్లు మరియు బడా రైతులు పెద్ద మొత్తంలో యూరియా కొనుగోలు చేయడం వల్ల చిన్నకారు, సన్నకారు రైతులకు యూరియా అందకపోవడం వలన వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. యూరియా కొరతను ఆసరాగా చేసుకుని కొందరు వ్యాపారులు యూరియాను బ్లాక్ మార్కెట్లో అధిక ధరలకు అమ్ముతున్నారు అన్నారు. దీనివల్ల రైతులు అడ్డగోలు ధరలు చెల్లించలేక, కొనుగోలు చేసినా అది సరిపోక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.యూరియా కొరత వల్ల రైతులు వేసిన వరి పంట ఎదుగుదల మందగించడంతో రైతులు మరింత నష్టానికి గురికావాల్సి వచ్చే పరిస్థితి ఏర్పడుతుంది. కావున, జిల్లాలో యూరియా కొరత లేకుండా తక్షణమే రైతులకు అవసరమైన యూరియా సరఫరా చేయాలని కోరుతున్నాను. లేనిచో ఈ సీజన్లో వరి పంట దిగుబడి తీవ్రంగా తగ్గి, రైతుల జీవితాలు సంక్షోభంలోకి వెళ్లే ప్రమాదం ఉంది అన్నారు.

## బీసీయోధుల జయంతి, వర్ధంతిలకు బిసి మహనీయులను అవమానానికి గురి చేయడం తగదు

- గుంజపడుగు హరిప్రసాద్
- కుల సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు

**కరీంనగర్ టౌన్,జూలై5(తెలంగాణపత్రిక) :**బీసీ యోధుల జయంతి లేక వర్ధంతి సమయంలో కరీంనగర్ జిల్లా అధికారులు మహనీయులను స్మరించుకోవడంలో వివక్షకు గురిచేయడం తగదని బీసీ కుల సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు.నిన్నటి రోజున జరిగిన దొడ్డి కొమరయ్య వర్ధంతి కార్యక్రమంలో వారిని స్మరించుకోవడంలో జిల్లా అధికారులు వివక్షకు గురిచేయడం తగదని అలా చేసిన అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని వారు అన్నారు.మహనీయుల జయంతి మరియు వర్ధంతి సందర్భంగా బడుగు బలహీన వర్గాల కోసం పనిచేసి తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా వారి జీవితమంతా బీసీ వర్గాల కోసం,బడుగు బలహీన వర్గాల కోసం పనిచేసిన ఎంతో మంది మహనీయులుఅమరులైనారువారి చరిత్రను భావి ప్రపంచానికి తెలియాలన్న, ఈ సమాజానికి తెలియపరచాలన్న వారి జయంతి లేక వర్ధంతిల సందర్భంగా వారికి సరైన గుర్తింపుని ఇచ్చి గౌరవంగా వారిసేవలను స్మరించుకోవడం ద్వారా మహనీయుల చరిత్రను మనం మన బావితరాలకు అందించిన వారమవుతాము. కానీ నిన్న కరీంనగర్ లో జరిగిన దొడ్డి కొమరయ్య వర్ధంతి సందర్భంగా జిల్లా అధికారులు



అగ్రవర్ణాలలో ఉన్న నాయకులకు ఒకతీరుగా బడుగు బలహీన వర్గాల మహనీయులకు ఒక విధంగా వారి వర్గాలను బట్టి ప్రాధాన్యతనిస్తూ వారిని స్మరించుకోవడంలో కూడా వర్గ వివక్షను చూయించినారు. అలా బిసి యోధుల పట్ల వివక్షతను ప్రదర్శించిన కరీంనగర్ జిల్లా అధికారులపైన ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామని దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా కరీంనగర్ జిల్లా అధికారులు పూర్తిగా వివక్షను ప్రదర్శిస్తూ బీసీలలో ఒకటి రెండు కులాల వారిని మాత్రమే ఆహ్వానించి మిగిలిన బడుగు బలహీన వర్గాలను కానీ బిసి కులాలకు కానీ ఎవ్వరికీ కనీస సమాచారం కూడ ఇవ్వకుండా బిసిలను అవమానించడం జిల్లా యంత్రాంగానికి తగదని తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమరయ్య గారికి నివాళులు అర్పించేందుకు వెళ్ళిన బిసి నాయకులకు కుల సంఘాల ప్రతినిధులకు జిల్లా అధికారులు కనీసం కూర్చోవడానికి కుర్చీలు కూడా ఏర్పాటు చేయకుండా ఆరు బయటనే తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమరయ్య చిన్న చిత్రపటం పెట్టి అక్కడే పూలు వేయించిన తీరును బిసి కుల సంఘాలు తీవ్రంగా ఖండిస్తున్నాం అని వారు అన్నారు.గతంలో కూడ బిసి మహనీయుల జయంతి మరియు వర్ధంతిల సందర్భంగా కూడ బిసిలకు ఎవరికీ సమాచారం ఇవ్వకుండా జిల్లా యంత్రాంగం చేపట్టిన సందర్భాలు ఉన్నాయి. దొడ్డి కొమరయ్య వర్ధంతిలో కూడా ఇలాంటి వివక్షనే అధికారులు ప్రదర్శించినారు అలా బిసి కులాల మీద వివక్ష చూయించిన అధికారులు ఎవ్వరైనా సరే ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. లేని ఎడలో బీసీ సమాజమంతా ఏకమై బిసి కుల సంఘాల అధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని బీసీ కుల సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు.

# రైల్ రోకోకు భీం ఆర్మీ మద్దతు

- ఢిల్లీ పాలకులు దిగివచ్చేలా రైల్ రోకో
- బీసీ రిజర్వేషన్ల ఉద్యమంలో పౌర సమాజం కలిసి రావాలి
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత
- ఎమ్మెల్సీ కవితను కలిసి సంఘీభావం ప్రకటించిన నాయకులు

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూలై 5:** ఢిల్లీ పాలకులు దిగివచ్చేలా రైల్ రోకో నిర్వహిస్తామని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తేల్చిచెప్పారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం చేపట్టిన ఈ ఉద్యమంలో పౌర సమాజం కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ జాగృతి, యూపీఎఫ్ ఆధ్వర్యంలో ఈనెల 17న తలపెట్టిన రైల్ రోకోకు భీం ఆర్మీ నాయకులు సంఘీభావం ప్రకటించారు. భీం ఆర్మీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ అలీ ఆయాజ్ ఆధ్వర్యంలో నాయకులు బంజారాహిల్స్ లోని నివాసంలో ఎమ్మెల్సీ కవితతో సమావేశమయ్యారు. రైల్ రోకోకు భీం ఆర్మీ చీఫ్, ఎంపీ చంద్రశేఖర్ ఆజాద్ మద్దతు ప్రకటించారని తెలిపారు. రైల్ రోకోలో తమ పార్టీ నాయకులు,



కార్యకర్తలు పాల్గొంటారని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ, స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రాజకీయ రిజర్వేషన్లు సాధించడంతో పాటు విద్య, ఉద్యోగాల్లోనూ 42 శాతం రిజర్వేషన్లు సాధించుకోవాలంటే కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెట్టడం ఒక్కటే మార్గమన్నారు. రిజర్వేషన్ల పెంపు బిల్లులను రాష్ట్ర శాసనసభ, శాసన మండలి ఆమోదించి కేంద్ర ప్రభుత్వ ఆమోదం కోసం పెంపినా నెలల తరబడి పెండింగ్ లో పెట్టారని తెలిపారు. బీసీ రిజర్వేషన్లు ఇవ్వకుండానే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించే ప్రయత్నాల్లో రాష్ట్ర ప్రభుత్వం ఉందన్నారు. రిజర్వేషన్లు కల్పించకుంటే కాంగ్రెస్ పార్టీకి తగిన రీతిలో బుద్ధి చెప్తామన్నారు. కార్యక్రమంలో భీం ఆర్మీ రాష్ట్ర కార్యదర్శి సత్యనారాయణ, హన్మంతరావు, సురేశ్ కుమార్, యూపీఎఫ్ కో ఆర్డినేటర్ ఆలకుంట హరి తదితరులు పాల్గొన్నారు.రేషన్ కార్డుల రద్దు చేసేందుకు కాంగ్రెస్ సర్కారు కుట్రరాష్ట్రంలో రేషన్ కార్డులను రద్దు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు చేస్తోందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత 'ఎక్స్' వేదికగా ఆందోళన వ్యక్తం చేశారు. వర్షాకాలం నేపథ్యంలో ప్రభుత్వం జూన్ లో ఒకేసారి మూడు నెలల రేషన్ పంపిణీ చేసిందన్నారు. జూన్ లో పంపిణీ చేసిన రేషన్ ను అనివార్య కారణాలతో 7.24 లక్షల కుటుంబాలు తీసుకోలేదని తెలిపారు. రేషన్ తీసుకోకపోవడాన్ని సాకుగా చూపుతూ ఏడు లక్షలకు పైగా కుటుంబాల రేషన్ కార్డులను తొలగించే ప్రయత్నాల్లో ప్రభుత్వం ఉందన్నారు. రాష్ట్రంలో అర్హులైన వారందరికీ కార్డులు ఇస్తామని, అవసరమైతే 30 లక్షల నుంచి 40 లక్షల కార్డులు ఇస్తామని ప్రకటనలు చేయడం తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటి వరకు కొత్తగా ఒక్క కార్డు కూడా ఇవ్వలేదన్నారు. రేషన్ తీసుకోలేదనే కారణంతో రేషన్ కార్డులను తొలగించే ప్రయత్నాలు మానుకోవాలన్నారు. వారికి మరోసారి రేషన్ బియ్యం పంపిణీకి చర్యలు తీసుకోవాలన్నారు. రేషన్ కార్డులు తొలగించే ప్రయత్నాలు చేస్తే ప్రజా ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.

## మావోయిస్టు దామోదర్ లొంగిపోతాడనేది బూటకం

- మావోయిస్టు అధికార ప్రతినిధి జగన్ లేఖ
- సీతక్కను హెచ్చరిస్తూ తాము ఎలాంటి లేఖ విడుదల చేయలేదంటూ స్పష్టీకరణ

**మంగపేట,జూలై 05 (తెలంగాణ పత్రిక) :**జూన్ 1వ తేదీన తెలంగాణ రాష్ట్ర కమిటీ నేత 'బడే దామోదర్' లొంగిపోతున్నట్లు దిన పత్రికలలో, సోషల్ మీడియాలలో విస్తృతంగా జరిగిన ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదని మావోయిస్టు అధికార ప్రతినిధి జగన్ పేరిట ఒక పత్రికా ప్రకటన విడుదలైంది. మీడియా చేసిన ఈ ప్రకటనలలో ఎలాంటి వాస్తవం లేదని.. పోలీసులే కావాలని ఉద్దేశ పూర్వకంగా ఈ దుష్ప్రచారం చేస్తున్నారని జగన్ ఆరోపించారు. గతంలో కూడా దామోదర్ ఎన్ కౌంటర్ లలో చనిపోయినట్లు లేదా లొంగిపోతున్నట్లు అనేక సార్లు ప్రచారం చేశారన్నారు. విప్లవ ప్రజలను గందరగోళ పరచడానికి మానసిక యుద్ధంలో భాగంగానే ఈ దుష్ప్రచారం కొనసాగుతోందన్నారు.సీతక్కను తాము హెచ్చరించలేదు
ఇటీవల మా పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ పేరుతో 26.06 2025న మంత్రి సీతక్కపై వచ్చిన పత్రిక ప్రకటనకు మా పార్టీకి




ఎలాంటి సంబంధం లేదని జగన్ ఆ ప్రకటనలో స్పష్టం చేశారు.అదే విధంగా కేంద్ర (బీజేపీ) ప్రభుత్వం మావోయిస్టు పార్టీపై కొనసాగిస్తున్న పాశవిక 'ఆపరేషన్ కగార్' ను తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం వ్యతిరేకిస్తున్నది. ఎన్ కౌంటర్ లు ఆపాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండు చేస్తున్నది. మావోయిస్టు పార్టీ సమస్య సామాజిక, రాజకీయ సమస్యని, అణిచివేతల ద్వారా మావోయిస్టు పార్టీని నిర్మూలించడం సరైనది కాదనీ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన సంగతి ప్రజలందరికీ తెలిసిందే. ఇది ఇలా ఉంటే తెలంగాణలో మావోయిస్టు పార్టీ కార్యకలాపాలు లేకపోయినప్పటికీ పోలీసులు. మాత్రం మావోయిస్టు పార్టీకి



ప్రజలు ఎలాంటి సహకారాన్ని అందించకూడని, సహకరించిన వారిపై కఠినంగా వ్యవహరిస్తామని, మావోయిస్టు పార్టీ ఊరిలోకి వస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఆసిఫాబాద్ జిల్లాలలో అమాయక ఆదివాసి ప్రజలను పోలీస్ స్టేషన్ లకు పిలిచి బెదిరింపులకు గురి చేస్తున్నారు. ఇది తెలంగాణ ప్రజలు గమనించాలని తెలియజేస్తున్నామని.అధికార ప్రతినిధి జగన్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## పుట్టిన రోజున అంగన్వాడీ విద్యార్థులకు చేయూత

**మంగపేట,జూలై 05(తెలంగాణ పత్రిక) :**కట్కూరి (బచ్చలపల్లి) మనోజ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కమలాపురం ఒడిశా కాలనీ లో ఉన్నటువంటి అంగన్వడి లో 25 మంది పిల్లలకు పలకలు,బుక్స్, పెన్సిల్స్,కంపాక్స్,చాక్ మార్స్,రబ్బర్స్,బలపాలు,చాక్లెట్స్,బిస్కెట్స్ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కోడెల నరేష్ ప్రధానకార్యదర్శి మునిగాల రాకేష్ గౌరవసలహాదారులు మునిగాల వెంకటేశ్వర్లు టీచర్ రజిత ట్రస్ట్ సభ్యులు నగేష్ తేజ సమ్మరావు ఇంత్యాహాజ్ పాల్గున్నారు అలాగే మనోజ్ కుమార్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు ట్రస్ట్ తరుపున తెలియజేశారు ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ , ప్రధానకార్యదర్శి నరేష్ రాకేష్ లు మాట్లాడుతూ ఎవరైనా




ఇలాంటి శుభకార్యాలు జరుపుకునేవారు జ్వాలా ట్రస్ట్ కి తెలియజేసినచో మేమందరం సహకరించి ఇలాంటి బీదవారికి మీ పేరు ఎన్నో ఇలాంటి కార్యక్రమాలు చేపడతామని పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు
మాకు సహకరించే దాతలందరికి పేరు పేరునా హృదయ పూర్వ క కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఎల్ఎండి జెట్ స్కి స్కూటర్ తరలింపును అడ్డుకున్న బిఆర్ఎస్ నగర శాఖ





**కరీంనగర్ టౌన్, జూలై5(తెలంగాణ పత్రిక) :**కరీంనగర్ లోగల లోయర్ మానేరు లో బి ఆర్ ఎస్ ప్రభుత్వం హయాంలో అప్పటి రాష్ట్ర మంత్రి ప్రస్తుత శాసనసభ్యులు గంగుల కమలాకర్ నేతృత్వంలో నగరపాలక సంస్థకు కేటాయించిన సీఎం అస్యూరెన్స్ నిధుల ద్వారా కొనుగోలు చేసిన జెట్ స్కి స్కూటర్ ను నేడు పర్యాటక శాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్ కు తరలిస్తున్న విషయాన్ని తెలుసుకొని బిఆర్ఎస్ పార్టీ నగర శాఖ అధ్యక్షులు చల్ల హరిశంకర్ ఆధ్వర్యంలో లేక్ పోలీస్ స్టేషన్ వద్ద ధర్నా నిర్వహించారు. కరీంనగర్ నగర ప్రజల డబ్బులతో కొనుగోలు చేసిన స్కూటర్ ను వెంటనే తిరిగి తీసుకురావాలంటూ నినాదాలు చేశారు. జై కేసీఆర్ జై గంగుల జై వినోద్ అంటూ నినాధాలు చేశారు. ధర్నా విషయం తెలుసుకున్న పర్యాటకశాఖ అధికారులు తిరిగి జెట్ కి స్కూటర్ను మానేరు నదిలో యధాస్థానానికి చేర్చారు. ఈ సందర్భంగా నగర బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు చల్ల హరిశంకర్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ హయాంలో కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో మాజీ మంత్రి గంగుల కమలాకర్ కరీంనగర్ పై ప్రత్యేక దృష్టితో కరీంనగర్ పట్టణాన్ని అభివృద్ధి లో హైదరాబాద్ తర్వాత రెండో స్థానంగా ఉంచేందుకు వందల కోట్ల రూపాయలను తీసుకువచ్చి అభివృద్ధి చేసిన విషయాన్ని గుర్తు చేశారు. అందులోనే భాగంగా 24 టీఎంసీల నీటి నిలువ సామర్థ్యం గల లోయర్ మానేరు నదియందు పర్యాటక రంగంగా అభివృద్ధి చేసెందుకు మానేరు నదిలో రెండు జెట్స్ కి స్కూటర్లను, క్రూఈజ్ బోట్ ను కొనుగోలు చేసి కాళేశ్వరం జలాలతో మానేరు నదిలో ఎప్పుడూ 20 టీఎంసీలు తగ్గకుండా నీరు నిల్వ ఉంచి పర్యాటకులకు ఆహ్లాదకరంగా ఉండేందుకు బోట్లను నడిపిన విషయాన్ని గుర్తు చేశారు. ఒకప్పుడు మానేరు వద్ద పర్యాటకులతో కలకలలాడేదని ఇటు మానేరు తో పాటు దక్షిణ భారతదేశంలోనే కరీంనగర్ నగరం ఒక పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందాలనే సంకల్పంతో మానేరు రివర్ ఫ్రంట్ లాంటి ఒక గొప్ప ప్రాజెక్టును అప్పటి ముఖ్యమంత్రి కెసిఆర్ ను ఒప్పించి, కరీంనగర్ కు తీసుకువచ్చిన ఘనత మాజీ మంత్రి గంగుల కమలాకర్ మాజీ ఎంపీ బోయిన్పల్లి వినోద్ కుమార్ కే దక్కుతుందన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడదిన్నర కాలంలో కలకలాడిన మానేరు వెలవెలబోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఓవైపు మానేరు రివర్ ఫ్రంట్ పనులు ఆపేశారని, ఎల్ఎండిలో నీటి నిలువ డెడ్ స్టోరేజ్ కి పడిపోయిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఇటు ఎల్ఎండిలో నీళ్లు నింపడంతో పాటు పర్యాటకంగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. దాంతోపాటు రివర్ ఫ్రంట్ పనులు కూడా పూర్తి చేయాలన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం కరీంనగర్ ప్రజలకు సంబంధించిన ఏ ఆస్తిని తరలించాలని చూసిన బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అడ్డుకుంటు ందనిహెచ్చరించారు.మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ,కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా తెలంగాణ రాష్ట్రాన్ని నీటితో సస్యశ్యామలం చేసిన అపర భగీరథుడు కేసీఆర్ అని, ఆయన బాటలోనే నడుస్తూ కరీంనగర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన గొప్ప నాయకుడు గంగుల కమలాకర్ అన్నారు. కరీంనగర్లో గంగుల కమలాకర్ చేసిన అభివృద్ధిని గంగుల కమలాకర్ పేరును కనుమరుగు చేసే దిశగా కాంగ్రెస్ నాయకులు కుట్ర పన్నుతున్నారని,అందులో భాగంగానే నేడు దొంగతనంగా ఎల్ఎండి లో ఉన్నటువంటి స్కూటర్ను హైదరాబాద్ కు తరలించే ప్రక్రియ చేపట్టారని విమర్శించారు. గంగుల కమలాకర్ చేసిన అభివృద్ధిని కానీ వారి ఆనవాళ్లను కానీ తుడిచేస్తామంటే ఊరుకునే ప్రసక్తే లేదని,కరీంనగర్ ప్రజల డబ్బులు ద్వారా కొనుగోలు చేసిన జెట్ కి స్కూటర్ను తిరిగి తెప్పించడమే ఇందుకు నిదర్శనం అన్నారు. కరీంనగర్ ప్రజల ఆస్థి కాపాడుకోవడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నగర బీఆర్ఎస్ అధ్యక్షులు చల్ల హరిశంకర్ తో పాటు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ అనిల్ కుమార్ గౌడ్, మాజీ కార్పొరేటర్లు దిండిగాల మహేష్,ఏవి రమణ, మాజీ వైస్ ఎంపీపీ తిరుపతి నాయక్, మైనార్టీ శాఖ అధ్యక్షులు మీర్ షౌకత్ ఆలీ, ప్రధాన కార్యదర్శి వాజిద్ హుస్సేన్,పార్టీ డివిజన్ అధ్యక్షులు చేతి చంద్రశేఖర్,ఆరే రవి, జల్లోజి శ్రీనివాస్, నారదాసు వసంతరావు,
నదీమ్, ఒడ్నాల రాజు, పటేల్ సుధీర్ రెడ్డి,కొత్త అనిల్ కుమార్, బి ఆర్ ఎస్ వి నాయకులు చుక్క శ్రీనివాస్, నరేష్ రెడ్డి, నాయకులు ధీరజ్, ఉమాశంకర్, పలువురు బిఆర్ఎస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు విఘాతం

- వాల్టా చట్టానికి తూట్లు
- హుస్నాబాద్ పరిసర గ్రామాలలోవిచ్చలవిడిగా గుట్టలు ధ్వంసం
- పచ్చిమట్ల రవీందర్ గౌడ్, బి ఎస్ పి నియోజకవర్గ ఇన్చార్జ్




**హుస్నాబాద్, జూలై 5 (తెలంగాణ పత్రిక) :**హుస్నాబాద్ మండలంలోని పరిసర గ్రామాలైన ఉమ్మాపూర్, మమదాపూర్ ,జిల్లాల గడ్డ, మిర్జాపూర్ తదితర ప్రాంతాలలో గుట్టలను ధ్వంసం చేస్తూ పర్యావరణ పరిరక్షణకు విఘాతం కలిగిస్తూ వాల్టా చట్టానికి తూట్లు పొడుస్తున్నారని బిఎస్పి నియోజకవర్గ ఇన్చార్జి పచ్చిమట్ల రవీందర్ గౌడ్ ఆరోపించారు శనివారం హుస్నాబాద్ పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ పాలనలో అవకతవకలు జరగాయని, రోడ్లు నాణ్యత లేవని, ఇసుక, అక్రమ మట్టి రవాణా, గుట్టలను ధ్వంసం చేయడం జరిగిందని ఆయన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో భూ కబ్జాలు జరిగాయని, అసైన్డ్ భూములు, ప్రభుత్వ భూములు కాంగ్రెస్ పార్టీ అండదండలతో కొంతమంది నాయకులు అమాయక ప్రజలకు నోటరీ ద్వారా అమ్మారని, రిజిస్ట్రేషన్ కాకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఇల్లు నిర్మించుకునేందుకు బ్యాంకులో లోనులు రాకుండా ఇప్పటికీ ఇబ్బంది పడుతున్నారని ఆరోపించారు.విచ్చలవిడిగా గ్రానైట్ల పర్మిషన్లు ఇవ్వడం వల్ల రైతులను ప్రజలను కోతులు పంట నష్టం చేయడం, ప్రజలపై దాడి చేయడం, కొంతమంది చనిపోయిన సందర్భాలు కూడా ఉన్నాయని,అదేవిధంగా గ్రామాలలో బెల్ట్ షాప్ ల సమస్య గ్రామీణ కుటుంబాలు విచ్ఛిన్నమవుతున్నాయని, ఇంకా అనేక రకాల సమస్యలకు కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీలే కారణమని ఆయన తెలిపారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో జెడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికలలో బీఎస్పీ పార్టీని బలోపేతం చేసి ఆదరించాలని,అలా చేస్తే హుస్నాబాద్ నియోజకవర్గంలో బెల్ట్ షాపులు, కోతుల బెడద లేకుండా చేస్తామని ప్రజలకు హామీ ఇవ్వడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ , పచ్చిమట్ల రవీందర్ గౌడ్, జిల్లా నాయ కులు శంకర్, పార్టీ అధ్యక్షులు వెలుపుల రాజు, జేరిపోతుల రవీందర్, ఖాతా శ్రీకాంత్, పొన్నాల స్వామి, జేరిపోతుల రాజు,విక్రమ్ చంచల, మొగిలి పాక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జయప్రదం చేయాలని సిఐటియు ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

- జిల్లా నాయకులు నీలం మల్లేశం



**సంగారెడ్డి కాంసెన్సీ ( తెలంగాణ పత్రిక) జులై 5 :** భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కుల రక్షణ కై జరిగే జూలై 9 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయు జిల్లా నాయకులు నీలం మల్లేశం కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు.సమ్మె ను జయప్రదం చేయాలని ఈరోజు సిఐటియు ఆధ్వర్యంలో సదాశివపేట పారిశ్రామిక ప్రాంతంలో అన్ని బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా నీలం మల్లేశం మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులకు నేడు ముప్పు ఏర్పడిందని అన్నారు. కార్పొరేట్ల ప్రయోజనాల కోసం నాలుగు లేబర్ కోడ్ లను అమలులోకి తెచ్చారని, 8 గంటల పనిని రద్దు చేసి 12 గంటల పనిని చట్టబద్ధం చేస్తున్నారని విమర్శించారు. సామాజిక భద్రత పథకాలకు నిధులు తగ్గిస్తూ, చివరికి కార్మిక సంఘాలను సైతం రద్దు చేసేందుకు కూడా బరితెగించిందని విమర్శించారు. యాజమాన్యాలతో బేరసారాలు ఆడే అనే హక్కును తొలగించి భారత్ న్యాయ సంహిత చట్టం ద్వారా నాన్ బేయిలబుల్ కేసులుగా మార్చడం, పని స్థలాల వద్ద గేటు మీటింగ్లో కరపత్రాలు పంపిణీ వంటి వాటిని సైతం నిషేధించడం ద్వారా రాజ్యాంగం కల్పించిన హక్కులన్నిటిని తుంగలోకి తొక్కుతున్నారని విమర్శించారు. చట్టాలు అమలు చేయని యాజమాన్యాలకు శిక్షలు తగ్గించడం కార్మిక శాఖను పూర్తిగా ఫెసిలిటెట్ విభాగంగా మార్చడం కార్మికులకు వెట్టి చేసే విధంగా లేబర్ కోడ్ లను రూపొందించాలని విమర్శించారు. కార్మికులకు సమ్మె చేయలేని పరిస్థితులను కల్పించి నాలుగు లేబర్ కోడ్ ల ద్వారా కార్మికులను తిరిగి బానిసత్వంలోకి నెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. కార్మిక చట్టాలను రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి ప్రజలు కార్మికులు సిద్ధంగా ఉండాలని, జూలై 9న జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులు ప్రజల అధిక సంఖ్యలో పాల్గొని తమ నిరసనను తెలియజేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో నాయకులు శ్రీనివాస్ ప్రసాద్ మోహన్ చారి తదితరులు పాల్గొన్నారు

# సాంఘిక సంక్షేమ శాఖ రెసిడెన్షియల్ బాలికల పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్ పి ప్రావీణ్య, శుభ్రత, పారిశుధ్యంపై రోజువారీ పర్యవేక్షణ నిర్వహించాలి





**తెలంగాణ పత్రిక ప్రతినిధి జులై 05 సంగారెడ్డి జిల్లా :**సాంఘిక సంక్షేమ శాఖ రెసిడెన్షియల్ బాలికల పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్ పి ప్రావీణ్య, పాఠశాలలో శుభ్రత పారిశుధ్యంపై రోజువారీ పర్యవేక్షణ నిర్వహించాలి విద్యార్థుల భద్రత, వసతులపై ప్రత్యేక దృష్టి జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య,పటాన్చెరు మండలం, ఇస్నాపూర్ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ బాలికల పాఠశాలను జిల్లా కలెక్టర్ ప్రావీణ్య శనివారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. విద్యార్థులకు అందుతున్న వసతులు, హాస్టళ్ల పరిశుభ్రత, ఆహార నాణ్యత, బోధన విధానాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు.సమస్యలు,అవసరాలు,అభిప్రాయాలు స్వయంగా తెలుసుకున్నారు. మీ ఈ భవిష్యత్తు బాగుండాలి అంటే బాగా చదవాలి, ధైర్యంగా ఉండాలని అన్నారు.విద్యార్థుల భద్రత, మౌలిక వసతుల మెరుగుదల కోసం నిరంతరం నిఘా ఉంచాలని, తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తనిఖీల్లో భాగంగా టాయిలెట్లు, భోజన శాల, వసతిగృహాలను పరిశీలించి అవసరమైన అభివృద్ధి పై అధికారులకు సూచనలు చేశారు. ప్రతి విద్యార్థి ఆరోగ్యంగా భద్రంగా ఉండేలా పాఠశాల వాతావరణం ఉండాలన్నారు . అధ్యాపకులు ఎప్పటికప్పుడు విద్యార్థులతో మాట్లాడుతూ వారిని పరిశీలిస్తూ ఉండాలన్నారు.పాఠశాలలో శుభ్రత, పారిశుధ్యంపై రోజువారీ పర్యవేక్షణ నిర్వహించాలని పేర్కొన్నారు. విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను వినియోగించుకొని కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరాలని ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులకు సూచించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# తాగునీటి సమస్యపై స్పందించిన కేంద్ర మంత్రి బండి సంజయ్

- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిని కలిసిన గిరిజన నాయకులు తిరుపతి నాయక్, రాజు నాయక్





**అక్కన్నపేట, జూలై 5 (తెలంగాణ పత్రిక) :**హుస్నాబాద్ నియోజకవర్గంలోనే అక్కన్న పేట మండల పరిధిలో ఉన్నటువంటి వివిధ తండాలలో నెలకొన్న సమస్యలపై శనివారం కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ని బిజెపి గిరిజన నాయకులు గుగులోతు తిరుపతి నాయక్, దుబ్బ తండా మాజీ సర్పంచ్ మాలోతు రాజు నాయక్ లు కలిసి వినతి పత్రం అందించారు.దుబ్బ తండా పరిధిలో తాగునీటికి తండావాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మంత్రి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి తండాకు బోరుబావిని మంజూరు చేయడం జరిగిందని తాజా మాజీ సర్పంచ్ రాజు నాయక్ తెలిపారు అదేవిధంగా తండాకు సరైన రోడ్డు సౌకర్యం లేక ఇబ్బందులకు గురవుతున్నామని తెలుపగా సమస్యపై స్పందించి వెంటనే పరిష్కారం చూపే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. తాగునీటి కష్టాలను తొలగించి బోరుబావి మంజూరు చేసినందుకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కి రాజు నాయక్ కృతజ్ఞతలు తెలిపారు.

# ధర్మపురి మండల కేంద్రంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్



**తెలంగాణ పత్రిక (ధర్మపురి మండలం) జూలై 5 :**జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ శనివారం ధర్మపురి మండల కేంద్రంలో విస్తృతంగా పర్యటించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలను పరిశీలించి, ప్రమాదకర స్థితిలో ఉన్న తరగతి గదులను తక్షణమే కూల్చి వేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.తరువాత సానిటేషన్ అంశంపై అధికారులతో సమీక్షించారు. డ్రైనేజీ,కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచి పరిశుభ్రత కోసం తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. రానున్న రోజుల్లో వర్షాలు అధికంగా కురిసే అవకాశం ఉండటంతో గోదావరి తీర ప్రాంతాన్ని పరిశీలించి,లోతట్టు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేసేందుకు ముందస్తు ఏర్పాట్లు చేయాలని ఆదేశాలు ఇచ్చారు.తరువాత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్ నిర్మాణాన్ని వేగవంతం చేయాలని సూచించారు.అనంతరం మున్సిపల్ అధికారులు నిర్వహించిన వనమహోత్సవంలో పాల్గొని స్వయంగా చెట్లు నాటారు.ధర్మపురి కేంద్రంలో స్వయం ఉపాధితో అగరత్తులు తయారు చేస్తున్న వారిని కలసి,తయారీ విధానాల గురించి అడిగి తెలుసుకున్నారు.వారిని ప్రోత్సహిస్తూ మరింత పరిమాణంలో ఉత్పత్తి చేసే విధంగా ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మరియు ఇన్చార్జ్ తహసిల్దార్,మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# హేమచలంలో భక్తుల రద్దీ



**మంగపేట,జూలై 05 (తెలంగాణ పత్రిక) :**మండలంలో ప్రముఖ పుణ్యక్షేత్రం మల్లూరు శ్రీహేమాచల శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి చెంచులక్ష్మి ఆదిలక్ష్మి అమ్మవార్ల దేవస్థానం లో శనివారం స్వాతి నక్షత్రం సందర్భంగా స్వామి వారికీ అమ్మవార్లకి మాసకల్యా ణం(శాంతి కళ్యాణం) పురోహితులు ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో నిర్వహించారు ఘనంగా జరిగిన స్వామివారి కళ్యాణం తిలకించడానికి భక్తులు అధిక సంఖ్యలో రావడంతో ఆలయ ప్రాంగణం అంతా భక్తులతో రద్దిగా మారి హరినామా స్మరణతో నరసింహుడి గుడి మర్మోగింది.

# బాసర అర్జీయు కేటీ ప్రవేశానికి అర్హత సాధించిన నల్లగొండ నిఖిత



**వీణవంక ప్రతినిధి, జులై 5(తెలంగాణ పత్రిక) :**జెడ్ పి హెచ్ ఎస్ చల్లూరు మండలం వీణవంక చెందిన నల్లగొండ నిఖిత ఇటీవల ఎస్ఎస్సి లో 562మార్కులు సాధించి, హుజురాబాద్ నియోజకవర్గం ప్రభుత్వ పాఠశాలలో 562 పొంది మొదటి స్థానం సాధించి,శుక్రవారం విడుదలైన బాసర ఆర్జీయూకేటీ ప్రవేశ ఫలితాలలో నల్లగోని నిఖిత ఎంపిక కావడం వల్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంపత్ కుమార చారి, ఉపాధ్యాయులు గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.

# ఇచ్చోడ పిహెచ్సి ఆసుపత్రిని సందర్శించి అదనపు డిఎంహెచ్ఓ మనోహర్



**తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ - జులై 05 :-** ఇచ్చోడ మండలంలోని స్థానిక పిహెచ్సి ఆసుపత్రినిఅదనపు డిఎంహెచ్ఓ మనోహర్ సందర్శించి సందర్శించడం జరిగింది. ఆయన పలు రికార్డులను సమీక్షించి, ఎఎన్సి కేసులు, ఎన్సిడి స్క్రీనింగ్, సికిల్ సెల్ స్క్రీనింగ్ గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగేసీజనల్ వ్యాధులు, హై రిస్క్ కేసుల గురించి అడిగి తెలుసుకున్నారు అలాగే పలు సూచనలు ఇచ్చారు. ఆరోగ్యపస్తాల కార్యక్రమాన్ని నిర్వహించిఈ కార్యక్రమంలో డాక్టర్ కిరణ్ కుమార్ ఏం ఓ, ప్రశాంత్ ఏంఎల్ ఎచ్పి, రాథోడ్ కైలాష్ హెచ్ ఏ , సుజాత విజయలక్ష్మి ' ఏఎన్ఎం, ఆశ వర్కర్లు , వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఈవీఎం గోడౌన్ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్



**జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జులై 5 :**జగిత్యాల జిల్లా కేంద్రంలోని ధరూర్ క్యాంప్ ఈవీఎం గోడౌన్ కేంద్రంను రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు.ఈవిఎం భద్రతకు సంబంధించి ప్రతి నెలలో తనిఖీ చేయనున్నారు.ఈరోజు ఈవీఎం గోడౌన్ కేంద్రంను సందర్శించడం జరిగిందని తెలిపారు.కలెక్టర్ వెంట అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్,ఎలక్షన్ సూపరింటెండెంట్,జగిత్యాల అర్బన్ తహసిల్దార్ రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకులకు దీటుగా సహకార సంఘం రుణాలు

- పిఎసిఎస్ చైర్మన్ నలజాల శ్రీనివాసరావు




**కోదాడ : జూలై 05(తెలంగాణ పత్రిక ) :**కోదాడ మండలం యర్రవరం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వ్యవసాయానికి అనుబంధంగా డైరీ ఫామ్స్ లకు, గొర్ల కొనుగోలుకు సహకార సంఘం రైతులకు సుమారుగా 10 లక్షల రూపాయలను చెక్కులను సంఘ రైతులకు అందజేశారు. పిఎసిఎస్ చైర్మన్ నలజాల శ్రీనివాసరావు చైర్మన్ మాట్లాడుతూ రుణాలను రైతులు సద్వినియోగం చేసుకొని వ్యవసాయం అనుబంధంగా గొర్ల పెంపకం డైరీ ఫార్మ్ ని అభివృద్ధి చేసుకోవాలని అన్నారు. తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి సంఘ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సంఘ సభ్యులను తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ డైరెక్టర్లు వల్లపు సుదర్శన్, సూరపల్లి మంగమ్మ, అన్నం రవీందర్ రెడ్డి, వెల్సమ్మ, గుగులోతు రవి, వాంకుడోత్ సైదా, సంఘ కార్యదర్శి సంఘ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తాంజనేయ స్వామి దేవాలయంలో అంగరంగ వైభవంగా
# ఆషాడ మాసం గోరింటాకు వేడుకలు



**జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,జులై, 5 (తెలంగాణ పత్రిక ):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని మెట్టుపల్లి గ్రామంలో లలితా మాత కోలాట బృందం మహిళలచే శుక్రవారం రాత్రి అంగరంగ వైభవంగా భక్తాంజనేయ స్వామి దేవాలయంలో గోరింటాకు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి భక్తాంజనేయ స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ పెండల రాజేందర్ మాట్లాడారు. భక్తాంజనేయ స్వామి ఆశీస్సులతో గ్రామ ప్రజలు అష్టైశ్వర్యాలతో, సుఖశాంతులతో, పిల్లాపాపలతో, పాడిపంటలతో కలకాలం నిండు నూరేళ్లు సుఖంగా వర్ధిల్లాలని ఆయన అ కాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఏకాంబ సుగుణ రామారావు. తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి తుమ్మ మోహన్ రావు. లలిత మాత కోలాటం బృందం సభ్యులు గ్రామ మహిళలు భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కొడిమ్యాల పద్మశాలి సేవా సంఘం అధ్యక్షుల కార్యవర్గ సమావేశం



**కొడిమ్యాల జులై 05.తెలంగాణ పత్రిక :** కొడిమ్యాల మండల కేంద్రంలోని పద్మశాలి సేవ సంఘం స్థాపన :1967 (సంవత్ 2024) పద్మశాలి సేవా సంఘం, కొడిమ్యాల 3.1300 రిజిస్టర్ (మండలం: కొడిమ్యాల, జిల్లా: కరీంనగర్)తేదీ : 05/07/2025. కొడిమ్యాల మండల కేంద్రంలోని పద్మశాలి సేవా సంఘం 05/01/2005 ప్రాంతీయ అధ్యక్ష, కార్యదర్శి మరియు కార్యవర్గ సభ్యుల సమక్షంలో చెన్న దేవేందర్ తండ్రి చెన్న హన్మంతు గతంలో వ్రాసి ఇచ్చిన భూమికి బదులుగా, వారి కుమారులు"సంఘానికి తిరిగి ఇచ్చిన"భూమికి బదులుగా వారు... పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు కార్యవర్గం కుల బాంధవుల సమక్షంలో సమస్య పరిష్కరించుకొని అనగా డబ్బుల రూపంలో 5,01,116. (ఐదు లక్షల ఒకవేయ్యి శ్రమాసంఖ్య పదహారు రూపాయలు మాత్రమే)ఈ మొత్తాన్ని యూనియన్ బ్యాంకులోని చెక్ నంబర్ 0350 5,05/01/20055 సంఘంలో కమిటీ సభ్యుల అందరి సమక్షంలో సమకూర్చారు.కుమారులు డబ్బులు చెల్లించిన వారు. 1)చెన్న దేవరాజం. 2) చెన్న రాయముల్లు. 3)చెన్న దేవేందర్. ముగ్గురు అన్నదమ్ములు కలిసి డబ్బులతో పాటు ఈ ధృవీకరణ అందించారు.ఈ తీర్మానం సంఘ కార్యవర్గం సభ్యుల కుల బాంధవుల చరచనగా తీర్మానించి తీసుకోబడింది.

## నిశ్శబ్దం పుస్తక రచయితకు ఘన సన్మానం



**మల్లాపూర్ జూలై 5 (తెలంగాణ పత్రిక) :** మండలంలోని మొగిలిపేట గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాద్యాయుడు శ్రీ పెరంబదూర్ లింబగిరిస్వామి ఇటీవల నిశ్శబ్దం అనే పుస్తకంను రచించాడు. కాగా ఆయనను శనివారం బీసీ సంక్షేమ సంఘం మండలాధ్యక్షుడు ఎనుగందుల రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడంతో పాటు, జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో రచయిత లింబగిరి స్వామి మరిన్ని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని కోరారు. ఇక్కడ తహసీల్దార్ రమేష్ గౌడ్, నాయబ్ తహసీల్దార్ శ్రీనివాస్, మాజీ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు రుద్ర రాంప్రసాద్, నాయకులు గడ్డం అశోక్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా ఎన్నికైన రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు రామ్ చందర్రావు ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరై శుభాకాంక్షలు తెలిపిన

- బిజెపి జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి



**కొత్తగూడెం ఆర్ సి జూలై 5 (తెలంగాణ పత్రిక ) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.రాష్ట్ర అధ్యక్షుడికి భద్రాచలం ప్రసాదాన్ని ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు.కేంద్ర బొగ్గు గనిశాఖ మాత్యులు గౌరవ కిషన్ రెడ్డి,ని కలిసి సింగరేణి లోని పలుసమస్యల గురించి వివరించారు ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి,జిల్లా నాయకులు పూదరి సతీష్ మరియు జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## బాసర ట్రిపుల్ ఐటీకి 22 మంది విద్యార్థుల ఎంపిక'

**ఎల్లారెడ్డి, జులై5(తెలంగాణ పత్రిక):** సదాశివనగర్ మండలం నుంచి బాసర ట్రిపుల్ ఐటీకి 22 మంది విద్యార్థులు ఎంపికైనట్లు మండల విద్యాధికారి యోసేఫ్ తెలిపారు. ఆదర్శ పాఠశాల నుంచి శరణ్య,జి గౌతమి,జి వర్షిత,జె లక్ష్మీ ప్రసన్న,టి హాసిని,వి శ్రీకర్,హర్షవర్ధన్,రాహుల్,వి సంజన,వి కీర్తి,మధుమిత,పర్ణిక,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉత్తనూర్ నుంచి టీ శ్రీకాంత్,కె కిరణ్,పద్మాజీవాడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి డి హర్షిత,పి నందిని,కె శ్రీధర్ ఎంపికయ్యారు.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కల్వరాల నుంచి జి భావిక,రిమ్స,జి రచన,సీహెచ్ దివ్య,కె లికిత ఎంపికైనట్లు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తెలియజేశారు.ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ..... విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదుగుతున్నప్పుడు ఉపాధ్యాయులకు ఎంతో సంతోషాన్ని ఇస్తుందని పేర్కొన్నారు.ప్రస్తుతం పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు సైతం వీరిని ఆదర్శంగా తీసుకొని చదువుపై దృష్టి పెట్టాలని విద్యార్థులకు సూచించారు.




# ఆపదలో సీఎం సహాయనిధి ఆపద్బాంధవునిలా ఆదుకుంటుంది

- శాయంపేటలో సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు




**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,జులై, 5 (తెలంగాణ పత్రిక):** ఆపదలో సీఎం సహాయనిధి ఆపద్బాంధవునిలా ఆదుకుంటుందని భూపాలపల్లి ఎమ్మెల్యే సత్యనారాయణ రావు అన్నారు. శనివారం భూపాలపల్లి నియోజకవర్గంలోని శాయంపేట మండలం వివిధ గ్రామాలకు చెందిన మొత్తం 23 మంది సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు రూ.6,84,500 విలువైన చెక్కులను ఎమ్మెల్యే మండల కేంద్రంలోని రైతు వేదికలో అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే కార్యక్రమాన్నుద్దేశించి మాట్లాడుతూ... అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలవడమే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ లక్ష్యమన్నారు. పేద ప్రజలను ఆర్థికంగా ఆదుకునేందుకు ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే అన్నారు. సీఎం సహాయనిధి ద్వారా పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతుందన్నారు. మానవతాదృక్పథంతో సీఎం రేవంత్ రెడ్డి దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికీ ఆర్థిక సహాయాన్ని మంజూరు చేస్తున్నట్లు ఎమ్మెల్యే చెప్పారు. ప్రైవేటు, కార్పోరేట్ ఆసుపత్రుల్లో ఖరీదైన వైద్య చికిత్స చేసుకోలేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్న ఎన్నో కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఆసరగా నిలుస్తుందన్నారు. బాధితులకు అవసరమైన సమయంలో సీఎం రిలీఫ్ ఫండ్ ను తప్పక సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు ప్రజా ప్రతినిధులు, మండల కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## సీనియర్ కాంగ్రెస్ నాయకులు పైడిపల్లి మనోహర్ మృతి పట్ల సంతాపం తెలిపిన

- రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల
- కాంగ్రెస్ జెండా కప్పి నివాళులర్పించిన కొత్వాల కాంగ్రెస్ శ్రేణులు



**కొత్తగూడెం ఆర్ సి జూలై 5 (తెలంగాణ పత్రిక ) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. సీనియర్ కాంగ్రెస్ నాయకులు మున్సిపల్ కాంట్రాక్టర్,పైడిపల్లి మనోహర్ రావు,అనారోగ్యంతో మరణించారు. శనివారం పాల్వంచ పట్టణ పరిధి,గట్టాయిగూడెం, లోని ఆయన స్వగృహంలోని భౌతిక కాయానికి,రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన భౌతిక కాయం మీద,కాంగ్రెస్ జెండా కప్పి,కొత్వాల,తో పాటు కాంగ్రెస్ శ్రేణులు సంతాపం తెలిపారు. మనోహర్, కుమారుడు,పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, ను పరామర్శించి సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, మాజీ జడ్పిటిసి ఎర్రంశెట్టి ముత్తయ్య, నాయకులు మహిపతి రామలింగం, కాల్వ భాస్కరరావు, ఎస్వీఆర్కే ఆచార్యులు, కనగాల నారాయణ, కాపర్తి వెంకటాచారి, కందుకూరి రాము, ఉండేటి శాంతి వర్ధన్, వై వెంకటేశ్వరరావు, పులి సత్యనారాయణ, ధారా చిరంజీవి, పాకలపాటి రోశయ్య చౌదరి, మాలోత్ కోటి నాయక్, కాపా శ్రీను, షేక్ చాంద్ పాషా, డిష్ నాగేశ్వరరావు, దప్పు రాము, నల్లమల సత్యం, ఎస్కే షఫీ, కాటుమాల విజయబాబు, జగన్నాథం అజిత్, వేణు, రమేష్, చందు, కిరణ్,రాంబాబు,దారి యాకయ్య,, భాషా తదితరులు పాల్గొన్నారు.

# కారుకొండ గుట్ట నుంచి నిత్యం మట్టి తొలకలు

- చోద్యం చూస్తున్న రెవిన్యూ అండ్ మైనింగ్ అధికారులు
- కాసులకు కక్కుర్తి పడి పట్టించుకోని అధికారులు.
- చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్న అధికారులు
- రాత్రి వేళల్లో జెసిబి తో తవ్వకాలు
- ఉదయం నుంచి పదుల సంఖ్యలో ట్రాక్టర్లతో తొలకలు







**కొత్తగూడెం ఆర్ సి జులై 5 (తెలంగాణ పత్రిక ) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవి పల్లి మండల కేంద్రంలోని. కారుకొండ గ్రామపంచాయతీ నందు. గుట్ట నుంచి. రాత్రి వేళల్లో జెసిబి తో తవ్వి. పగలంతా పదుల సంఖ్యలో ట్రాక్టర్ల నుంచి. పారిశ్రామీ క ప్రాంతమైన. శేషగిరి నగర్. విద్యానగర్. బాబు క్యాంపు. చుంచుపల్లి. కొత్తగూడెం మున్సిపాలిటీ ప్రాంతమైన. పాత కొత్తగూడెం. బూడిద గడ్డ. హనుమాన్ బస్తీ. న్యూ గొల్లగూడెం. రైటర్ బస్తీ. ప్రాంతాలకు నిత్యం పదుల సంఖ్యలో ట్రాక్టర్ల నుంచి తూలకాలు జరుగుతున్నాయి. ప్రభుత్వ ఆదాయానికి గండుగొడుతున్న దళారులకు. వత్తాసు పలుకుతున్న అధికారులు వెంటనే. విధుల నుంచి తొలగించాలని. కాసులకు కక్కుర్తి పడి. చూసి ఇస్తున్నట్టుగా. వ్యవహరిస్తున్న అధికారుల పై చర్య తీసుకోవాలని. ఈ ప్రాంత ప్రజలు కోరుకుంటున్నారు. ఒక మాజీ ప్రజాప్రతినిధి. కనుసన్నంలో. జెసిబి సాయంతో. రాత్రి వేళల్లో మట్టిని తవ్వి పగలంతా తోదకాలు జరుగుతున్నాయి కానీ రెవిన్యూ వ్యవస్థ కూడా నిమ్మకు నీరు ఎత్తినట్టుగా వ్యవహరిస్తుంది ఇకనైనా లక్ష్మీదేవి పెల్లి ఎమ్మార్వో దీనిపై విచారణ చేపట్టి ఎవరైతే మాజీ ప్రజాప్రతినిధి పై చర్యలు తీసుకోవాలని ఈ ప్రాంత ప్రజలు కోరుకుంటున్నారు. గతంలో కూడా ఎన్నో పత్రికలు. అక్రమంగా మట్టి తోలకాలు జరుగుతున్నాయని. పలు పత్రికల్లో వెలువడిన తర్వాత కూడా. అధికారుల దృష్టికి పోయినా గాని ఇంత మటుకు చర్యలు కూడా తీసుకోలేదు. ఇలాంటి అధికారుల పై చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నారు

# బాట కబ్జాపై తీన్మార్ మల్లన్న కు ఫిర్యాదు







**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జూన్ 05 (తెలంగాణ పత్రిక) :** ఆలేరు మండలం బహదూర్ పేట గ్రామం నుంచి చినకందుకూరు గ్రామాన్ని కలిపే లింకు రోడ్డు ను బర్మ మల్లయ్య బర్మ కిష్టయ్య కబ్జా చేసి ఎస్టీ ఎరుకల కుటుంబాలను,200 మంది రైతులను ఇబ్బంధులకు గురి చేస్తున్న విషయమై శుక్రవారం గ్రామానికి చెందిన గిరిజన కుటుంబాలు రైతులు హైదరాబాదులోని క్యూ న్యూస్ ఆఫీసులో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు ఫిర్యాదు చేశారు.ఈ విషయమై మల్లన్న వెంటనే స్పందించి ఆలేరు తహసీల్దార్ ఆంజనేయులకు ఫోన్ చేసి గిరిజనులకు, రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా బాటను వెంటనే పునరుద్ధరించాలని ఆలేరు తహసీల్దార్ ఆంజనేయులును అదేశించారు .ఈ కార్యక్రమం లో నాయకులు జంపాల శ్రీనివాస్,బహదూర్ పేట మాజీ సర్పంచ్ జంపాల దశరథ, కుండె సంపత్,కూల్ల రామ్ నర్సయ్య,వస్పరి రమేష్,రాయపురం శ్రీనివాస్,రాయపురం ఎల్లయ్య,రాయపురం భాస్కర్,పడతం వెంకటేష్,చిన్నం వెంకటేష్,దొంతుల రాములు, దొంతుల సరేష్,రాయపురం శోభ,రాయపురం లక్ష్మి, పరశు రాములు పాల్గొన్నారు.

# డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం సాధన కమిటీకి ఘన సన్మానం

- డా.బి.ఆర్.అంబేద్కర్ ఆలోచన వ్యాప్తి కోసం మరో పోరాటం
- డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహ సాధన కమిటికి సంఘీభావం తెలిపిన ప్రతి ఒక్కరికి జై భీమ్,ధన్యవాదములు
- దళిత, బహుజనుల సంఘాల జే.ఏ.సి.రాష్ట్ర జనరల్ సెక్రటరీ : మోదుగు జోగారావు



**కొత్తగూడెం ఆర్ సి జూలై 5 (తెలంగాణ పత్రిక) :** భద్రాద్రి కొత్తగూడెం:పోస్టాఫీస్ సెంటర్, జులై(05): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని, డా.బి.ఆర్. అంబేద్కర్ సెంటర్ లో డా. బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం కోసం మూల స్తంబాలుగా నిలువబడి నిరహార దీక్ష చేసిన అంబేద్కర్ విగ్రహ సాధన కమిటీకి ఘనంగా సన్మానించిన దళిత, బహుజన సంఘాల జే.ఏ.సి. నాయకులు.మొదటిగా డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి అందరివాడు,నిరహార దీక్షకు పూర్తిగా సహకరించిన లగడపాటి. రమేష్ చేతుల మీదుగా పూల దండ వేసి, ఘనమైన నివాళ్ళు అర్పించిన,అనంతరం విగ్రహ సాధన కమిటీకి వేల్పుల. నరసింహం ావు,సిద్దెల.రవి, సిద్దెల.తిరుమలరావు, కశిమెల్ల. రమేష్,దేపంగి. వెంకటరమణ లను పూల మాల,శాలువతో ఘనంగా సన్మానించి జై భీమ్ లు తెలిపినారు. మోదుగు జోగారావు మాట్లాడుతూ విగ్రహ సాధన కమిటీకి నిరాహారదీక్ష చేస్తున్న సమయంలో సంఘీభావం తెలిపిన ప్రజాసంఘాల నాయకులకు, రాజకీయపార్టీ నాయకులకు, కులసంఘాల నాయకులకు, అన్ని విద్యార్థి సంఘాల నాయకులకు, మహిళా సంఘాల నాయకులకు, మున్సిపాలిటీ నుంచి సంఘీభావం తెలిపిన కౌన్సిలర్ లకు అన్ని వర్గాల వారికి పేరు, పేరున జై భీమ్, ఉద్యమ నమస్కారాలు తెలిపినారు.త్వరలో వీరందరతో కలిపి పెద్ద ఎత్తున సన్మాన కార్యక్రమం ఉంటుందని తెలిపినారు.ఈ కార్యక్రమంలో గడ్డం. రాజశేఖర్,రాజేంద్ర, ఇస్రం.పుల్లయ్య, ఏడుకొండలు, సంజీవ్, కుమార్ తదితరులు పాలుగోన్నారు.

Editor, Printer, Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1, Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar-500001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdi and Dist: Karimnagar-505001, Telangana State. Editor: B.VENKATESHAM, Cell: 8341110 143

## ఐ ఐ ఐ టి బాసర కి ఎంపికైన ముల్కనూర్ మోడల్ స్కూల్ విద్యార్థి



**భీమదేవరపల్లి మండల ప్రతినిధి జులై 5 (తెలంగాణ పత్రిక) :**భీమదేవరపల్లి మండలం లోని ముల్కనూర్ మోడల్ స్కూల్ విద్యార్థినీ దొండ అక్షయ ఐఐటి బాసరా కు ఎంపికైనట్టు ప్రిన్సిపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. ముల్కనూర్ గ్రామానికి చెందిన దొండ అక్షయ పదవ తరగతిలో మండలం లోను అత్యధికంగా 556 మార్కులు సాధించడం జరిగింది. రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ అండ్ సైన్స్) ఐ ఐ ఐ టి ఎంపికలో భాగంగా మహబూబనగర్ క్యాంపస్ లో ప్రవేశం పొందడం హర్షనీయం అని తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్, ఏ ఏ పి సిచైర్మన్ మరియు అధ్యాపక బృందం దొండ అక్షయను అభినందించారు.

## సారు.. జర మా సమస్య తీర్చండి






**గుండాల, తెలంగాణ పత్రిక:** రోజులు గడుస్తున్న సమస్య పరిష్కారం కావడం లేదు

జర సమస్య తీర్చండి సారు.. రాత్రి అయితే చిమ్మ చీకటిలో కాలం వెళ్లబుచ్చాల్సిందే నంటూ శనివారం మండలాధికారికి వినతిపత్రం అందించారు. వివరాలలోకి వెళ్తే యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలంలోని తుర్కలశాపురం గ్రామంలో కాలనీలో వీధి దీపాలు లేక ప్రజలు నరకయాతన అనుభ విస్తున్నారు. పలుమార్లు ఉన్నతాధికారులకు సమస్య వివరించిన పరిష్కరించే వారే కరువయ్యారు మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా వీధి దీపాల ఏర్పాటు చేయాలని గ్రామస్తుడు కునగళ్ళ మల్లేశం మండల పరిషత్ అభివృద్ధి అధికారికి పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు.

## బాసర ట్రిపుల్ ఐటీకి దోమకొండ బాయ్స్ హై స్కూల్ విద్యార్థుల ఎంపిక





**కామారెడ్డి, జులై5(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :** బాసర ట్రిపుల్ ఐటీకి కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలోని వాయిస్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి 2 మంది విద్యార్థులు ఎంపికైనట్లు మండల విద్యాధికారి విజయ్ కుమార్ తెలిపారు. దోమకొండ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన ఊడిగం రాహుల్ నందకిషోర్ లు బాసర ట్రిపుల్ ఐటి కి ఎంపికైనట్లు తెలిపారు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తెలియజేశారు.ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ..... విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదుగుతున్నప్పుడు ఉపాధ్యాయులకు ఎంతో సంతోషాన్ని ఇస్తుందని పేర్కొన్నారు.ప్రస్తుతం పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు సైతం వీరిని ఆదర్శంగా తీసుకొని చదువుపై దృష్టి పెట్టాలని విద్యార్థులకు సూచించారు.

## కెసిఆర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన మార్క్ ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి



**కథలాపూర్ తెలంగాణ పత్రిక జూలై 5 :**తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి వర్యులు కెసిఆర్ గారిని వారి స్వగృహం నంది నగర్ లో ఇటీవల కేసీఆర్ స్వల్ప ఆరోగ్య సమస్యల వలన హాస్పిటల్ లో వెళ్లి వచ్చిన సందర్భంగా గౌరవ మాజీ ముఖ్య మంత్రి కెసిఆర్ మర్యాద పూర్వకంగా కలిసిన రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపు రెడ్డి అనంతరం బి ఆర్ ఎస్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది

## మండల పార్టీ అధ్యక్షుని ఆధ్వర్యంలో గ్రామ పార్టీ అధ్యక్షుని జన్మదిన వేడుకలు



**తెలంగాణ పత్రిక జూలై 05 ఖాంజామల్పూర్ :**గ్రామ అధ్యక్షులు శ్రీపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు కిష్టారెడ్డిపేట అయన స్వగృహంబున జరపడం జరిగింది కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బాలాజీ నర్సింలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## మంత్రులను కలిసిన ఇంజ మహేష్ మాదిగ





**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జూలై 05 (తెలంగాణ పత్రిక) :** తెలంగాణ రాష్ట్ర ఆర్ అండ్ బి, సినీ ఆటోగ్రాఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తెలంగాణ రాష్ట్ర, ఎస్సీ ఎస్టీ,మైనార్టీ,వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి యాదాద్రి భువనగిరి జిల్లా ఇన్చార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లను యాదాద్రి భువనగిరి జిల్లా ఎంజిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఇంజ మహేష్ మాదిగ హైదరాబాదులో నివాసాల్లో కలిసి శ్రీ యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి వారి అభిషేక లడ్డూ ప్రసాదన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇంజ కార్తిక్,హైదలపురం బ్రహ్మచారి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పోలీసు కు క్రమశిక్షణ, సమయపాలన తప్పనిసరి

- ప్రతి ఒక్కరూ యూనిఫామ్ కు ఉన్న గౌరవాన్ని పెంచే విధంగా విధులను నిర్వర్తించాలి.
- సిబ్బంది తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తూ, శారీరక దృఢత్వాన్ని కలిగి ఉండాలి.
- చట్టం అందరికీ ఒకేలా ఉంటుంది, చట్టం దృష్టిలో ప్రతి ఒక్కరు సమానమే
- విధులలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని వహించకుండా ఉండాలి
- శనివారం ఏఆర్ హెడ్ క్వార్టర్స్ నందు నిర్వహించిన పరేడ్.
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్.







**తెలంగాణ దినపత్రిక ఆదిలాబాద్ జిల్లా, జూలై 5:-**సిబ్బంది ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ ప్రతిరోజు వ్యాయామం నిర్వహిస్తూ శారీరక దృఢత్వాన్ని కలిగి ఉండాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలియజేశారు. శనివారం ఏఆర్ హెడ్ క్వార్టర్స్ లో నిర్వహించిన పరేడ్ నందు జిల్లా ఎస్పీ ఐపీఎస్ పాల్గొని సిబ్బంది సూచనలు చేశారు. ముఖ్యంగా సిబ్బంది ప్రతిరోజు వ్యాయామం చేయాలని ప్రతి వరం శనివారం నిర్వహించే పరేడ్ నందు పాల్గొని పోలీసు నిర్వహించే కవాతునందు పరిపూర్ణత చెందాలని సూచించారు. సిబ్బంది ప్రతి ఒక్కరికి క్రమశిక్షణ, సమయపాలన తప్పనిసరిగా ఉండాలని విధుల నందు ఎలాంటి నిర్లక్ష్యాన్ని వహించవద్దని సూచించారు. ముఖ్యంగా సిబ్బంది ఇతరులకు షూరిటీ (లోన్ నందు హామీ) ఇచ్చే సమయంలో సరైన వారికి ఇవ్వాలని లేని పక్షంలో ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు. చట్టం ప్రతి ఒక్కరికి సమానమని అందరికీ ఒకేలా వ్యవహరిస్తుందని, ఎలాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలు కానీ పాల్గొన్నట్లయితే వారికి మినహాయింపులు ఉండవని హెచ్చరించారు. విధులను నిర్వర్తిస్తున్న క్రమంలో చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. శనివారం పరేడ్ నందు జిల్లాలోని అన్ని పోలీసు కార్యాలయాలలో మరియు ఏ ఆర్ హెడ్ క్వార్టర్స్ నందు పరేడ్ నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ పరేడ్ నందు పోలీసులకు సంబంధించినటువంటి లాఠీ డ్రిల్, ఆమ్స్ డ్రిల్, ట్రాఫిక్ డ్రిల్ లాంటివి సిబ్బందికి శిక్షణను అందజేస్తారు. 50 సంవత్సరముల పైబడిన సిబ్బందికి ప్రత్యేకంగా యోగ నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, సిఐలు బి సునీల్ కుమార్, ప్రేమ్ కుమార్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు డి వెంకటి, టి మురళి,
ఎన్ చంద్రశేఖర్, సబ్ ఇన్స్పెక్టర్లు, రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్లు, రిజర్వ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ నకిలీ పత్రాలు, ప్రభుత్వ నకిలీ స్టాంపులు తయారు చేస్తున్న కుంభకోణం గుట్టురట్టు

- ప్రభుత్వ పలు శాఖల నకిలీ పత్రాలు, స్టాంపులు, అధికారుల సంతకాల స్టాంపులు స్వాధీనం
- ప్రభుత్వ స్టాంపులు, నకిలీ పత్రాలు తయారు చేసే ప్రజలను మోసగిస్తున్న నిందితులు
- అధికారుల సంతకాల సైతం స్టాంపులతో నకిలీవి తయారీ. ఇప్పటివరకు ఎన్నో డాక్యుమెంట్లు సృష్టి.
- డాక్యుమెంట్ రైటర్ ముసుగులో నకిలీ పత్రాల స్టాంపుల కుంభకోణం
- ఇద్దరు తండ్రి కొడుకుల పై కేసు నమోదు,ఒకరి అరెస్ట్ విచారణ.
- పోలీస్, రెవెన్యూ, మున్సిపాలిటీ,రిజిస్ట్రేషన్, పంచాయతీరాజ్, మున్సిపల్ కౌన్సిల్ లకు సంబంధించిన నకిలీ పత్రాలు, స్టాంపులు స్వాధీనం
- ఒక కంప్యూటర్, స్కానర్, హార్డ్ డిస్క్ లు కుంభకోణానికి వినియోగించిన పరికరాలు స్వాధీనం
- స్టాంపు పరికరాలు, ఖాళీ స్టాంపులు, స్టాంపుకు వినియోగించే పేపర్లు, ఖాళీ డాక్యుమెంట్లు స్వాధీనం.
- పలు జిల్లాలకు సంబంధించిన వివిధ శాఖల నకిలీ పత్రాలను సృష్టించిన నిందితులు
- పత్రికా సమావేశంలో వివరాలను వెల్లడించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్.నిందితుల వివరాలు





**ఆదిలాబాద్ జిల్లా, జులై 5 :-తెలంగాణ దినపత్రిక :**లద్వే రాహుల్ కుమార్ (34) లద్వే బద్రీనాథ్, శాంతినగర్ ఆదిలాబాద్. (పరారీ) లద్వే బద్రీనాథ్ గజానంద్ శాంతినగర్ ఆదిలాబాద్. (అరెస్టు) వివరాలలో ఆదిలాబాద్ జిల్లాలో ప్రభుత్వ పలు శాఖలకు సంబంధించిన నకిలీ పత్రాలు, నకిలీ స్టాంపులు తయారు చేసే తండ్రీకొడుకుల పై జిల్లా పోలీస్ యంత్రాంగం పక్క సమాచారంతో దాడి చేసి ఆదిలాబాద్ ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ శనివారం ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో వివరాలను వెల్లడించారు. లద్వే రాహుల్ కుమార్ గత కొన్ని నెలలుగా ఆదిలాబాద్ పట్టణంలోని వివిధ శాఖలకు సంబంధించినటువంటి పత్రాలను స్టాంపులను నకిలీ వి సృష్టించి ప్రజలను మోసం చేస్తున్న సందర్భంలో పక్కా సమాచారంతో గత రాత్రి ఇంటి పై దాడి చేసి పలు పత్రాలను, స్టాంపులను స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు.

- రెవెన్యూ కు సంబంధించినటువంటి సర్వే నెంబర్ 170 లోని ప్లాటు పత్రాలను మండల రెవెన్యూ అధికారి కేటాయించినట్లుగా పత్రాలను సృష్టించడం.
- మున్సిపాలిటీ కి సంబంధించినటువంటి ట్రెడ్ లైసెన్స్ పత్రాలను సృష్టించడం.
- పోలీస్ డిపార్ట్మెంట్ కు సంబంధించినటువంటి ఆర్టీవో వాహన రిలీజ్ పత్రాన్ని సృష్టించడం
  ఆధార్ కార్డులను నకిలీ వి సృష్టించడం.
- గ్రామపంచాయతీ కార్యాలయం నుండి బిల్డింగ్ పర్మిషన్లను సృష్టించడం.
- మున్సిపల్ కౌన్సిల్ ద్వారా 1991 వ సంవత్సరం లో ఇతరులకు కేటాయించి నట్టు గా ఉండే నకిలీ ప్రొసీడింగ్ పత్రాలను సృష్టించడం.
- వివిధ హాస్పిటల్ కి సంబంధించినటువంటి నకిలీ డాక్యుమెంట్లను స్టాంపులను తయారుచేసి ప్రభుత్వం ద్వారా లబ్ధిని పొందడం.
- నకిలీ బర్త్ సర్టిఫికెట్లు, డెత్ సర్టిఫికెట్లను సృష్టించడం.
  ఆర్టీవో ద్వారా వెహికల్ రిలీజ్ సర్టిఫికెట్లను సృష్టించడం.
- నకిలీ వివాహ సర్టిఫికెట్లను సృష్టించడం.
  మహాలక్ష్మి మాన్ పవర్ అండ్ ప్లేస్మెంట్స్ సర్వీసెస్ ద్వారా నకిలీ ఉద్యోగ నియామక పత్రాలు.

జరిగిందని తెలిపారు. వీరి వద్ద నుండి నకిలీ స్టాంపులు, స్టాంపులకు తయారుచేసే రసాయనాలు, ఎక్రేస్ పేపర్లు, స్టాంపుల పరికరాలు, కంప్యూటర్, హార్డ్ డిస్క్ లు, వివిధ జిల్లాల్లో వివిధ శాఖలకు సంబంధించినటువంటి తయారు చేసిన నకిలీ స్టాంపులు, అధికారుల సంతకాలతో కూడిన నకిలీ స్టాంపులు, నకిలీ పత్రాలు స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు.
ప్రభుత్వ పత్రాలను సృష్టించి నిజమైన భూ యజమానులకు మరియు నకిలీ యజమానులకు మధ్య గొడవలు వచ్చే విధంగా పత్రాలను సృష్టించడం జరిగిందని తెలిపారు. నకిలీ పత్రాలు ద్వారా ప్రభుత్వ స్కీములలో లబ్ధి పొందిన వారి వివరాలను సేకరించి అదే విధంగా ప్రభుత్వ స్థలాలను నకిలీ పత్రాలను సృష్టించి కబ్జా చేసిన వారి వివరాలను పట్టుకోవడానికి ప్రత్యేకంగా బృందాలను ఏర్పాటు చేసి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. డాక్యుమెంట్ రైటర్ ముసుగులో ఫేక్ పత్రాలను తీసుకున్న వీరిపై కఠినమైన చర్యలు తీసుకోబడుతుందని హెచ్చరించారు. దర్యాప్తులో పూర్తి వివరాలను విశ్లేషించి కుంభకోణంలో ఇతర వ్యక్తుల పాత్ర పై విశ్లేషణ జరుగుతుందని తెలిపారు. ఇలాంటి చర్యలకు పాల్పడే వారిపై గట్టి నిఘా ఏర్పాటు చేసి ఫేక్ పత్రాలను ద్వారా లబ్ధి పొందిన వారిపై తగు చర్యలను తీసుకోబడతాయని తెలిపారు. ఈ కుంభకోణం బట్టబయలు లో కీలక పాత్ర పోషించిన సిసిఎస్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ మరియు వన్ టౌన్ ఇన్స్పెక్టర్ బి సునీల్ కుమార్లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, వన్టౌన్ సీఐ బి సునీల్ కుమార్, సిసిఎస్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 9న దేశవ్యాప్త కార్మిక సమ్మె విజయవంతం చేయండి

- బి ఎల్ టి యు రాష్ట్ర నాయకులు సిద్ధ రాములు




**కామారెడ్డి, జూలై 5,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :**జూలై 9 దేశవ్యాప్తంగా జరిగే జాతీయ సమ్మె కు మద్దతు గా తెలంగాణ రాష్ట్రములోని జయప్రదం చేయండి,బహుజన వామపక్ష కార్మిక సంఘా లు కోరారుశనివారం కామారెడ్డి జిల్లా కేంద్రం లో బిఎల్ టీయూ, జిల్లా కార్యాలయం లో బహుజన జన వామపక్ష కార్మిక సంఘ నాయకులు, బిఎల్ టీయూ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, యస్, సిద్ధిరాములు, రాష్ట్ర నాయకులు, నగరపు యెల్లయ్య, ఎఐసిటీయు,రాష్ట్ర నాయకులు, జబ్బర్ నాయక్,బాల్ సింగ్, ఎఐఎఫ్ టీయూ, రాష్ట్ర నాయకురాల్లు,ఎ,అనూసుయ,వెంకట్ లక్ష్మి, తదితరులు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. కేంద్రం లో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేకంగా చట్టాలుకు నిరసనగా జులై,9,బుధవారం రోజు న దేశ వ్యాప్తంగా అన్ని రంగాల కార్మికులు సమ్మె చేయాలని,బహుజన వామపక్ష కార్మిక సంఘాల జేఏసీ, బాగ సామ్య కార్మిక సంఘాలు తదితర కార్మిక సంఘాల,జాతీయ సమ్మె లో తెలంగాణ రాష్ట్రములోని అన్ని రంగాల వివిధ పరిశ్రమ లో పనిచేయు, ,సమ్మెలో పాల్గొంటారు, కేంద్రప్రభుత్వం నాలుగు లేబర్ కొడ్ లను తక్షణమే రద్దు చేయలి,పెట్టు బడి దారుల కోస కార్మిక వర్గాన్ని బలి బలిచేయడం,పోరాడి సాదించుకొన్న హక్కలను కేంద్రప్రభుత్వం రద్దుచేయడం సారికాదు,,అన్ని రంగల కాట్రాక్ కార్మికులను పరిమినెంట్ చేయలి,బీడీ పరిశ్రమపై, జి,యస్,టీ,కొప్టా చట్టం రద్దు చేయాలి,
ఈ విలేకరుల సమావేశంలో, బిఎల్ టీయూ, కామారెడ్డి జిల్లా నాయకురాల్లు,గంగాణీ,లక్ష్మి తదితరులు ఉన్నారు,

## బంగారు చేలక ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఎన్నిక

- గ్రామ కమిటీ అధ్యక్షులు. ఈదుల రాములు ఉపాధ్యక్షుడు వరికెళ్ల వెంకన్న
- ఎన్నిక నిర్వహించిన లక్ష్మీదేవి పెల్లి మండల ఇన్చార్జ్ కొమ్ము హుస్సేన్ మాదిగ కొప్పుల రమేష్ మాదిగ



**కొత్తగూడెం ఆర్ సి జూలై 5 (తెలంగాణ పత్రిక ) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవి పల్లి మండల కేంద్రంలోని. బంగారు చెరక గ్రామపంచాయతీ నందు. ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ కమిటీ ఎన్నుకోవడం జరిగింది. యొక్క గ్రామ కమిటీలో. ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షుడిగా. ఈదుల రాములు మాదిగ. ఉపాధ్యక్షులుగా. వరికెల వెంకన్న మాదిగ. గ్రామ కార్యదర్శిగా ధారా శంకర మాదిగ. గ్రామ ట్రెజరర్ ఈదుల తిరుపతి మాదిగ. గౌర అధ్యక్షులుగా ధారా శ్రీనివాసరావును ఎన్నుకోవడం జరిగింది. మండల ఇంచార్జ మాట్లాడుతూ. మందకృష్ణ మాదిగ నాయకత్వంలో. 30 సంవత్సరాలు అలుపెరగని పోరాటం చేసి. 31 సంవత్సరంలో. ఏబిసిడి వర్గీకరణ సాధించుకోవడం జరిగింది. దాని ఫలితంగానే. ప్రతి ఒక్క గ్రామంలో. 31వ ఆవిరిభవ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలని పిలుపునివ్వడం జరిగింది. కృష్ణ మాదిగ పిలుపు అందుకొని. ప్రతి గ్రామంలో గ్రామ కమిటీ నిర్ణయించి. ఎమ్మార్పీఎస్ గజ్జల కట్టుకొని. జెండా ఆవిష్కరణ చేయడం జరుగుతుంది. దారా శ్రీనివాసరావు మాట్లాడుతూ. మందకృష్ణ మాదిగ, ఆలోచన విధానంలో పని చేయటానికి మేము అందరం కలిసికట్టుగా పనిచేస్తామని. మాకు ఇచ్చిన ఈ చిన్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని. రానున్న రోజుల్లో. మాదిగలు రాజకీయ శక్తిగా ఎదగాలని. ఆయన పిలుపునిచ్చారు. ఈ యొక్క కార్యక్రమంలో. మండల ఇంచార్జ్. కొమ్ము హుస్సేన్ మాదిగ. కొప్పుల రమేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారూ.

## మంత్రి పొంగులేటి, రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీ లోకేష్ కుమార్ తో రెవెన్యూ జేఏసీ సమావేశం

- జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డి ఆధ్వర్యంలో రెవెన్యూ ఉద్యోగుల సమస్యలపై మంత్రికి విన్నపం
- సానుకూలంగా స్పందించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

కృతజ్ఞతలు తెలిపిన రెవెన్యూ జేఏసీ నేతలు



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూలై 5:** కొత్తగా రానున్న గ్రామ పాలన అధికారుల(జీపీవోల) కోసం ప్రతి రెవెన్యూ గ్రామంలో కార్యాలయ స్థలాన్ని కేటాయించాలని విన్నవించారు. జూనియర్ అసిస్టెంట్ల నుండి నాయబ్ తహసీల్దార్ వరకు అన్ని స్థాయిల రెవెన్యూ ఉద్యోగుల విధులను పునఃసమీక్షించి, జాబ్ చార్ట్ రూపొందించి ఇవ్వాలని, జిల్లాలు, జోన్లలో జూనియర్ అసిస్టెంట్ల నుంచి నాయబ్ తహసీల్దార్ వరకు ఉద్యోగుల పరస్పర అంగీకార బదిలీల అంశాన్ని పరిగణనలోకి తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులటి శ్రీనివాస రెడ్డికి తెలంగాణ ఉద్యోగ జేఏసీ చైర్మన్ వి లచ్చిరెడ్డి విన్నవించారు.రెవెన్యూ శాఖలో జూనియర్ అసిస్టెంట్ నుంచి నాయబ్ తహసీల్దార్ వరకు ఉన్న రెవెన్యూ ఉద్యోగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలు పరిష్కరించాల్సిన అంశాలపై అభ్యర్థనకు సంబంధించి శనివారం తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మన్, తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన (టీజీఆర్ఎస్ఏ) అధ్యక్షులు వి.లచ్చిరెడ్డి ఆధ్వర్యంలో రెవెన్యూ జేఏసీ నాయకులు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రెవెన్యూ శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను రెవెన్యూ జేఏసీ బాధ్యులుగా మంత్రి పొంగులేటి దృష్టికి తీసుకెళ్లారు. ప్రధానంగా... , 2015 నుంచి మాజీ వీఆర్ఏల వారసుల కారుణ్య నియామకాలు నిలిచిపోయాయి. అర్హత కలిగిన అభ్యర్థులకు వీలైనంత త్వరగా కారుణ్య నియామకాలు చేపట్టాలని కోరారు.రెవెన్యూ ఉద్యోగులకు శిక్షణ ఇచ్చేందుకు ప్రతి జిల్లా కేంద్రంలో రెవెన్యూ అకాడమీలు ఏర్పాటుచేయాలనీ, అన్ని స్థాయిల రెవెన్యూ ఉద్యోగుల్లో ఉత్సాహాన్ని పునరుద్ధరించేందుకు క్రీడలు మరియు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు.

రెవెన్యూ ఉద్యోగాల ఖాళీలకు అనుగుణంగా, అర్హత కలిగిన జూనియర్ అసిస్టెంట్ నుంచి నాయబ్ తహసీల్దార్ క్యాడర్ వరకు పనిచేస్తున్న ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాలని మంత్రిని కోరారు. ప్రస్తుత జనాభా, అవసరాలు మరియు రెవెన్యూ శాఖకు అప్పగించిన విధుల ఆధారంగా సీసీఎల్ఏ కార్యాలయం, కలెక్టరేట్‌లు, డివిజన్ కార్యాలయాలు, తహసీల్దార్ కార్యాలయాల స్టాఫ్ ప్యాటెర్న్‌ను పునః సమీక్షించాలని కోరారు.

సర్టిఫికెట్ల జారీ మరియు భూ వివాదాల కారణంగా పని భారం తీవ్రంగా పెరిగినందున ప్రతి మండలానికి 3 స్పెషల్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ పోస్టులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.

పోలీసు సిబ్బందికి ఇస్తున్నట్టుగానే రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లకు ద్విచక్ర వాహనాలు మరియు ఇంధన చార్జీలు ఇవ్వాలని మంత్రికి సూచించారు. విద్యుత్ చార్జీలు, ఇంటర్నెట్ ఖర్చులు, స్టేషనరీ ఖర్చులు పెరిగినందున ఆఫీస్ నిర్వహణ ఖర్చులను పెంచాలని అన్నారు. ప్రజాప్రతినిధులు మరియు వీఐపీల పర్యటనలు ఎక్కువవుతున్న నేపథ్యంలో తహసీల్దార్ కార్యాలయాలకు ప్రోటోకాల్ మరియు కంటింజెన్సీ ఖర్చులను మంజూరు చేయాలని కోరారు. తహసీల్దార్ కార్యాలయాల్లో మహిళా ఉద్యోగులు మరియు సందర్శకుల కోసం ప్రత్యేక వాష్‌రూంలు ఏర్పాటు చేయాలనీ, అవసరమైన అన్ని తహసీల్దార్ కార్యాలయాల్లో తగు మౌలిక సదుపాయాలను కల్పించాలి. అవసరమైన చోట్ల కొత్త భవనాలు నిర్మించాలనీ,

భూభారతి చట్టం-2025ను సమర్థవంతంగా అమలు చేయడానికి గ్రామ పాలన అధికారుల నియామక ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలనీ, రెవెన్యూ మరియు ఇతర చట్టాలలో వస్తున్న మార్పులను ఉద్యోగులు సులభంగా అర్థం చేసుకొని, సమర్థంగా విధులు నిర్వహించేందుకు వారందరికీ క్రమం తప్పకుండా ఓరియంటేషన్ శిక్షణలు అందించాలని కోరారు. ఈ విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకొని, పరిపాలనా వ్యవస్థ సాఫీగా కొనసాగేలా చర్యలు తీసుకోవాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీ డిఎస్ లోకేష్ కుమార్ కు జైస్ చైర్మన్ వి లచ్చిరెడ్డి ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులకు అండగా ఉంటుందని ఉద్యోగులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి మధ్య పేగు బంధం ఉందని మంత్రి తెలిపారు ఉద్యోగులను అన్ని విధాలుగా ఆదుకునేందుకు కృషి చేస్తున్నామని అని తెలిపారు ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీ డిఎస్ లోకేష్ కుమార్ కు ఉద్యోగ చైర్మన్ వి లచ్చిరెడ్డి ఆధ్వర్యంలోని రెవెన్యూ జేఏసీ బాధ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ తహసీల్దార్ అసోసియేషన్ రాష్ట్ర విమెన్ ప్రెసిడెంట్ రాధ, తెలంగాణ తాసిల్దార్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్ రాములు, రమేష్ పాక, పూల్ సింగ్ చౌహాన్, టి జి ఆర్ ఎస్ ఏ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సుజాతాచౌహాన్, టి జి ఆర్ ఎస్ ఏ, సిసిఎల్ఏ యూనిట్ ప్రెసిడెంట్ రాంబాబు, సెక్రటరీ కృష్ణ చైతన్య, తెలంగాణ రెవిన్యూ సర్వీస్ అసోసియేషన్ అధ్యక్షులు బాణాల రామ్ రెడ్డి ప్రధాన కార్యదర్శి వి బిక్షం, తెలంగాణ తహసిల్దార్స్ అసోసియేషన్ అసోసియేట్ ప్రెసిడెంట్ చిల్లా శ్రీనివాస్, గ్రామ పాలన అధికారుల సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు గరికె ఉపేంద్రరావు, వి లక్ష్మీ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## వర్షాకాలం 'విద్యుత్తు'తో జరభద్రం

- పొంచి ఉన్న విద్యుత్ ప్రమాదాలు
- నిర్లక్ష్యం చేస్తే అంతే సంగతులు

జాగ్రత్తలు పాటించాలంటున్న అధికారులు



**నార్సింగ్ జూలై 05 తెలంగాణ పత్రిక :** మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలో విద్యుత్ శాఖ ఏఈ సిహెచ్ స్వామి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో విద్యుత్తు ప్రమాదాలకు ఎక్కువ ఆస్కారం ఉంటుందని గాలి, వానలకు చెట్లు విరిగిపోవడం,విద్యుత్తు లైన్లు తెగిపోవడం లాంటి సంఘటనలు జరుగుతుంటాయిని తెలిపారు.ఈ నేపథ్యంలో ఏ మాత్రం అజాగ్రత్తగా ఉన్నా విద్యుదాఘాతం జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని, అందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.రైతులు ఇప్పటికే జోరుగా వ్యవసాయ పనుల్లో నిమగ్నమయి ఉన్నారునిన్నారు. వ్యవసాయ బావుల మోటార్లు,స్టార్టర్ల వద్ద జాగ్రత్తగా ఉండాలని సూచించారు.తడిసిన కరెంట్ స్తంభాలను,విద్యుత్తులైన్లకు తగిలే చెట్లను ముట్టుకోకూడదు ఒకవేళ కరెంట్ లైన్లపై చెట్ల కొమ్మలు పడి ఉంటే స్థానిక విద్యుత్తు అధికారికి సమాచారం అందించాలి.గాలి దుమారం,వర్షం వచ్చినప్పుడు తెగిపోయిన విద్యుత్తు తీగలను తాకరాదు.వీలైతే స్థానిక విద్యుత్తు అధికారికి సమాచారం అందించాలి.ఉరుములు, మెరుపులతోవర్షం పడేటప్పుడు టీవీ,వాటర్ మోటర్స్,రి ఫ్రిజిరే టర్, కంప్యూటర్ల స్విచ్లను ఆఫ్ చేయాలి.లేకపోతే షార్ట్ సర్క్యూట్ అయ్యే ప్రమాదం ఉంది.కరెంట్ లైను కింద మొబైల్ ఫోన్లలో మాట్లాడరాదుఇంటికి ఉన్న విద్యుత్తు సర్వీస్ వైరు ఒకవేళ పాడైపోతే,వెంటనే సంబంధిత అధికారి దృష్టికి తీసుకువెళ్లి మార్పించుకోవాలి ప్రతి ఎలక్ట్రానిక్ వస్తువుకు ఎర్త్ తప్పనిసరిగా ఉండాలిని అన్నారు.ప్రజలు పలు జాగ్రత్తలు పాటించడం ద్వారా ప్రమాదాల నుంచి రక్షించుకోవచ్చని తెలుపారు.

## కోడిచర్లలో వివాహిత ఆత్మహత్య

**పోతంగల్ తెలంగాణ పత్రిక జూలై 5 :** పోతంగల్ మండలంలోని కోడిచర్ల గ్రామంలో వివాహిత మనస్థాపం చెంది ఇంట్లో ఫ్యాన్ కు ఉరివేసుకున్న సంఘటన చోటు చేసుకుంది. కోటగిరి ఎస్సై సునీల్ తెలిపిన వివరాల ప్రకారం...... పోతంగల్ మండలంలోని కొడిచర్ల గ్రామానికి చెందిన మచ్కూరి సుధాకర్ అనే వ్యక్తితో నాలుగు సం:రాల క్రితం నాందేడ్ జిల్లా ముఖేడ్ తాలూకా ఔరల్ గ్రామానికి చెందిన మహాదేవితో వివాహం జరిగింది . కొద్ది రోజుల క్రితం ఆమెకు గర్భం దాల్చడంతో నాలుగో నెలలో శిశువు ఆరోగ్యం సరిగా లేనందున అబార్షన్ చేయడం జరిగింది. శనివారం నాడు ఆమె బాధపడుతూ మనస్థాపం చెంది ఇంట్లో ఫ్యాన్ కు చీరతో ఉరివేసుకొని ఆత్మ హత్య చెసుకుందని ఎస్ ఐ సునీల్ తెలిపారు. కుటుంబ సభ్యులు పిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## ప్రతీ వ్యక్తి పుట్టిన రోజున ఒక మొక్క నాటాలి

- వన్ టౌన్ సీఐ కరుణాకర్
- శాలువా బొకేతో పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన
- కొప్పుల రమేష్ మాదిగ




**కొత్తగూడెం ఆర్ సి జూలై 5 (తెలంగాణ పత్రిక ) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. కొత్తగూడెం :- ప్రతి వ్యక్తి పుట్టినరోజును ఒక మొక్కను నాటాలని కొత్తగూడెం వన్ టౌన్ సిఐ కరుణాకర్ అన్నారు. సీఐ పుట్టిన రోజును పురస్కరించుకొని శనివారం స్టేషన్ ఆవరణలో మొక్కల వెంకటయ్య విశ్వామిత్ర చౌహన్ తో కలిసి మొక్కలు నాటారు.ఈ సందర్భంగా తన పుట్టి న రోజును పురస్కరించుకున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలపడాని కి వచ్చిన వారితో మాట్లాడు తూ ప్రతీ ఒక్కరు ప్రతి పుట్టిన రోజు న కనీసం ఒక మొక్కను నాటి దాని సంరక్షణ బాధ్యతలు తీసుకోవాలని సూచించారు.నాటిన మొక్కలు ఒక తీపి గుర్తుగా ఉండడమే కాకుండా మొక్కలు తిరిగి మనకు మంచి గాలిని, పళ్లను, పరిసరాలకు అందాన్ని ఇస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో చదల వాడ సూరి, మొగిలి పాక మురళీకృష్ణ, కొండ జంపన్న, కురిమెళ్ళ శంకర్,వేల్పుల భాస్కర్, కనకం సూరిబాబు, కాకి ప్రసాద్, కొ ప్పుల రమేష్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భీమారం మండల కేంద్రం లో మొహరం పండగ సందర్బంగా పులి వేశాలు



**భీమారం (తెలంగాణ పత్రిక) జూలై 5 :** జగిత్యాల జిల్లా భీమారం మండల కేంద్రంలో మొహరం పండగ సందర్భంగా యువకులు పులి వేషాలు వేసి ఆకట్టుకున్నారు.

## ఉత్తమ ఉద్యోగి కి అవార్డు



**మల్యాల,5 జూలై తెలంగాణ పత్రిక :** విధి నిర్వహణలో ఉత్తమ అవార్డు సాధించిన ఎడిపల్లి మహేూత్ర శనివారం ఉత్తమ ఉద్యోగి గా అవార్డు అందుకున్నారు. మండలంలోని రాజారం గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ ఎడిపల్లి అశోక్ మాజీ సర్పంచ్ సుగుణ ల కూతురు చదువులో చురుగ్గా ఉంటూ పట్టు సాధించి ఉద్యోగం సాధించింది. హైదరాబాద్ నాంపల్లి ఇంటర్ బోర్డు కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తుంది. ఉత్తమ ఉద్యోగిగా మహేూత్ర కు ఇంటర్ బోర్డు ప్రిన్సిపల్ సెక్రెటరీ చేతుల మీదగా ఉత్తమ ప్రశంసలు పత్రం అందుకుంది. ఉత్తమ ఉద్యోగిగా మెరుగైన సేవలందించిన మహేూత్ర ను కుటుంబ సభ్యులు ప్రశంసించారు. మండలానికి చెందిన పలువురు నాయకులు గ్రామ ప్రజలు అభినందించారు.

## టిఎంఓఎ మేడ్చల్ జిల్లా కార్యవర్గం ఎన్నిక



**సికింద్రాబాద్/కంటోన్మెంట్ జూలై 05 :** తెలంగాణ పత్రిక :మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా తెలంగాణ మీసేవ ఆపరేటర్స్ అసోసియేషన్ జిల్లా కార్యవర్గం ఎన్నికలు శనివారం జరిగాయి.జిల్లా అధ్యక్షునిగా కె.సాగర్ బాబు, ప్రధాన కార్యదర్శిగా చంద్రశేఖర్, కోశాకారిగా సంతోష్ కుమార్,ఆర్గనైజింగ్ కార్యదర్శిగా తోట సుధీర్ రెడ్డి,ఉపాధ్యక్షులుగా ప్రదీవ్ వర్మ,బాలకృష్ణ,కార్యదర్శులుగా రాహుల్,క్రిష్ణారెడ్డి,సభ్యులుగా వాజీద్ అలీ, లింగం,నవీన్ కుమార్ ఎన్నికయ్యారు. అనంతరం నూతన కార్యవర్గ సభ్యులతో రాష్ట్ర అధ్యక్షులు జీవన్ ప్రసాద్ ప్రమాణ స్వీకారం చేయించారు..

## సర్వయ్య గుత్తి కోయ గుంపులో కార్డెన్ సెర్చ్



**మణుగూరు జులై 5/ తెలంగాణ పత్రిక న్యూస్ :** జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు శనివారం మణుగూరు మండలంలోని సర్వయ్య గుత్తి కోయ గుంపులో మణుగూరు పోలీసులు సిఐ నాగబాబు ఆధ్వర్యంలో కార్డెన సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ నాగబాబు మాట్లాడుతూ గుంపులో ప్రజలు ఎవ్వరు కూడ సంఘవిద్రోహశక్తులకు మరియు నక్సలైట్లకు ఎటువంటి నిత్యవసర వస్తువులు కానీ, మరే ఇతర సహాయములు చేయవద్దని తెలిపారు. అదేవిధంగా వారి వలన ఎవరు భయభ్రాంతులకు గురికా వద్దని, వారి గురించి ఎటువంటి సమాచారం ఉన్నా పోలీసులకి తెలియపరచాలని కోరారు. అలాగే మణుగూరు పోలీసులు ఎప్పుడు మీకు సహాయ సహకారాలు అందిస్తారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కార్డెన్ సెర్చ్ లో భాగంగాసీఐ పి నాగబాబు, పోలీసు సిబ్బంది, స్పెషల్ పార్టీ పోలీసులు పాల్గొన్నారు.

## రాయికోడ్ మండలం నుంచి బాసర ఐఐఐటీ కి విద్యార్థుల ఎంపిక





**తెలంగాణ పత్రిక జూలై 05 రాయికోడ్ :** మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సింగీతం నుంచి ఎల్గోయి సమీనా, మోడల్ స్కూల్ నుండి నిజాముద్దీన్ ,షెరి అహ్మద్ ,స్పందన బాసర ట్రిపుల్ ఐటి కి ఎంపిక కావడం జరిగిందని మండల విద్యాధికారి మాణయ్య తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు ఆయా పాఠశాల ల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు అభినందనలు తెలపడం జరిగింది. భవిష్యత్తులో మంచి స్థాయిలో ఉండాలని వారు కోరారు.

## నారాయణఖేడ్ నుండి అరుణాచలం కు ప్రత్యేక బస్సులు



**(తెలంగాణ పత్రిక రేగోడు జులై5) :** నారాయణఖేడ్ నుండి అరుణాచలం గిరి ప్రదర్శనకు ఈనెల ఎనిమిదో తారీకు సాయంత్రం నాలుగు గంటలకు నారాయణఖేడ్ నుండి బస్సు బయలుదేరి కాణిపాకం వేలూరు గోల్డెన్ టెంపుల్ పదవ తారీకున గిరి ప్రదర్శన చేసి 11 వ తారీఖున అలంపురం జోగులాంబ తల్లి శక్తిపీఠం దర్శించుకుని అదే రోజు రాత్రి వరకు నారాయణఖేడ్ చేరక్కుంటుందని నారాయణఖే డిపో మేనేజర్ మల్లేశం తెలిపారు. రాను పోను 4500 రూపాయలు ఉంటుందని తెలిపారు. అరుణాచలం గిరి ప్రదర్శనకు వెళ్లాలనుకునే వారు త్వరగా బుకింగ్ చేసుకోవాలని బుకింగ్ కొరకు 9441071134, 995922317 0,9676667703,9063417279 ఈ నెంబర్లను సంప్రదించాలని తెలిపారు.

## ట్రిబుల్ ఐటీకి ఎంపికైన ఇద్దరు అసిఫాబాద్ మోడల్ స్కూల్ విద్యార్థులు




**తెలంగాణ పత్రిక (ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి):** జిల్లా కేంద్రంలోని ఆదర్శ పాఠశాల కు చెందిన ఇద్దరు విద్యార్థులు ట్రిబుల్ ఐటీ లో ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ దుర్గ మహేశ్వర్ శుక్రవారం తెలిపారు. ట్రిబుల్ ఐటీ ప్రకటించిన జాబితాలో మోడల్ స్కూల్ కు చెందిన విద్యార్థి లిగుండేటి వర్షిత్ విద్యార్థిని ఉమెజా నాజ్‌లిట్రిబుల్ ఐటీ కి ఎంపిక కావడం పట్ల విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపల్, జిల్లా ప్రజలు, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## అదనపు బాధ్యతలు కేటాయించకండి

### మల్లాపూర్ తహసిల్దార్ కు అంగన్వాడి టీచర్ల వినతి పత్రం



**మల్లాపూర్ జూలై 5 (తెలంగాణ పత్రిక) :** మల్లాపూర్ మండలంలోని అంగన్వాడి కేంద్రాలకు సంబంధించిన టీచర్లు మల్లాపూర్ తహసిల్దార్ కు ఉన్న బాధ్యతలు నిర్వర్తిం చడంలోనే సమయం గడిచిపోతుందని మళ్లీ కొత్తగా అదనపు బాధ్యతలు నిర్వర్తించాలంటే ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కాబట్టి ఎ లాంటి అదనపు బాధ్యతలు కేటాయించవద్దని వారు వినతిపత్రం సమర్పించారు.

## దాసరి కార్తీక్ రెడ్డి పథకాల సాదింపులో దిట్ట





**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జూలై 05 (తెలంగాణ పత్రిక) :** మోటకొండూర్ మండలంలోని తేర్యాలకు చెందిన దాసరి ఎల్లారెడ్డి అరుణ దంపతుల ముద్దు బిడ్డ దాసరి కార్తీక్ రెడ్డి చదువులతో పాటు ఆట పాట విలు విద్యలలో దిట్ట అని పేరు సంపాదించారు.గచ్చిబౌలి స్పోర్ట్స్ షూటింగ్ రేంజ్ వేదికగా జరిగిన 11వ తెలంగాణ షూటింగ్ చాంపియన్‌షిప్‌లో వెండి పథకం సాధించి నల్లగొండ ఎం పి కుందూరు రఘువీరారెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు.50 మీటర్ల రైఫిల్ షూటింగ్ విభాగంలో అద్భుత ప్రదర్శన కనబరుస్తూ రెండో స్థానం లో నిలిచాడు.దాదాపు పదిహేను రోజుల పాటు జరిగిన ఈ పోటీలో 1200 మంది యువ షూటర్లు పోటీపడ్డారు అందులో కార్తీక్ రెడ్డి 50 మీటర్ల రైఫిల్ పోటీలో రెండోవ స్థానంలో గెలుపోంది అందరిని అబ్బురపరిచాడు.ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని డెహ్రాడూన్ లో జరిగిన 135 ఇండియా ఓపెన్ నేషనల్ జూనియర్ రైఫిల్ పోటీల్లో తెలంగాణకు చెందిన దాసరి కార్తీక్ రెడ్డి మంచి ప్రతిభ కనబరిచి కాంస్య పతకాన్ని సాధించారు,50 మీటర్ల ప్రోన్ రైఫిల్ జూనియర్ మెన్ విభాగంలో అద్భుతమైన ప్రదర్శన కనబరుస్తూ కార్తీక్ రెడ్డి 3వ స్థానం దక్కించుకుని తల్లి దండ్రులకు,తెలంగాణా కు పేరు ప్రతిష్టలు తేవడం పట్ల కోచ్ సందీప్ మరియు పలువురు కార్తీక్ రెడ్డిని అభినందించారు.

## లక్ష్మి నరసింహా స్వామి కళ్యాణోత్సవం



**శివ్వంపేట/తెలంగాణ పత్రిక 05 :** మండల పరిధిలోని సికింద్లాపూర్ శివార్లో స్వయంభుగా వెలసిన శ్రీ లక్ష్మి నృ సింహ స్వామి ఆలయంలో శనివారం స్వామివారి జన్మ నక్షత్రం స్వాతి ని పురస్కరించుకొని శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి వారి కల్యాణోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. సకాలంలో వర్షాలు కురిసి పంటలు సంవృద్ధిగా పండలని లోకమంత సుభిక్షంగా ఉండాలని కోరుతూ లోక కళ్యాణార్థం నిర్వహించడం జరిగిందని ఆలయ ప్రధాన అర్చకులు ధనుంజయ శర్మ తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వహణ అధికారి శశిధర్, వేద పండితులు, అర్చకులు విద్యాకర్ చారి , సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## కొడిమ్యాలకు చెందిన ఓ చిన్న నాయకుని నిర్వాకం



**కోడిమ్యాల జులై 05.తెలంగాణ పత్రిక :**కొడిమ్యాలకు చెందిన జి.రాజు (పుత్రుడు: నర్సయ్య) అనే వ్యక్తి, ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) కోసం దరఖాస్తు చేసుకు న్నాడు. సంవత్సరం గడిచినా చెక్కు రాకపోవడంతో,ఆయన 2024 అక్టోబర్ 10న ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాన్ని సందర్శించా డు.ఆ సమయంలో చెక్కు వచ్చిందని తెలిసినా,తనకు తెలియకుండా ఏవరో ఆ డబ్బులను డ్రా చేసినట్టు తెలుసుకుని, రాజు ఆ విషయంపై ఆరా తీయడం ప్రారంభించాడు.ఈ విషయం వెలుగులోకి వస్తూనే, కొడిమ్యాలకు చెందిన రెండు మండలాల నామినేటెడ్ పదవిలో ఉన్న ఓ కాంగ్రెస్ నాయకుడు,రాజు ఇంటికి వెళ్లి అక్రమంగా డ్రా చేసిన రూపాయలు 34,000/- మళ్లీ అతనికి ఇచ్చి, "దయచేసి ఈ విషయాన్ని ఎవరితోనూ చెప్పవద్దు అని బ్రతిమిలాడి వేడుకున్నట్టు తెలిసింది.సదరు నాయకుడు,సి.ఎం.ఆర్.ఎఫ్. చెక్కులను తన వద్ద ఉంచుకొని ఇంకెంత మందిని మోసగించాడోనని, కొడిమ్యాల ప్రజలు తీవ్ర ఆందోళనతో చర్చించుకుంటున్నారు.

## ఆలోచించండి మేధావులారా మరో పది సంవత్సరాలలో ఓ పెద్దతరం కనుమరుగైపోతుంది



**జులై 05.తెలంగాణ పత్రిక కోదాడ:**వైద్యం లేక కాదు, ఆదరించేవారు లేక.
స్వచ్ఛంద సేవా సంస్థలు, సంఘాలు మాయమైపోతాయి. డబ్బు లేక కాదు, కార్యకర్తలు లేక.గొప్ప గొప్ప గ్రంథాలు, గ్రంథాలయాలు మట్టిలో కలిసిపోతా యి. చదువు రాని వారు లేక కాదు,చదివే వారు లేక.అందరూ ఒంటరైపోతారు, కుటుంబం లేక కాదు,గూగుల్ కోట నుండి బయటకు రాలేక.ఒక్కొక్క గుండె ఆగిపోతుంది.వాయువు లేక కాదు.ప్రాణవాయువు లేక. మీ సేకు శ్రీనివాసరావు సీఈ ఓ ఎంఎస్ విద్యాసంస్థలు కోదాడ.

## ఇందిరా మహిళ శక్తి క్యాంటీన్ లో సందర్శించిన జిల్లా కలెక్టర్





**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జులై 05 (తెలంగాణ పత్రిక) :**జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో ఉన్న ఇందిరా మహిళ శక్తి క్యాంటీన్ యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు శుక్రవారం రోజు సందర్శించారు.కాంటీన్ ఎలా నడుస్తుందని, ఎంత మంది వస్తున్నారని క్యాంటీన్ నిర్వాహకులని అడిగి తెలుసుకున్నారు .క్యాంటీన్ అభివృద్ధికి ఇంకా ఏమిఅయినా అవసరాలు ఉన్నాయా అని అడిగి తెలుసు కున్నారు.కలెక్టరేట్ లో జరిగే ప్రతి కార్యక్రమానికి మీ క్యాంటీన్ నుండే టీ,స్నాక్స్ సరఫరా చేయాలన్నారు.బయటి హెూటల్స్ కంటే రుచికరంగా భోజనం అందించాలని నిర్వాహకులకు తెలిపారు.

## ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ సమిక్ష సమావేశం




**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూలై 05:**ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతి నెల నిర్వహించే సమీక్ష సమావేశం శనివారం ఇందూరు యువత కార్యాలయంలో అధ్యక్షుడు మద్దుకూరి సాయిబాబు ప్రధాన కార్యదర్శి వాలా బాలకిషన్ సమక్షంలో నిర్వహించారు.తమ సంస్థ చేస్తున్న కార్యక్రమాలు గురించి కార్యవర్గానికి తెలియపరిచారు. అనంతరం నూతనంగా నిర్వహించే కార్యక్రమాలకి సంబంధించిన రూపం కల్పనకై కార్యవర్గం పలు సుచనలు సలహాలు అందించారు తమ సంస్థ సేవ కార్యక్రమాల్లో ముందుంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు సుజాత సుర్యరాజ్,గౌరవ సలహాదారులు పట్టేవార్ శ్రీనివాస్,ఈ.సి మెంబర్స్ మద్ది గంగాధర్,యం.వి సుజాత రెడ్డి,ఐలేని సంతోష్ రెడ్డి,మరియు దర్శనం రాజు,రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## నారాయణ పాఠశాలలో "ఇంట్రో ఆఫ్ రెడ్ కలర్ డే సెలబ్రేషన్"



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూలై 05 :**నిజామాబాద్ నగరంలోని నారాయణ పాఠశాలలో శనివారం కిడ్స్ "ఇంట్రో ఆఫ్ రెడ్ కలర్ డే" ని ఘనంగా జరుపుకొన్నారు.ఈ వేడుకలలో చిన్నారులందరు చక్కటి ఎరుపు రంగు దుస్తులతో విచ్చేసి అందరినీ అలరించారు.ఈ కార్యక్రమంలో నారాయణ పాఠశాలల జి.ఎం.గోపాల్ రెడ్డి,డి.జి.ఎం రమణ రెడ్డి,నిజామాబాద్ జిల్లా ఏజిఎం శివా జీ ,ప్రిన్సిపాల్ చందన కో-ఆర్డినేటర్ కల్పన, వైస్ ప్రిన్సిపాల్ తిరుమల పాల్గొన్నారు. చిన్నప్పటి నుండే చిన్నారులకు ఇటువంటి కార్యక్రమాలు చేయించి వారికి బాగా అవగాహన అయ్యేవిధంగా బోధన చేయడం జరుగుతుందని తెలిపారు.

## ముఖ్యమంత్రి గారూ..జర ఆదుకోండి

- అన్ మ్యాన్డ్ కార్మికుని కుటుంబ మొర



**జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, జులై, 5(తెలంగాణ పత్రిక):** ప్రజల ఇంట్లో నిత్యం వెలుగులు నింపేందుకు అహర్నిశలు పనిచేస్తూ..ప్రభుత్వ ఉద్యోగం కాకున్నా..ప్రజా సేవే లక్ష్యంగా పనిచేస్తున్న ఓ అన్ మ్యాన్డ్ వృత్తి రీత్యా తాను చేయవలసిన పని కన్నా..విద్యుత్ అధికారుల పెత్తందారీ తనంతో ప్రమాద వశాత్తు విద్యుత్ స్తంభం ఎక్కి కింద పడిపోయి తన జీవితాన్ని ప్రజలకు అంకితం చేసిన సంఘటన జయశంకర్ భూపా లపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల ంలోని మొట్లపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. విద్యుత్ శాఖ అన్ మ్యాన్డ్ కార్మిక ఉద్యోగులు విద్యుత్ శాఖ అధికారుల ఒత్తిడితో వారు చేయవలసిన విధులకు విరుద్ధంగా పనులు చేయించుకుంటున్నారని అన్ మ్యాన్డ్ సంఘం నాయకులు ఆరోపిస్తు న్నారు. ఈ క్రమంలో మొట్లపల్లి గ్రామానికి చెందిన అనిల్ విద్యుత్ ఉద్యోగుల బలవంతం మేరకు కరెంటు స్తంభం ఎక్కి కింద జారీ పడిపోగా..ఆయన తీవ్ర గాయాల పాలై మంచానికే పరిమితమైన సంఘటన చోటు చేసుకుంది. ఆయన కుటుంబానికి విద్యుత్ శాఖ అధికారులు నష్టపరిహారం చెల్లించి ఇకనైనా విద్యుత్ అన్ మ్యాన్డ్ కార్మికులను అధికారంతో ఇబ్బందులకు గురి చేయవద్దని సంబంధిత అన్ మ్యాన్డ్ కార్మికులు డిమాండ్ చేస్తున్నారు.

# హ్యూమన్ ఫెడరేషన్ ఆర్గనైజేషన్ సెక్రటరీగా

- చిగుళ్లపల్లి శ్రీనివాస్ గుప్తా




**శివ్వంపేట/తెలంగాణ పత్రిక 05 :** మెదక్ జిల్లా. తూప్రాన్ పట్టణ కేంద్రంలో నిర్వహించిన ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఫెడరేషన్ 2025 సమావేశంలో శివంపేట మండలం, దొంతి గ్రామానికి చెందిన శ్రీ చిగుళ్లపల్లి శ్రీనివాస్ గుప్తా తెలంగాణ స్టేట్ ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఫెడరేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎన్నికయ్యారు. కొంగరి అనిల్ కుమార్ నేషనల్ ప్రెసిడెంట్ ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఫెడరేషన్ పుచ్చల రాంబాబు నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఫెడరేషన్ శ్రీ చిగుళ్ళపల్లి శ్రీనివాస్ గుప్తా ను సన్మానం చేశారు. శాలువాతో సత్కరించి హ్యూమన్ రైట్స్ గురించి వివిధ అంశాలు తెలియజేయడం జరిగింది. అట్టడుగు వర్గాలకి ఏ విధంగా హ్యూమన్ రైట్స్ తరఫున లాభాలు చేకూర్చాలో తెలియజేశారు.శ్రీ చిగుళ్లపల్లి శ్రీనివాస్ గుప్తా ఇకపై బీద ప్రజలకు మన ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఫెడరేషన్ తరఫున సహాయ సహకారాలు అందజేయాలని కోరుకున్నారు. అదేవిధంగా దొంతి గ్రామానికి చెందిన బొడ్డు సుధాకర్ కి కూడా శనివారం తూప్రాన్ గ్రామ ంలో జరిగినటువంటి సమావేశంలో నర్సాపూర్ నియోజకవర్గ అధ్యక్షుడిగా ఎన్నుకొని శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తూప్రాన్ ఎంపీడీవో
సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ బద్దంగా ఎదుర్కోలేక బహుజన్ సమాజ్ పార్టీ నాయకులపై భౌతిక దాడులు

- సీనియర్ జర్నలిస్ట్ పై బీ ఎస్ పీ పార్టీ నాయకులపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్న
- భద్రాచలం నియోజకవర్గ అధ్యక్షులు కుమ్మరి రాంబాబు



**చర్ల జులై 05(తెలంగాణ పత్రిక) :**చర్ల మండల కేంద్రంలోని బహుజన సమాజ్ పార్టీ కార్యాలయంలో శనివారం ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన బహుజన సమాజ్ పార్టీ భద్రాచలం నియోజకవర్గం అధ్యక్షులు కుమ్మరి రాంబాబు మాట్లాడుతూ ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూముల మీద బహుజన సమాజ్ పార్టీ చర్ల నాయకత్వం కొంతకాలంగా లేవనెత్తుతున్న విషయం విధితమే అన్నారు. అనంతరం చర్ల మండల కేంద్రంలో ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూమిలో మండల తహశీల్దార్ హెచ్చరిక బోర్డు పెట్టడంతో చర్ల సీపీఎం పార్టీ భౌతిక దాడులకు పాల్పడటం గుమ్మడికాయ దొంగలు అంటే భుజాలు తడుము కున్నట్లుగా ఎద్దేవ చేశారు. రాజ్యాంగ బద్దంగా ఎదుర్కోలేక అట్టి ఆక్రమణల పట్ల వార్త రాసిన చర్ల సీనియర్ జర్నలిస్టు రవి కిరణ్ పై, బీ ఎస్ పీ పార్టీ నాయకులపై భౌతిక దాడులకు పాల్పడడం సిగ్గుచేటు అని అన్నారు. రాజ్యాంగ విరుద్ధంగా జర్నలిస్టులపై, బిఎస్పీ నాయకులపై సిపిఎం పార్టీ అమాయక గిరిజన మహిళలను ఉసగొల్పిభౌతిక దాడులకు పాల్ప డటం అత్యంత దుర్మార్గమని పిరికిపంద చర్యగా పేర్కొన్నారు. సిపిఎం పార్టీ పేద ప్రజలకు పట్టాలు ఇచ్చి ఉంటే స్థానిక మెజిస్ట్రేట్ తాసిల్దార్ వద్ద తమ నిజాయితీని నిరూపించుకుంటూ న్యాయపోరాటం చేయాలన్నారు. అంతేగాని బీఎస్పీ నాయకులపై, కబ్జాల గురించి కథనాలు రాసిన విలేఖరి పై సిపిఎం నాయకులు అమాయకులైన బహుజన ప్రజలను ఉసిగొల్పి భౌతిక దాడులకు పాల్పడడం హేయమైన చర్య అని మండిపడ్డారు. సిపిఎం నాయకులకు రాజ్యా ంగం పట్ల ఏమాత్రం గౌరవం లేదని ఉంటే భావ ప్రకటన స్వేచ్ఛకు, పత్రికా స్వేచ్ఛకు ఆటంకం కలిగించే విధంగా ప్రవర్తించరని అన్నారు. విలేకరులపై దాడులు, హత్యాయత్నాలు చేసి మిగతా విలేకరులను తమ వార్తలను రాయమనడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. పేద ప్రజల కుటుంబాలకు బీఎస్పీ పార్టీ ఎల్లప్పుడు అండగానే ఉంటుందని స్పష్టం చేశారు. పోరాటాల ముసుగులో ప్రభుత్వ భూములను కాజేయరాదని హితో పలికారు.శుక్రవారం జరిగిన దాడిలో అమాయక ప్రజలకు గాని, నిజాలు నిర్భయంగా రాస్తున్న విలేఖరుల పై ఏమైన జరిగితే సిపిఎం పార్టీ బాధ్యత వహిస్తుందా అని ప్రశ్నించారు. అమాయక ప్రజలను అడ్డం పెట్టుకొని కుటిల రాజకీ యాలను చేయడం ఇప్పటికైనా మానుకోవాలని హితవు చెప్పారు. బీఎస్పీ నాయకులపై, సూర్య పత్రిక విలేకరిపై దాడి హత్యాయత్నం చేసిన వారిని, వెనుక ఉండి నడిపించిన వారిని కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కోశాధికారి కొప్పుల నారాయణ బహుజన సమాజ్ పార్టీ చర్ల మండల సీనియర్ నాయకులు కొండా చరణ్, సామల ప్రవీణ్, చెన్నం మోహన్, గోగిర్ రామ లక్ష్మణ్, గుర్రాల విజయ్, పంబి కుమారి, సుశీల, లక్ష్మి , త్రిమూర్తులు, కొండ కౌశిక్, ములకల సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## శీర్షిక : విలేకరి



సమస్త మానవాళి మనుగడ కోసం
నీ ప్రాణాలను పన్నంగా పెట్టీ ఉద్యోగం చేస్తున్న వీరుడా ఓ విలేకరి అందుకో మా అభినందనలు..!
పెరుకపోయిన అంతుచిక్కని సామాజిక రుగ్మతలను పెన్నుతో నయం చేసిన సామాజిక వైద్యుడా
ఓవిలేకరి అందుకో మా అభినందనలు..!
దోపిడి దౌర్జన్యాలను కలంతో అతంచేసి
ప్రజా మన్నలను పొందిన ధైర్యవంతుడా
ఓ విలేకరి అందుకో మా అభినందనలు..!
మహిళలపై జరగుతున్న ప్రతీ సంఘటనలను కలంతో సమాజం ముందు వుంచుతు, వీరనారీమణుల జీవిత చరిత్రను తెలుపుతూ మహిళలో ధైర్యసాహసాలు నింపిన ఆత్మీయుడా
ఓవిలేకరి అందుకో మా అభినందనలు..!
అహర్నిశలు సమాజం కోసం కష్టపడే మీరు ఆయురారోగ్యాలతో పదికాలాలపాటు సంతోషంగా ఉండాలని మంచి రోజులు రావాలని కోరుకుంటూ...
రజయిత్రి : మంజుల పత్తిపాటి,
మాజీ డైరెక్టర్ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ .యాదాద్రి భువనగిరి జిల్లా

# మౌలిక వస్తువులపై ఆరా కలెక్టర్ రాహుల్ రాజ్





**తెలంగాణపత్రిక/కొల్చారం/ప్రభుత్వ:** రెసిడెన్షియల్ గురు కులాలలో సౌకర్యాలను మెరుగుపరచడంలో, మౌలిక సదు పాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వడంలో ప్రభుత్వం ప్రత్యేక ప్రత్యేక దృష్టి సారించిన దనిజిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.
శనివారం ఆయన ఆకస్మిక పర్యటనలో భాగంగా కొల్చారం మండలం సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల, మరియు కళాశాలను తనిఖీ చేశారు . తరగతి గదులు , హాస్టళ్లు , మరుగుదొడ్లను పరిశీలించి, అవసరమైన చోట మెరుగుదలలను సూచించారు.విద్యార్థులకు అందుతున్న మౌలిక వసతులు, మెనూపై ఆరా తీశారు. కల్పిస్తున్న వసతుల వివరాలను ప్రిన్సిపాల్లను అడిగి తెలుసుకున్నారు నివేదికను ప్రభుత్వానికి సమర్పిస్తామని మరింత సౌకర్యాలు మెరుగు దిశగా కృషి చేస్తామన్నారు.

## అంతర్జాతీయ సహకార దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు

- ముఖ్యఅతిథిగా పాల్గొన్న నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి





**శివంపేట/తెలంగాణ పత్రిక 05 :**శివంపేట మండలంలోని ప్రాథమిక సహకార సంఘం లిమిటెడ్ (పాక్స్) - శివంపేట కార్యాలయంలో అంతర్జాతీయ సహకార దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా శివంపేట్ మండల్ పాక్స్ చైర్మన్ చింతల వెంకట్రామిరెడ్డి జెండా ఆవిష్కరణ చేసి, ప్రాథమిక సహకార సంఘం ప్రాంగణంలో చెట్లను నాటి సహకార భావనకు ప్రాతినిధ్యం వహించారు.ఈ కార్యక్రమంలో ఎస్పై మధుకర్ గారు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా, సీఈఓ మధు యాదవ్, పాక్స్ వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, పాక్స్ డైరెక్టర్లు, యువ నాయకుడు సుధీర్ రెడ్డి, కమలాపూర్ సింగ్, రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.సహకార సంస్థల అభివృద్ధి, గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో వాటి పాత్రపై మాట్లాడిన ఆవుల రాజిరెడ్డి , రైతులు, ఉపాధి కార్మికులు తదితరుల సంక్షేమానికి సహకార వ్యవస్థ దోహదపడుతుందన్నారు.

# వ్యవసాయ రంగ అభివృద్ధికి కృషి చేస్తా

- బోథ్ ఆత్మ చైర్మన్ గొర్ల రాజు యాదవ్



**బోథ్, జులై 5,తెలంగాణ పత్రిక :**బోథ్ నియోజకవర్గంలోని రైతులందరికీ వ్యవసాయం, ఉద్యానవన పంటలు, మత్స్య, పట్టుపురుగుల, సూక్ష్మ నీటి పారుదల, భూసార పరీక్షలు, యంత్రా లక్ష్మి లాంటి ప్రభుత్వ కార్యక్రమాలను చిట్ట చివరి రైతు వరకు తీసుకెళ్తామని శాస్త్ర సాంకేతిక రంగాలతో వ్యవసాయాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని అగ్రికల్చర్ టెక్నాలజీ మేనేజ్మెంట్ ఏజెన్సీ ( ఏ టి ఎం ఏ ), బోథ్ బ్లాక్ ఫార్మర్ అడ్వైజరీ కమిటీ చైర్మన్ గొర్ల రాజు యాదవ్ అన్నారు.ఈ కమిటీలో బోథ్ మండల పరిధిలోని వివిధ గ్రామాల నుంచి బండారి సుశీల/అశోక్-పిప్పల్దరి, సుద్దుల లక్ష్మి/స్వామి-కుచులాపూర్, కొట్టాల సంగీత/గంగారెడ్డి- పోచ్చేర, గడ్డల నారాయణ-కన్నుట్ట,కస్తూరి శ్రీకాంత్-భోథ్, మడావి గంగారం-రేండ్లపల్లి ,షేక్ అబూద్,మహమ్మద్ రహీముద్దీన్-భోథ్,సోనాల, బజార్హత్నూర్, నేరడిగొండ మండలాల నుంచి మొత్తం 25 మందితో కూడిన కమిటీ
రెండు సంవత్సరాల కాలపరిమితితో వీరందరూ పనిచేస్తారని , నూతన ఆత్మ కమిటీ నియామకానికి కృషిచేసిన బోథ్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆడే గజేందర్, మాజీ పార్లమెంట్ సభ్యులు సోయం బాపూరావు, జిల్లా ఇన్చార్జి మినిస్టర్ జూపల్లి కృష్ణారావు, బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భోద్దు గంగారెడ్డిలకు,ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# డబుల్ బెడ్ రూమ్ లతో మల్ రెడ్డి డబుల్ గేమ్

- మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి
- నిరుపేదలకు అండగా ఉంటానని హామి



**ఇబ్రహీంపట్నం జులై 05 (తెలంగాణ పత్రిక):-**ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో గత బీఆర్ఎస్ (కేసీఆర్) ప్రభుత్వ హయాంలో ఎమ్మెల్యేగా ఉన్న మంచిరెడ్డి కిషన్ రెడ్డి మంచాల,నోముల,లింగంపల్లి గ్రామాల్లో 96 మంది గూడు లేని నిరుపేదలకు జిల్లా,డివిజన్,మండల స్థాయి అధికారులు,వీడియోగ్రాఫ్ సమక్షంలో లాటరీ విధానం ద్వారా డబుల్ బెడ్రూమ్ ఇళ్లను కేటాయించారు.అయితే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ ఎమ్మెల్యే ఈ కేటాయింపులను రద్దు చేస్తూ కొత్త లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో కాంగ్రెస్ పార్టీ క్యాడర్,అనుచరులకు కేటాయించాలని ప్రయత్నిస్తు న్నారు.ఈ విషయం తెలిసిన మంచిరెడ్డి కిషన్ రెడ్డి నోములలోని డబుల్ బెడ్రూమ్ ఇళ్ల స్థలానికి చేరుకుని,గతంలో కేటాయించిన లబ్ధిదారులకు పూర్తి మద్దతు అందిస్తామని హామీ ఇచ్చారు.స్థానిక సంబంధిత అధికారులను సంప్రదించి,లబ్ధిదారుల హక్కులను కాపాడేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.అలాగే వారికి మంచినీటి,ఎలక్ట్రిక్ సౌకర్యాలు అందజేసేలా మంచిరెడ్డి అధికారులకు సూచించారు.మంచిరెడ్డి చొరవతో న్యాయం జరుగుతుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిరుపేదలకు అనేక పథకాలు అందాయని వాటిలో భాగమే ఈ డబుల్ బెడ్ రూమ్ లని స్పష్టం చేశారు.ఈ యొక్క కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ సత్తు వెంకట రమణారెడ్డి,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏర్పుల చంద్రయ్య,మంచాల మండల బీ ఆర్ ఎస్ మాజీ అధ్యక్షులు చీరాల రమేష్,పలువురు మాజీ ప్రజా ప్రతినిధులు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజాన్



# జల్సాలకు అలవాటు పడి దొంగతనాలకు పాల్పడిన ముఠా అరెస్ట్

- రెండు బైకులు,ఒక ఆటో,ల్యాప్ టాప్,సెల్ ఫోన్,13 తులాల బంగారం,30 తులాల వెండి,2 వేల నగదు స్వాదీనం
- 6 యువ దొంగలు అరెస్టు..రిమాండ్ కు తరలింపు మొత్తం విలువ 19 లక్షల 20 వేలు..
- వివరాలు వెల్లడించిన వరంగల్ ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్
- నర్సంపేట పోలీసులను అభినందించిన డిసిపి







**నర్సంపేట జులై 05 తెలంగాణ పత్రిక :**నర్సంపేట నియోజకవర్గం లో తాళం వేసి ఉన్న ఇండ్లు టార్గెట్గా పెట్టుకున్న దొంగల ముఠా అరెస్ట్ జల్సాలకు అలవాటు పడి యువకులు బంగారం దొంగతనాలు పాల్పడ్డారు.ఈ సంఘటనలకు సంబంధించిన వివరాలు వరంగల్ ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్ నర్సంపేట పట్టణంలోని పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ప్రవేశ పెట్టారు.నర్సంపేట ఏసిపి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో వరంగల్ ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్ మాట్లాడుతూ ఖానాపూర్ మండల కేంద్రానికి చెందిన ఆటో డ్రైవర్ పుల్లూరి రాజేష్,నర్సంపేట పట్టణం కుమ్మరికుంటకు చెందిన డెకరేషన్ వర్కర్ వర్రెంకి అక్షయ్ కుమార్,నర్సంపేట పట్టణం స్నేహనగర్ ఎన్జీవో కాలనికి చెందిన మెకానిక్ జెట్టి అక్షయ్,నర్సంపేట పట్టణం స్నేహనగర్ ఎన్జీవో కాలనికి చెందిన మరో మెకానిక్ నీరుపెల్లి సాయిరాం,నెక్కొండ మండలం చంద్రుగొండకు చెందిన ప్రస్తుతం నర్సంపేట పట్టణం మాదన్నపేట రోడ్డుకు చెందిన స్టూడెంట్ మాంకల ఉదయ్,నర్సంపేట పట్టణానికి చెందిన మరో యువకుడు అలువాల విపిన్,ఖానాపురం మండలం టేకులతండాకు చెందిన బ్యాటరీ వర్కర్ ఎండీ సుభానిలు కలిసి ఒక గ్రూపుగా ఏర్పడ్డారు.వీరు చేసే పనులలో ఎక్కువ సంపాదన లేకపోవడంతో ఎలాగైనా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశ్యంతో రాత్రిపూట దొంగతనాలు చేయాలని నిర్ణయించుకున్నారు. వీరందరూ కలిసి ఏ 1 నిందితుడు రాజేష్ ఆటో,ఎఫ్ జెడ్ బైక్ అలాగే ఏ 6 నిందితుడు విపిన్ యొక్క స్కూటీపై పగలు వేళలో తిరుగుతూ తాళం వేసి ఉన్న ఇండ్లను గుర్తించి రాత్రి వేళల్లో దొంగతనాలకు పాల్పడుతుంటారని తెలిపారు.వీరు దొంగిలించిన బంగారు వస్తువులను ఏ 1 నిందితుడు రాజేష్ పేరునా,మరికొన్ని బంగారు వస్తువులు రాజేష్ స్నేహితుడు శుభాని పేరు మీద నర్సంపేట, నెక్కోండ రోడ్ లోని ముత్తూట్ ఫైనాన్స్ లో ఎవరికి అనుమానం రాకుండా కుదువ పెట్టీ, వాటిని ఎవరికి అనుమానం రాకుండా వెండి వస్తువులను గుర్తుతెలియని వసువులను అమ్ముకుంటున్నారు.వచ్చిన డబ్బులతో జల్సాలు చేస్తున్నారని డీసీపీ అంకిత్ కుమార్ వివరించారు.కాగా ఈ దొంగతనాలు వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలో ఒకరి ఇంట్లో చోరీ,నల్లబెల్లి మండలంలో ఒక ఇంట్లో చోరీ చేయగా నర్సంపేట పోలీస్ స్టేషన్ పరిధిలో 6 చోట్ల దొంగతనాలకు పాల్పడ్డారని తెలిపారు.పలువురు బాదితుల ఫిర్యాదుల మేరకు కొన్ని సీసీ కెమెరాలు పుటేజీల సహాయంతో నిందితులకు గుర్తించినట్లు డీసీపీ పేర్కొన్నారు.వీరి వద్ద నుండి ఎపి 20 వై 2200 నంబర్ గల ఆటో,ఎఫ్ జెడ్ బైక్,లెనోవా ల్యాప్ టాప్,మొబైల్ ఫోన్,13 తులాల బంగారం అభరణాలు,30 తులాల వెండి వస్తువులు,రూ.2 వేల నగదును స్వాధీనం చేసుకున్నట్లు వాటి విలువ 19 లక్షల 20 వేలు ఉంటుందని తెలిపారు.మొత్తం ఏడుగురు సభ్యుల ముఠా కాగా 6 యువ దొంగలు పట్టుబడగా మరో ఏ 6 నిందితుడు అలువాల విపిన్ పరారీలో ఉన్నట్లు తెలిపారు.వీరి వద్ద నుండి వస్తువులు స్వాదీనం చేసుకొని నిందితులకు రిమాండ్ కోసం జైలుకు తరలించినట్లు వరంగల్ ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్ వెల్లడించారు.

అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఎస్సై,సిబ్బందికి రివార్డులు..

వరుస దొంగతనాలకు పాల్పడ్డ వారిని గుర్తించడంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన నర్సంపేట ఎస్సై గూడ అరుణ్,కానిస్టేబుల్స్ నాగరాజు,కత్తి రవి,అచ్యుత్ ,ఖానాపూర్ పోలీస్ స్టేషన్ కు చెందిన సీతారామరాజులను

డీసీపీ అంకిత్ కుమార్ రివార్డ్ లు అందజేసి అభినందించారు.

ఈ కార్యక్రమంలో నర్సంపేట టౌన్ సిఐ రఘుపతిరెడ్డి,దుగ్గొండి రూరల్ సీఐ సాయి రమణ,ఎస్సైలు రవికుమార్,గూడ అరుణ్,ఖానాపూర్ ఎస్సై ప్రవీణ్ కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

# అటవీ ప్రాంతంలో చిరుత పులి మరోసారి కలకలం



**దుబ్బాక, జూలై05 (తెలంగాణ పత్రిక):**రాయపోల్ మండలం వడ్డేపల్లి గ్రామ శివారు అటవీ ప్రాంతంలో చిరుత పులి మరోసారి కలకలం రేపింది. గతంలో 50 రోజుల క్రితం రైతుల పశు వులపాక వద్ద రెండు కుక్కల పై దాడి చేసిన విషయం తెలిసిందే.మళ్లీ చిరుత సంచరించడంతో గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారు.ఈ సంఘటన అటవీశాఖ అధికారులకు సమాచారం అందించగా వారు చిరుత పులి ఆచూకీ కోసం ప్రయత్నాలు మొదలుపెట్టారు. శనివారం అటవీ సెక్షన్ ఆఫీసర్ షేక్ హైమద్ హుస్సేన్ వడ్డేపల్లి గ్రామ అటవీ ప్రాంతాన్ని సందర్శించి వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలోలాగే వడ్డపల్లి అటవీ ప్రాంతంలో చిరుత పులి సంచరిస్తున్నట్లు అడవి పక్కన వ్యవసాయ పొలాలు ఉన్న రైతులు తెలిపారు. శుక్రవారం సాయంత్రం గ్రామానికి చెందిన నవీన్ పక్కన ఉన్న వారి వ్యవసాయ పొలం నుంచి అటవీలో గేదెలను గడ్డి మేపుతుండగా ఏపుగా పెరిగిన గడ్డిలో శబ్దం రావడంతో చుట్టుపక్కల గమనించగా చిరుత పులి కనిపించిందని వెంటనే అప్రమత్తమై తన గేదెలను తీసుకొని ఇంటికి వెళ్లాడని తెలిపాడు. విషయం తెలుసుకున్న అటవీ అధికారులు చిరుత పులి కనిపించిన ప్రాంతంలో తిరిగి ఆనవాళు సేకరించారు. కానీ వారు చిరుతపులి ఆనవాళ్లు గుర్తించలేదన్నారు. అయినప్పటికీ చిరుత పులి జాడ కోసం అడవిలో ట్రాప్ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని, చిరుత పులి ఎప్పుడు ఒకే చోట నివాసం ఉండదని తరచూ తిరుగుతుంటుందని తెలిపారు. అడవికి దగ్గరగా వ్యవసాయ పొలాలు ఉన్న రైతులు గొర్రెలు, మేకలు, పశువులను పొలాల వద్ద ఉంచకుండా ఇండ్లలోకి తీసుకొచ్చుకోవాలన్నారు. గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, చిరుత పులి కనిపిస్తే వెంటనే అటవీశాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. చిరుత పులి జాడ కోసం అటవీశాఖ అధికారుల ప్రయత్నాలు కొనసాగుతూనే ఉన్నాయి. పొలాల వద్దకు వెళ్లేవారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. రైతులెవరూ పొలాల చుట్టూ విద్యుత్ కంచెను ఏర్పాటు చేసుకోవద్దని విజ్ఞప్తి చేశారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీట్ ఆఫీసర్ జహంగీర్, వేణు తదితరులు పాల్గొన్నారు.

## ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, హైదరాబాద్ జిల్లా శాఖ నిర్వహించిన మెడికల్ ఎక్సలెన్స్ అవార్డ్స్ 2025







**సికింద్రాబాద్/కంటోన్మెంట్ జూలై 05:** తెలంగాణ పత్రిక :ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, హైదరాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో మెడికల్ ఎక్సలెన్స్ అవార్డ్స్ 2025 ని ఘనంగా నిర్వహించారు.తెలంగాణ రాష్ట్ర గవర్నర్,ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు జిష్ణు దేవ్ వర్మ ముఖ్య అతిథిగా ఈ వేడుకలో పాల్గొన్నారు. హైదరాబాద్ జిల్లా కలెక్టర్, రెడ్ క్రాస్ సొసైటీ హైదరాబాద్ జిల్లా శాఖ అధ్యక్షురాలు,జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ప్రముఖ వైద్యులు, రెడ్ క్రాస్ వాలంటీర్లు,ఆరోగ్య రంగానికి చెందిన వివిధ స్థాయి ప్రతినిధులు కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈకార్యక్రమాన్ని భీమ్ రెడ్డి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హైదరాబాద్ జిల్లా శాఖ చైర్మన్,స్వాగతోత్సోధనతో ప్రారంభించారు.ఈ సందర్భంగా గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, రాష్ట్ర ప్రభుత్వానికి అలాగే జిల్లా కలెక్టర్ హరి చందన దాసరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.గతంలో హైదరాబాద్ కలెక్టర్ గా పని చేసిన శ్వేతా మహంతి అందించిన సహాయాన్ని ఆయన స్మరించుకున్నారు. హైదరాబాద్ లో రాబోయే రోజుల్లో రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు చేస్తున్న విషయాన్ని వెల్లడించారు. ఈ ప్రయత్నాన్ని గవర్నర్ స్వయంగా ప్రశంసిస్తూ ప్రతి జిల్లాలో బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు చేయాలని సూచించారు.ఈ సందర్భంగా గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ మాట్లాడుతూ వైద్యులు తమ కర్తవ్యం, నిబద్ధత, మానవతా దృక్పథంతో వైద్య సేవలు అందిస్తారని , వారికి అవార్డులు అవసరం లేదని, కానీ సమాజం తరపున ప్రేమతో, కృతజ్ఞతతో ఇచ్చే గుర్తింపుగా ఈ అవార్డులు ఇవ్వబడుతున్నాయని అన్నారు. ఆయన వృద్ధుల సమస్యల పట్ల దృష్టి సారిస్తూ, ఒంటరితనాన్ని ఒక ఆధునిక వ్యాధిగా అభివర్ణించారు. వృద్ధుల కోసం డేకేర్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని, వారితో ప్రజల మధ్య మానవ సంబంధాలను మెరుగుపర్చాలని పిలుపునిచ్చారు.జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి తన ప్రసంగంలో రెడ్ క్రాస్ సొసైటీ చేస్తున్న సేవలను అభినందించారు.అలాగే భవిష్యత్తులో మరింత సహకారం అందించేందుకు తాను సిద్ధంగా ఉన్నట్టు తెలిపారు. హైదరాబాద్ జిల్లాలో అత్యధికంగా 1.6 లక్షల మంది యువ రెడ్ క్రాస్ వాలంటీర్లు ఉన్నారని గర్వంగా ప్రకటించారు.ఈ కార్యక్రమం వైద్య రంగంలో విశిష్ట సేవలందించిన డాక్టర్లు,వాలంటీర్లను సత్కరించారు.చివరగా రెడ్ క్రాస్ ఉద్యమం మౌలిక విలువలైన సేవా దృక్పథం, ఆరోగ్య సంరక్షణ, మానవ గౌరవం వంటి అంశాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ నిబద్ధంగా కృషి చేయాలని ప్రతిజ్ఞ చేశారు.

## మరిపెడ విద్యా ఖ్యాతిని పెంచిన ఎల్లంపేట విజయం




**డోర్నకల్ జులై 5 (తెలంగాణ పత్రిక) :**తమ ప్రతిభను నమ్ముకొని, విద్యా వికాసంలో ఆణిముత్యాల వన్నెలు అద్దింది మరిపెడ మండలం, ఎల్లంపేట జెడ్పీహెచ్ఎస్. ఈ పాఠశాల నుండి బాసర ట్రిపుల్ ఐటీకి మొదటి విడతలో ఐదుగురు విద్యార్థులు ఎంపికవడం మండలానికే గర్వకారణమని చెప్పాలి. ఇంతకుముందు ఎన్నడూ లేని విధంగా ఒకే పాఠశాల నుండి ఇంతమంది విద్యార్థులు ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థకు ఎంపిక కావడం పట్టుదలకు ప్రతిఫలం అనడానికి నిదర్శనం.ఎల్లంపేట జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులైన అక్షయ, పూజ, సాయికుమార్, నవ్య, మరియు రవికుమార్ లు బాసర ట్రిపుల్ ఐటీలో ప్రవేశానికి అర్హత సాధించారు. వారి కృషి, పట్టుదల, మరియు ఉపాధ్యాయుల మార్గదర్శకత్వానికి ఇది అద్దం పడుతోంది. ఈ అద్భుత విజయం మరిపెడ మండల విద్యాశాఖకు ఆనందాన్ని కలిగించడమే కాకుండా, ఇతర విద్యార్థులకు, పాఠశాలలకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుంది. ఈ నేపథ్యంలో, మరిపెడ మండల విద్యాశాఖ ఆ ఐదుగురు విద్యార్థులకు హృదయపూర్వక అభినందనలు తెలియజేసింది. వారి భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని ఆకాంక్షించింది. ఈ విద్యార్థుల విజయం మరిన్ని పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను పెంచడానికి ప్రేరణ కావాలని విద్యాశాఖ అధికారులు అభిలషించారు.

## నూతన ఆత్మ చైర్మన్ ను సన్మానించిన కాంగ్రెస్ నేతలు



**బోథ్, జులై 5,తెలంగాణ పత్రిక :**బోథ్ బ్లాక్ ఆత్మ చైర్మన్ గా నియమితులైన గొర్ల రాజు యాదవ్ ని బోథ్ నియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షుడు జుంగాల భోజన్న, బోథ్ వ్యవసాయ సహకార సంఘం డైరెక్టర్ లోలపు పోశెట్టి సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ప్రాంత రైతాంగానికి మరిన్ని అత్యాధునిక వ్యవసాయ పరికరాలు అందించడానికి, సూక్ష్మ సేద్యాన్ని అభివృద్ధి చేయడానికి కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బోథ్ సోనాల మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ట్రిబుల్ ఐటీ బాసరకు మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఎంపిక

**ఇల్లంతకుంట జూలై 5 తెలంగాణ పత్రిక :**ట్రిబుల్ ఐటీ బాసరకు మండలంలోని రహీంఖాన్ పేట మోడల్ స్కూల్ లో చదివిన 11 మంది, విద్యార్థులు ఎంపికయ్యారు. అదేవిధంగా దాచారం గ్రామంలోని, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివిన ఇద్దరు విద్యార్థులు, ఇల్లంతకుంట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివిన ఒక విద్యార్థి ట్రిబుల్ ఐటీ బాసరకు ఎంపికయ్యారు. రహీంఖాన్ పేట మోడల్ స్కూల్ విద్యార్థులు, సిహెచ్. శ్వేతా రెడ్డి. ఎ. అశ్విత. వి. వ్యాషిని, బి. అన్విక. ఎ. సాయి శ్రుతిక ఓ. జోష్నవి ఎండి. ఖాజా మొయిజుద్దీన్, ఆర్. సత్విక. వి. రుచిత. ఎ. సాయి చరణ్. జి హషిని. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దాచారం విద్యార్థులు గొడుగు భావన, మారవెని శరణ్య, ఇల్లంతకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి తిప్పారపు శరణ్య ఎంపిక కావడం జరిగింది. ఎంపిక కావడం పట్ల ఎంఈఓ శ్రీనివాస్, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ గంగాధర్, ప్రధానోపాధ్యాయురాలు రాణి ,ప్రధానోపాధ్యాయురాలు ఎం ప్రేమలతఉపాధ్యాయుని ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు అదేవిధంగా ట్రిబుల్ ఐటీ బాసరలో విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో చదువుకొని మంచి స్థానంలో ఉండాలని కోరారు.

## వంగరలో ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ నియామకం



**భీమదేవరపల్లి మండల ప్రతినిధి జులై 5 (తెలంగాణ పత్రిక):**హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర గ్రామంలో శనివారం రోజు ఎమ్మార్పీఎస్ జాతీయ కమిటీ ఆదేశాల మేరకు నూతన కమిటీని హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి మాట్ల వెంకటస్వామి ఆధ్వర్యంలో నియమించడం జరిగింది. అధ్యక్షులుగా గిన్నార కుమార స్వామి ప్రధాన కార్యదర్శిగా గజ్జల కుమారస్వామి ఉపాధ్యక్షుడిగా మాట్ల శ్రీనివాస్, మిడిదొడ్డి ప్రభాకర్ లు, కార్యదర్శిగా మెరుగు శ్రీకాంత్, సహాయ కార్యదర్శిగా గజ్జల చిన్న వెంకటస్వామి లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీ సీనియర్ నాయకులు కండే రమేష్, తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర కార్యదర్శి కండే సుధాకర్

గజ్జల సురేష్ చక్రపాణి, కడారి బాబు అంబాల రాజు అంబాల అనిల్, మిడిదొడ్డి తిరుపతి గజ్జల రమేష్ ఇల్లందుల సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కార్యకర్త భౌతికయానికి నివాళులర్పించిన ప్రభుత్వ విప్



**తుర్కపల్లి జులై 5 (తెలంగాణ పత్రిక) :**తుర్కపల్లి మండలం గొల్లగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు దేశ పాండ్య బాలయ్య అనారోగ్యంతో బాధపడుతు మృతి చెందారు..దీంతో ఈరోజు అతని స్వగృహంలో బాలయ్య మృతదేహానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య కాంగ్రెస్ పార్టీ జెండా కప్పి, పూలమాల వేసి నివాళులర్పించారు.. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. మంచి నాయకుడిని కాంగ్రెస్ పార్టీ కోల్పోయిందన్నారు..ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య గారితో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శంకర్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కర్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ మోహన్ బాబు, రాజారామ్ నాయక్, రాజీ రెడ్డి, శ్రీను ,సాయి, రమేష్, బాలక్రిష్ణ, సుగ్రీవచరి, రవి , పాటు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# త్వరలో రాష్ట్రవ్యాప్తంగా ఉత్సవంలా వడ్డీ లేని రుణాలు

- ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు
- పాల్గొన్న రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రి సీతక్క





**సికింద్రాబాద్/కంటోన్మెంట్ జూలై 05 :**తెలంగాణ పత్రిక :మహిళా సాధికారతలో తెలంగాణ రాష్ట్రం ఒక రోల్ మోడల్ గా నిలవాలని, దేశం అంతా తెలంగాణ రాష్ట్రానికి వచ్చి చూసేలా ప్రభుత్వ అందిస్తున్న ప్రోత్సాహాన్ని మహిళా సంఘాలు అందిపుచ్చుకోవాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు.శనివారం ప్రజాభవంలో ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో భాగంగా మహిళా సంఘాలకు ఆర్టీసీ నుంచి రావాల్సిన అద్దె చెక్కులను అందజేసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. మహిళలనుమహారాణులుగాగౌరవించుకోవాలని రేవంత్ రెడ్డి నాయకత్వంలోని యావత్ క్యాబినెట్ మహిళలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ ముందుకు పోతుందని డిప్యూటీ సీఎం తెలిపారు. మహిళా సంఘాలు లాభాలు ఆర్జించి వారి కుటుంబాలు ఆర్థికంగా నిలదొక్కుకొని బాగా ఎదగాలన్న ఆలోచనతో రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాలను ప్రోత్సహిస్తుందని వివరించారు.రాష్ట్ర విభజన అనంతరం 10 సంవత్సరాలు పరిపాలించిన టిఆర్ఎస్ నేతలు వడ్డీ లేని రుణాలు, మహిళా సంఘాలకు ప్రోత్సాహకాలను గాలికి వదిలేసారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే తిరిగి వడ్డీ లేని రుణాలను ప్రారంభించి మహిళా సంఘాలను ప్రోత్సహించి వారితో ప్రత్యేకంగా వ్యాపారాలు చేయిస్తుందని తెలిపారు. హైదరాబాద్ నగరం నడిబొడ్డున లక్షలాదిమందితో సభ నిర్వహించి ఇప్పటికే రెండుసార్లు వడ్డీ లేని రుణాల చెక్కులు పంపిణీ చేశామని గుర్తు చేశారు. మరోసారి వడ్డీ లేని రుణాలను మహిళా సంఘాలకు పంపిణీ చేసే కార్యక్రమాన్ని ఉత్సవంలా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిపారు. వడ్డీ లేని రుణాల ద్వారా లభించిన పెట్టుబడులను ఎలా సద్వినియోగం చేసుకోవాలి, ఏ ఏ వ్యాపారాలు చేయాలి అనే అంశంపై ఈనెల ఏడు నుంచి తొమ్మిది వరకు జిల్లా, మండల, గ్రామ శాఖ స్థాయిలో మహిళా సంఘాలు సమావేశమై చర్చించుకోవాలని వడ్డీ లేని రుణాలు ప్రభుత్వం అందిస్తున్న విషయాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలని డిప్యూటీ సీఎం మహిళా సంఘాలకు సూచించారు. మహిళా సంఘాల ద్వారా బస్సులు కొనుగోలు చేయించి ఆ బస్సులను ఆర్టీసీకి అద్దెకు ఇప్పించాం, మొదటి దశలో కోటి రూపాయల అద్దెను ఈరోజు మహిళా సంఘాలకు ఆర్టీసీ ద్వారా అందజేయడం ఒక గొప్ప శుభ పరిణామం అని డిప్యూటీ సీఎం హర్షం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో ఆర్టీసీ నుంచి పెద్ద ఎత్తున రాబడులు మహిళా సంఘాలకు అందుతాయని, త్వరలోనే వాటిని ప్రకటిస్తామని తెలిపారు. మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలన్న ఆలోచనతో విద్యుత్ శాఖ మహిళా సంఘాలతో సోలార్ విద్యుత్ ఉత్పత్తికి ఒప్పందాలు చేసుకున్న విషయాన్ని డిప్యూటీ సీఎం వివరించారు.మహిళా సంఘాల ద్వారా 1,000 మెగావాట్లకు తగ్గకుండా విద్యుత్ ఉత్పత్తి చేసేందుకు ఒప్పందాలు జరిగాయని తెలిపారు. రాష్ట్రంలో అవకాశం ఉన్న ప్రతి దగ్గర క్యాంటీన్లు, పాఠశాలల మరమ్మత్తులు, విద్యార్థుల స్కూల్ డ్రెస్సులు కుట్టడం వంటి పనులను మహిళా సంఘాలకు ఇచ్చి వారిని ఆర్థికంగా ప్రజా ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని డిప్యూటీ సీఎం తెలిపారు.రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు అందులో భాగంగా మొదటి సంవత్సరం 21 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు మహిళా సంఘాలకు అందించాం, ప్రతి ఏటా 20 వేల కోట్లకు తగ్గకుండా మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందిస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు.ఈనెల 12 నుంచి 18 వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని శాసనసభ నియోజకవర్గాల్లో ప్రజలందరి సమక్షంలో వడ్డీ లేని రుణాలకు సంబంధించిన చెక్కుల పంపిణీ కార్యక్రమం పెద్ద ఎత్తున చేపడుతున్నట్టు డిప్యూటీ సీఎం తెలిపారు.ప్రజా ప్రభుత్వం మనందరిదీ సమాజంలో కుటుంబ వ్యవస్థ ప్రధానమైనది ఆ వ్యవస్థను నడిపేది మహిళ వారిని ఆర్థికంగా బలోపేతం చేస్తే రాష్ట్రం, ప్రజలు తలెత్తుకుని జీవించే పరిస్థితి రాష్ట్రంలో ఏర్పడుతుందని తెలిపారు.